epaper.vaartha.com
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
WWW.VAARTHA.COM
విజయవాడ
26-12-2025
శుక్రవారం
సంపుటి: 31
సంచిక: 325
పేజీలు: 12
వెల: 6.50




: fb.com/vaartha Digital

Published from Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam



గురువారం అమరావతిలో వాజ్‌పేయి విగ్రహాన్ని ఆవిష్కరించిన కేంద్రమంత్రి శివరాజ్‌సింగ్, సిఎం చంద్రబాబు తదితరులు

## నాడు వాజ్‌పేయి, నేడు మోడీ స్ఫూర్తి ప్రదాతలు

అటల్ సంస్కరణలే దేశాభివృద్ధికి కేంద్ర బిందువు

గతంలో మహోన్నతులతో రాజకీయం చేశా.. ఇప్పుడు చిల్లర వ్యక్తులతో చేస్తున్నా

చిరకాలం గుర్తుండేలా ఎన్టీఆర్, వాజ్‌పేయి స్మృతివనాలు

అమరావతికి జాతీయ గుర్తింపు తెస్తాం: వాజ్‌పేయి విగ్రహావిష్కరణ సభలో సిఎం చంద్రబాబు 2లో

# అది సుపరిపాలన కాలం

### వాజ్‌పేయి జయంతి సందర్భంగా సిఎం చంద్రబాబుతో కలిసి పోస్టల్ స్టాంపు ఆవిష్కరించిన కేంద్రమంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్

**విజయవాడ,డిసెంబరు 25,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రజాస్వామ్య విలువలకు ప్రాధాన్యత ఇచ్చిన మహనేత అటల్ బిహారీ వాజ్‌పేయి అని కేంద్ర వ్యవసాయ, గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ అన్నారు. అమరావతి రాజధాని ప్రాంతం వెంకటపాలెం సమీపంలో దివంగత ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పాయ్ 15 అడుగుల విగ్రహాన్ని ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, కేంద్ర వ్యవసాయ, గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సుపరిపాలన దినోత్సవం పేరుతో బహిరంగ సభ జరిగింది. అటల్ బిహారీ వాజ్‌పేయి ప్రత్యేక పోస్టల్ స్టాంప్‌ను ఆవిష్కరించారు. కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ మాట్లాడుతూ అటల్ బిహారీ వాజ్‌పేయి అన్ని రంగాల్లో నాకుప్రేరణ అన్నారు. రాజ్యాంగాన్ని అనుసరించి సుపరిపాలన అందించారన్నారు. అనేక సంక్షేమ పథకాలు అమలు చేశారని అన్నారు. గ్రామ వికాసం, స్వర్ణ చతుర్భుజికి పెద్ద పీట వేశారని చెప్పారు. ఎన్ని కష్టాలు ఎదురైనా ఎదురీదుతానని చెప్పేవారని తెలిపారు. సమృద్ధి భారత్, >>2



సిఎం చంద్రబాబుతో కలిసి వాజ్‌పాయ్ పోస్టల్ స్టాంప్‌ను ఆవిష్కరిస్తున్న కేంద్రమంత్రి శివరాజ్‌సింగ్



## ఆయుర్వేద పిజి డాక్టర్లు ఇక సర్జరీలు

### కేంద్ర మార్గదర్శకాల ప్రకారం వెసులుబాటు

**విజయవాడ,డిసెంబరు 25,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో ఆయుర్వేద పిజి డాక్టర్లు సర్జరీలు చేసేందుకు వెసులుబాటు కల్పించింది. ఆయుర్వేద డాక్టర్లు 58 రకాల సర్జరీలను చేయొచ్చు. 2020లో సిసిఐఎం (భారతీయ కేంద్ర వైద్య మండలి) ఇచ్చిన గెజిట్ నోటిఫికేషన్‌ను ఎపి అమలు చేస్తోంది. కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం.. ఆయుర్వేద పిజి కోర్సుల్లోనే వారికి శిక్షణ ఇస్తారు. 39 సాధారణ శస్త్ర చికిత్సలు (శల్యతంత్ర), 19 ఇతర విభాగాల శస్త్ర చికిత్సలు (శలాక్యతంత్ర) నేర్పిస్తారు. శిక్షణ పూర్తయ్యాక, అర్హత సాధించిన వైద్యులు ఈ ఆపరేషన్లు చేయవచ్చు. ఎపి ప్రభుత్వం పురాతన భారతీయ వైద్య విధానాలను ఆధునిక చికిత్సలతో అనుసంధానం చేసేదిశగా ఈనిర్ణయం తీసుకుంది. ఈ కొత్త విధానం ద్వారా, ఆయుర్వేద వైద్యులకు సర్జరీలు చేయడంలో ప్రక్రియలో శిక్షణ ఇచ్చి.. తగిన గుర్తింపుతో పాటు అనుమతి ఇవ్వనున్నారు.వైద్యారోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ ఈ విషయంపై అధికారులతో చర్చించారు. ఈ మార్గదర్శకాలను కేంద్ర ప్రభుత్వం 2020లోనే విడుదల చేసిందని, >>2

## ఒడిశాలో భారీ ఎన్‌కౌంటర్

### మావోయిస్టు అగ్రనేత గణేశ్ సహా ఆరుగురి మృతి

భారీగా ఆయుధాలు స్వాధీనం

నక్సల్ రహిత దిశగా భారత్: అమిత్‌షా



ఎన్‌కౌంటర్‌లో మృతిచెందిన పాక హనుమంతు (గణేష్)

**చింతూరు (ఒరిస్సా) డిసెంబరు 25 ప్రభాతవార్త:** మావోయిస్టులకు మరో భారీ ఎదురుదెబ్బ తగిలింది.ఒరిస్సాలోని కంధమాల్, గంజామ్ జిల్లా సరిహద్దుల్లోని రంబాల అటవి ప్రాంతంలో గురువారం జరిగిన భారీ ఎన్‌కౌంటర్‌లో మావోయిస్టు కీలక నాయకుడు, కేంద్రకమిటి సభ్యుడు పాక హనుమంతు(69) అలియాస్ గణేష్ ఉయికె హతమయ్యాడు.ఆయనతో పాటు మరో ముగ్గురు ఇదే ఎన్‌కౌంటర్‌లో మృతిచెందగా,ఇదే ప్రాంతంలో జరిగిన మరో ఎన్‌కౌంటర్ మరో ఇద్దరు మావోయిస్టులు మృతిచెందినట్టు పోలీసు వర్గాలు ప్రకటించాయి.ఈ ఘటనకు సంబంధించిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి. పాక హనుమంతు మావోయిస్టుల్లో కీలక నేత,చాలా సీనియర్‌నాయకుడు. ఒరిస్సాలో అన్నిడివిజన్ల పరిధిలో మావోయిస్టు కార్యకలపాలకు ఆయన కేంద్ర బిందువు. ఆయనపై >>2

## తిరుమలలో ‘వైకుంఠ’ టిక్కెట్ల తంటా



శ్రీవాణి టిక్కెట్ల కోసం లైన్

### అర్ధరాత్రి దాటాక జారీతో గందరగోళం

### రోడ్డుపైనే బైఠాయించి నిరసన తెలిపిన భక్తులు

**తిరుమల,డిసెంబరు 25ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండలపై వైకుంఠద్వార దర్శనాలు ప్రారంభానికి ముందే శ్రీవాణి టిక్కెట్లు జారీలో గందరగోళం నెలకొంది. గురువారం ఉదయం జారీచేయాల్సిన శ్రీవాణి ట్రస్ట్ బ్రేక్ టిక్కెట్లును భక్తుల రద్దీ కారణంగా క్యూలైన్లలో భారీగా చేరుకోవడంతో బుధవారం అర్ధరాత్రి దాటినతరువాత గురువారం వేకువజామున రెండుగంటలకే టిక్కెట్లు జారీచేసేశారు. తిరుమలలో అన్నమయ్యభవనం సమీపంలోని ప్రత్యేకకౌంటర్‌లలో రోజూ ఆఫ్‌లైన్‌లో 800 టిక్కెట్లు జారీచేస్తారు. ఇందుకోసం భక్తులు సాధారణ రోజుల్లోనూ తెల్లవారుజామున నుండి క్యూలైన్లకు చేరుకుని నిరీక్షిస్తారు.ప్రతిరోజూ ఉదయం 9-9.30గంటలప్రాంతంలో ఈ టిక్కెట్లు సిబ్బంది భక్తులకు వరుసక్రమంలో కేటాయిస్తారు. అయితే గురువారం క్రిస్మస్, శుక్ర,శని,ఆదివారాలు వరుసగా వారాంతంరోజులు సెలవులు రావడంతో బుధవారం తిరుమలలో లక్షమందికిపైగా >>2

## సిఎం నేడు తిరుపతి పర్యటన

### భారీ భద్రతా ఏర్పాట్లు

**తిరుపతి,డిసెంబరు 25ప్రభాతవార్తప్రతినిధి:** సిఎం చంద్రబాబునాయుడు శుక్రవారం(ఒకరోజు)తిరుపతి పర్యటనకు జిల్లా యంత్రాంగం పూర్తి భద్రతా ఏర్పాట్లుచేపట్టింది. ఒకరోజు తిరుపతిలో పలు కార్యక్రమాల్లో పాల్గొంటున్నందున అన్ని భద్రతా చర్యలు తీసుకున్నట్లు తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ సలిజామల వెంకటేశ్వర్, తిరుపతి జిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడు, జిల్లా సంయుక్త కలెక్టర్ మౌర్య ఎస్వీ వ్యవసాయకళాశాల హెలిప్యాడ్‌ను గురువారం ఉదయం తనిఖీచేశారు. నేటి ఉదయం 9.30గంటలకు హెలిప్యాడ్‌కు చేరుకునే సిఎం చంద్రబాబు ప్రజల నుండి వినతులు స్వీకరిస్తారు. అక్కడ నుండి తిరుపతిలోని >>2



26-12pg2exHMNWJQE 2_26-12pg2exHMNWJQE.qxd 26/Dec/25 12:01 AM Page 1





వాజ్‌పేయి విగ్రహావిష్కరణ సందర్భంగా ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్‌లో కేంద్రమంత్రి శివరాజ్‌సింగ్‌కు బహుమతి ఇస్తున్న సిఎం చంద్రబాబు

# అది సుపరిపాలన కాలం

>> నరేంద్ర మోడీ చంద్రబాబు నాయుడు ఇద్దరు కలిసి వికసిత్ భారత్‌కు మార్గదర్శకత్వం వహిస్తున్నారని తెలిపారు. హైదరాబాదును ఐటి రాజధానిగా చేసిన చంద్రబాబు నాయుడు ఆంధ్ర ప్రదేశ్‌ను క్వాంటం వ్యాలీకి రూపకల్పన చేస్తున్నారని చెప్పారు. రాష్ట్ర అభివృద్ధికి సహకారం అందించటానికి ప్రధాని సహకారం అందిస్తున్నారని, ఆంధ్ర ప్రదేశ్ ఆనంద ఆంధ్రప్రదేశ్‌గా రూపాంతరం చెందాలని ఆకాక్షి ంచారు. కేంద్ర భారీ పరిశ్రమలు, ఉక్కు శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస్ వర్మ మాట్లాడుతూ సుజల ధార, వంబే కాలనిలు, కిసాన్ క్రెడిట్ కార్డులు వంటి చాలా కార్యక్రమాలు తీసుకువచ్చారన్నారు. రోడ్లు, రహదారులు, విమాన సర్వీసులు అనుసంధానం చేయడంలో చొరవ చూపారని అన్నారు. కేంద్ర కమ్యూనికేషన్లు, గ్రామీణ అభివృద్ధి శాఖ సహాయ మంత్రి డా.పెమ్మసాని చంద్రశేఖర్ మాట్లాడుతూ జాతీయ స్ఫూర్తిని జ్వలింపజేసిన నేత అటల్ బిహారీ వాజ్‌పేయి అన్నారు. కార్యదక్షత కలిగిన వ్యక్తి అన్నారు. అంతర్జాతీయ స్థాయిలో దౌత్య దృక్పథం గొప్పదన్నారు. అధికారం ఉన్నా అహంకారం లేని నాయకుడు అని పేర్కొన్నారు. రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ వాజ్ పేయి అజాత శత్రువు అన్నారు. అనేక కార్యక్రమాలకు వాజ్ పేయి శ్రీకారం చుట్టారని, ఆ పునాదులపై ప్రస్తుతం గట్టి వ్యవస్థ ఏర్పాటు అవుతుందన్నారు. రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ మాట్లాడుతూ అద్భుత పాలన అందించిన రాజనీతిజ్ఞుడు వాజ్ పేయి అన్నారు. రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు పివిఎన్ మాధవ్ మాట్లాడుతూ 15 అడుగుల కాంస్య విగ్రహం ఆవిష్కరణ జరిగిందన్నారు. సుపరిపాలన కేంద్రంను అమరావతిలో ఏర్పాటు చేయాలని కోరారు. సంస్కృతికి నిలయంగా దేశం ఉండాలని, చివరి వ్యక్తికి అవకాశాలు అందాలని ఆలోచన చేసిన వ్యక్తి అన్నారు. అటల్ బిహారీ వాజ్ పేయి అందరికీ ఆదర్శప్రాయుడు అన్నారు.

# సిఎం నేడు తిరుపతి పర్యటన

>> సంస్కృత విద్యాపీఠానికి 10.05గంటలకు చేరుకుంటారు. మధ్యాహ్నం 1గంట వరకు భారతీయ విజ్ఞాన్ సమ్మేళన్ ప్రారంభోత్సవంచేసి పాల్గొంటారు. అనంతరం మధ్యాహ్నం 1.10గంటలకు ఎంఆర్‌పల్లి ఎఆర్ మైదానం సమీపంలో నూతనజిల్లా పోలీసు కార్యాలయాన్ని ప్రారంభిస్తారు. అనంతరం బైరాగిపట్టెడకు చేరుకుని మీడియా కోఆర్డినేటర్ బి.శ్రీధర్‌వర్మను ఆయన స్వగృహంలోకలిసి పలకరించి తిరుగు ప్రయాణమవుతారు. సిఎంపర్యటనతో జిల్లాయంత్రాంగం, పోలీసులు అత్యంతభద్రతలో నిమగ్నమయ్యారు. సిఎం పర్యటనలో అప్రమత్తంగా ఉండాలని నగరపాలక కమిషనర్ మౌర్య సిబ్బందికి సూచనలు చేశారు.

## అభివృద్ధిని అడ్డుకునే ప్రతినాయకుడి పాత్ర పోషిస్తున్న ప్రతిపక్షం : మంత్రి నారా లోకేష్

**విజయవాడ,డిసెంబరు 25,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రతిపక్షం ప్రజాపక్షం వహించకుండా అభివృద్ధిని అడ్డుకునే ప్రతినాయకుడి పాత్ర పోషిస్తోందని మంత్రి నారా లోకేష్ విమర్శించారు. పిపిపి విధానంలో వైద్య విద్యపై వైఎస్సార్సీ చేస్తున్న ప్రచారాన్ని ఖండిస్తూ లోకేశ్ ఓ వీడియోను తన సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో పోస్ట్ చేశారు. పిపిపి విధానంలో పేద వైద్య విద్యార్థులకు మెడికల్ సీట్లు, సూపర్ స్పెషాలిటీ వైద్య విద్య, పేదలకు కార్పొరేట్ స్థాయి సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయని లోకేశ్ అన్నారు. గత ప్రభుత్వ విధానంతో మెడికల్ కళాశాలలను పూర్తి చేయాలంటే 20 నుంచి 25 సంవత్సరాలు పడుతుందని, అదే పిపిపి విధానంలో అయితే రెండు మూడు సంవత్సరాల్లోనే మెడికల్ కళాశాలలు అందుబాటులోకి వస్తాయని, పేద విద్యార్థులకు మెడికల్ సీట్లు అందుబాటులోకి రావడంతో పాటు పేదలకు సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు అందుతాయని ఆయన వివరించారు. ప్రతిపక్షం అంటే ఏమిటి? ప్రతిపక్షం ఎలా ఉండాలి? ఎలా వ్యవహరించాలి? అనే దానిపై విమర్శనాత్మకంగా లోకేష్ పోస్ట్ చేసిన వీడియో ఇప్పుడు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతోంది.

## ఆధునిక నగర నిర్మాణంపై మంత్రి లోకేష్ ఆలోచనాత్మక ట్వీట్

**విజయవాడ,డిసెంబరు 25,ప్రభాతవార్తప్రతినిధి:** ఆధునిక నగరాల రూపకల్పనపై మంత్రి నారా లోకేష్ చేసిన ట్వీట్ ప్రస్తుతం ఎక్స్ వేదికగా చర్చనీయాంశంగా మారింది. లింక్టిఇన్‌లో వచ్చిన ఒక విశ్లేషణాత్మక పోస్టును ప్రస్తావించిన ఆయన, నగరాల అభివృద్ధి భావోద్వేగాల ప్రదర్శనగా కాకుండా స్పష్టత, క్రమశిక్షణ, కార్యాచరణాత్మక ప్రణాళికలపై ఆధారపడాలని అభిప్రాయపడ్డారు. నగర నిర్మాణంలో 'ఏస్లోల్' అనే పేరుతో అధిక నాటకీయతకు ప్రాధాన్యం ఇవ్వడం అవసరం లేదని, బదులుగా సమర్థవంతమైన ప్రణాళిక,సమయపాలన,పని చేసే వ్యవస్థలే అసలైన బలమని ఆయన పేర్కొన్నారు. మౌలిక వసతులు నమ్మకంగా పనిచేసే విధంగా ఉండాలి.నియమాలు స్పష్టంగా ఉండాలి.అప్పుడు మాత్రమే ప్రజలు ఆటంకాలు లేకుండా జీవించేందుకు,ఆశయాలను సాధించేందుకు స్వేచ్ఛ లభిస్తుందని ఆయన ట్వీట్‌లో తెలిపారు.మంచి నారాలకు హడావుడి అవసరం లేదని,భావోద్వేగాల ఆర్భాటం అవసరం లేదని మంత్రి స్పష్టం చేశారు.

# నాడు వాజ్‌పేయి, నేడు మోడీ స్ఫూర్తి ప్రదాతలు

**విజయవాడ,డిసెంబరు 25,ప్రభాతవార్తప్రతినిధి:** ఆర్థిక సంస్కరణల తర్వాత దేశ ప్రగతికి మాజీ ప్రధాని వాజ్‌పేయి తీవ్రంగా కృషి చేశారని సిఎం చంద్రబాబు అన్నారు. ఆయన చూపిన మార్గం సుపరిపాలన అని కొనియాడారు. దేశం మెచ్చే నాయకుడిగా చిరస్థాయిగా ప్రజల గుండెల్లో వాజ్‌పేయి నిలిచిపోయారన్నారు. చరిత్ర తిరగరాసే నాయకత్వం వాజ్‌పేయిది, నాకు ఎప్పుడూ స్ఫూర్తినిచ్చే నేత ఎన్టీఆర్ అన్నారు. నేషనల్ ఫ్రంట్ ద్వారా యాంటీ కాంగ్రెస్‌కు ఎన్టీఆర్ బీజం వేశారని తెలిపారు. ఆర్థిక సంస్కరణలను ప్రారంభించిన పివి నరసింహారావు మన తెలుగుబిడ్డ అన్నారు. ఆర్థిక సంస్కరణల తర్వాత దేశ ప్రగతికి వాజ్‌పేయి తీవ్రంగా కృషి చేశారని సిఎం చంద్రబాబు వెల్లడించారు. నేడు అటల్ బిహారీ వాజ్‌పేయి 101వ జయంతి సందర్భంగా సిఎం చంద్రబాబు ఘన నివాళులర్పించారు. అమరావతిలోని వెంకటపాలెంలో మాజీ ప్రధాని వాజ్‌పేయి 13 అడుగుల కాంస్య విగ్రహాన్ని కేంద్రమంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్‌తో కలిసి చంద్రబాబు ఆవిష్కరించారు. విగ్రహంవద్ద చంద్రబాబు, శివరాజ్‌సింగ్ చౌహాన్ మొక్కలు నాటారు. వేదిక వద్ద ఏర్పాటు చేసిన చేనేత స్టాళ్లను పరిశీలించారు. అనంతరం నేతలు వాజ్‌పేయి ప్రస్థానంపై ఏర్పాటుచేసిన ఫొటో ఎగ్జిబిషన్‌ను తిలకించారు. కేంద్రమంత్రులు పెమ్మసాని చంద్రశేఖర్, భూపతిరాజు శ్రీనివాసవర్మ, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్, మంత్రులు నారాయణ, కందుల దుర్గేష్, సత్యకుమార్ వాజ్‌పేయి విగ్రహావిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం నిర్వహించిన సుపరిపాలన సభలో సిఎం మాట్లాడుతూ అబ్దుల్ కలాం, వాజ్‌పేయీ లాంటి నాయకులు స్ఫూర్తిగా నిలిచారు. కొంతమంది నాయకులు దేశం కోసమే ఆలోచిస్తారు. కొంతమంది నాయకులు స్వార్థం కోసం ఆలోచిస్తూ ఉంటారు. దేశం మెచ్చే నాయకుడు వాజ్‌పేయీ, భారతీయుల్లో గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారు. వాజ్‌పేయి చూపించిన మార్గం సుపరిపాలన. ఆనాడు వాజ్‌పేయి, ఎన్టీఆర్ దేశం కోసం ఆలోచించారు. ఇప్పుడు నరేంద్రమోడీ దేశం కోసం ఆలోచించారు. నేను నా తెలుగుజాతి కోసం ఆలోచిస్తున్నా. దేశాన్ని ప్రథమస్థానంలో నిలబెట్టేందుకు మోడీ కృషిచేస్తున్నారు. నేను తెలుగు రాష్ట్రాన్ని అగ్రభాగాన నిలబెట్టే బాధ్యత తీసుకుంటాను అన్నారు.ప్రతీ రోజూ ఓ మొక్క నాటి పర్యావరణాన్ని కాపాడేందుకు శివరాజ్ సింగ్ చౌహాన్ ప్రయత్నిస్తున్నారు.ప్రజా రాజధాని అమరావతిలో అటల్ బిహారీ వాజ్‌పేయి శతజయంతి ఉత్సవాలను నిర్వహించుకోవటం సంతోషంగా ఉంది అన్నారు. ప్రపంచం అంతా గుర్తించేలా అమరావతిని తీర్చిదిద్దటమే మా ధ్యేయం.అన్నారు.స్ఫూర్తిదాత వాజ్ పేయి స్మృతి వనాన్ని అమరావతిలో నిర్మించడానికి ఇక్కడి రైతుల త్యాగమే స్ఫూర్తి.చరిత్ర గుర్తించే విధంగా అటల్ బిహారీ వాజ్ పేయికి ఘనమైన నివాళి ఇవ్వాలనే స్మృతి వనం నిర్మిస్తున్నామన్నారు.అటల్ మోడీ సుపరిపాలనా యాత్ర బిజెపి ప్రారంభించింది.

అమరావతిలో వాజ్‌పేయి విగ్రహంతో పాటు ఆయన చరిత్ర, సుపరిపాలనను ప్రజలకు తెలిసేలా స్మృతివనం ఏర్పాటు చేస్తున్నామన్నారు. సుపరిపాలన దివస్ గా అటల్ జీ జన్మదినాన్ని నిర్వహించుకుంటున్నామన్నారు.తెలుగు నేలలో అలాంటి స్ఫూర్తి ఇచ్చే నేత ఎన్టీఆర్. వీరంతా చరిత్రను తిరగరాసిన నేతలునేషనల్ ఫ్రంట్ ద్వారా కాంగ్రెసేతర పార్టీలను ఏకం చేసిన వ్యక్తి ఎన్టీఆర్ అన్నారు. అమరావతిలో రైతులను అన్ని విధాలా ఆదుకుంటాం. రాజధాని నిర్మాణ పనులు ముమ్మరంగా జరుగుతున్నాయి. గేరు మార్చి పనుల్ని వేగవంతం చేస్తాం. నాడు ప్రధాని హోదాలో హైటెక్ సిటీకి అటల్ శంకుస్థాపన చేశారు.ఇప్పుడు అమరావతిలో క్వాంటం వ్యాలీని నిర్మిస్తున్నాం. అప్పుడు ఐటీ స్పీడు, ఇప్పుడు క్వాంటం జోరు.హైవేలు, పరిశ్రమలు, ప్రాజెక్టులకు కేంద్ర ప్రభుత్వం పూర్తిగా సహకరిస్తోంది.

**26 జిల్లా కేంద్రాల్లో వాజ్‌పేయీ విగ్రహాలు**

"ప్రజా రాజధాని అమరావతిలో వాజ్‌పేయీ విగ్రహాన్ని ఆవిష్కరించాం. అమరావతి ప్రాంత రైతులను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నా. రైతులు ముందుకొచ్చి 33 వేల ఎకరాలు రాజధానికి ఇచ్చారు. రైతులు భూములు ఇచ్చినందునే ఇవాళ అన్ని కార్యక్రమాలు చేస్తున్నాం. భారతదేశం గర్వించే నాయకుడు, అరుదైన నేత వాజ్‌పేయీ. ఈనెల 11 నుంచి అటల్‌మోదీ సుపరిపాలన యాత్ర ప్రారంభించారు. 26 జిల్లా కేంద్రాల్లో వాజ్‌పేయీ విగ్రహాలు పెట్టాలని కోరారు. అందరూ కలిసి పనిచేసి ఒక చరిత్ర సృష్టించారు. అమరావతిలో వాజ్‌పేయీ కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరించుకున్నాం. వాజ్‌పేయీ చేసిన పనులు శాశ్వతంగా ప్రజలకు గుర్తుండేలా స్మృతివనం ఏర్పాటు చేస్తాం. మోదీ ఆధ్వర్యంలో డిసెంబరు 25న గుడ్ గవర్నెన్స్ డేగా నిర్వహించుకుంటున్నాం" అని చంద్రబాబు తెలిపారు.

# ఆయుర్వేద పిజి డాక్టర్లు ఇక సర్జరీలు

>> కానీ గత ప్రభుత్వం వాటిని అమలు చేయడంలో విఫలమైందని మంత్రి సత్యకుమార్ అన్నారు. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం ఆయుర్వేద వైద్య రంగానికి ఒక ముఖ్యమైన ముందడుగు అన్నారు. కేంద్రం 2020లో ఆయుర్వేద వైద్యులూ సర్జరీలు చేయొచ్చని.. ఆయుర్వేదంలో పిజి విద్యార్థులకు శస్త్రచికిత్సల్లో శిక్షణ ఇవ్వాలని నిర్ణయించింది. దీని కోసం పిజి ఇండియన్ మెడిసిన్ సెంట్రల్ కౌన్సిల్2016 (ఆయుర్వేద విద్య) రెగ్యులేషన్స్‌కు సవరణలు చేసి కేంద్రం ఉత్తర్వులు జారీచేసింది. పిజి పూర్తి చేసిన విద్యార్థులు సర్జరీలు స్వతంత్రంగా నిర్వహించొచ్చు.

కేవలం 58 శస్త్రచికిత్సలకు మాత్రమే అనుమతిచ్చారు. ఏపి రాజధాని అమరావతిలో కేంద్రం ఆయుష్ మంత్రిత్వశాఖ రూ.750 కోట్లతో ఒక ఆసుపత్రిని నిర్మించనుంది. ఏపి ప్రభుత్వం ఆయుష్ ఆస్పత్రి కోసం శాఖమూరు గ్రామంలో 23.127 ఎకరాల భూమిని కేటాయించారు. ఈభూమిని ఏటా కేవలం ఒక రూపాయి లీజుతో 60 సంవత్సరాల పాటు కేటాయించారు. ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టును కేంద్ర ఆయుష్ మంత్రిత్వశాఖ చేపడుతోంది. దీని ద్వారా ప్రజలకు మెరుగైన ఆరోగ్య సేవలు అందించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ ఆసుపత్రి నిర్మాణం కోసం భారీగా నిధులు కేటాయించారు. ఈ ఆసుపత్రి నిర్మాణం పూర్తయితే, రాజధాని ప్రాంత ప్రజలకు ఆధునిక వైద్య సదుపాయాలు అందుబాటులోకి వస్తాయి.

## వారం - వర్జ్యం

26-12-2025, శుక్రవారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
పుష్యమాసం, దక్షిణాయణం
హేమంత ఋతువు, శుక్లపక్షం
షష్ఠి మ.1.40
శతభిష ఉ.8.58, మూల కార్తె
వర్జ్యం : మ.2.43-4.09
దు.ఉ.8.48-9.33,
2) 12.14-12.58
రాహుకాలం - ఉ.10.30-12.00

## వార్తాఫలం

**మేషం:** వృత్తి ఉద్యోగాలలో ఎక్కువ శ్రద్ధ కనబరచి అనుకూల ఫలితాలు సాధిస్తారు. ప్రయాణాలు అనుకూలిస్తాయి.

**వృషభం:**మీ క్రింది స్థాయి ఉద్యోగులు మీపై కొండెములు చెప్పడం మీకు తల నొప్పిగా మారుతుంది.

**మిథునం:** ఉత్తర ప్రత్యుత్తరములకు, ప్రకటనల వారితో సంబంధ బాంధవ్యములు పెంచు కొంటారు. శ్రమ అధికంగా ఉంటుంది.

**కర్కాటకం:**నూతన వ్యక్తులతో పరిచయాలు ఏర్పడుతాయి. పోటీ పరీక్షలలో విజయం సాధిస్తారు. క్రయ విక్రయాలలో లాభాలు.

**సింహం:**బంధువుల నుండి శుభవార్తలు అందుకుంటారు. సంగీత సాహిత్యాలపై ఆసక్తి చూపుతారు. ప్రయాణాలు సౌలభ్యం.

**కన్య :**పూర్వపు మిత్రులను కలుసుకొని ఆనందంగా గడుపుతారు. ఆభరణాలు కొనుగోలు చేస్తారు.వస్త్రాలు కొనుగోలు.

**తుల :** కుటుంబంలో శుభకార్యాల ప్రస్తావన ఉంటుంది. ఉద్యోగావకాశాలు అనుకూలిస్తాయి. ఆరోగ్యం పట్ల మెలుకువ అవసరం.

**వృశ్చికం:** చాకచక్యంగా వ్యవహరించి పనులు పూర్తి చేసుకుంటారు. కొత్త కాంట్రాక్టులు లభిస్తాయి.ఇంటా బయటా ప్రోత్సాహం.

**ధనుస్సు:** రావలసిన బాకీలు కొంత ఆలస్యంగా అందుతాయి. జీవితభాగస్వామి నుండి ధనం లభిస్తుంది.వస్త్రలాభం.

**మకరం:** మీరు తీసుకునే నిర్ణయాలు నలుగురిలో శ్లాఘించబడతాయి.వాహన సౌఖ్యం. నూతన విద్యావకాశాలు లాభిస్తాయి.

**కుంభం:** నైపుణ్యతతో ప్రతిభతో మెదడుకు పదును పెట్టి వ్యాపారంలో లాభము తెస్తారు. వివాహ, ఉద్యోగ యత్నాలు ఫలిస్తాయి.

**మీనం:** ఇతరులకు మీరు ఇచ్చే సలహాలు వారికి ఎంతో ఉపకరిస్తాయి. కాంట్రాక్టులు దక్కుతాయి.సోదరుల కలయిక.

– శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్



గురువారం లోక్‌భవన్‌లో మాజీ ప్రధాని వాజ్‌పేయి జయంతి సందర్భంగా నివాళులర్పిస్తున్న గవర్నర్ అబ్దుల్ నజీర్

## వాజ్‌పేయికి గవర్నర్ అబ్దుల్ నజీర్ ఘన నివాళి

**విజయవాడ, డిసెంబరు 25, ప్రభాతవార్త ప్రతినిధి:** 'సుపరిపాలన దినోత్సవం' సందర్భంగా గురువారం లోక్ భవన్‌లోని దర్బార్ హాల్‌లో జరిగిన మాజీ ప్రధాన మంత్రి భారతరత్న అటల్ బిహారీ వాజ్‌పేయి 101వ జయంతి కార్యక్రమంలో గవర్నర్ అబ్దుల్ నజీర్ పాల్గొన్నారు. అటల్ బిహారీ వాజ్‌పేయి చిత్ర పటానికి పూలమాలలు వేసి గవర్నర్ అబ్దుల్ నజీర్ ఘన నివాళులర్పించారు.ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ, వాజ్‌పేయి గొప్ప వక్త, కవి మరియు సమాజంలోని అణగారిన వర్గాల హక్కుల కోసం పాటుబడిన పరిపాలనదక్షుడు అన్నారు. గ్రామాలను రహదారులకు అనుసంధానించే ప్రధాన మంత్రి గ్రామ సడక్ యోజన, నాలుగు ప్రధాన మెట్రోపాలిటన్ నగరాలను అనుసంధానించే స్వర్ణ చతుర్భుజ్ ప్రాజెక్ట్ లాంటి అనేక సేవలను వాజ్‌పేయి దేశానికి అందించారని గవర్నర్ అన్నారు. గవర్నర్ జాయింట్ సెక్రటరీ పిఎస్ సూర్యప్రకాష్, లోక్‌భవన్ అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## హైకోర్టు నిర్మాణానికి రాఫ్ట్ ఫౌండేషన్ పనులు ప్రారంభం

**విజయవాడ,డిసెంబరు 25,ప్రభాతవార్తప్రతినిధి:** రాజధాని అమరావతి నిర్మాణంలో మరో కీలక ఘట్టం చోటు చేసుకుంది..హైకోర్టు నిర్మాణానికి రాఫ్ట్ ఫౌండేషన్ పనులు ప్రారంభం అయ్యాయి. రాఫ్ట్ ఫౌండేషన్ నిర్మాణపనులు పురపాలక పట్టణాభివృద్ధిశాఖా మంత్రి పొంగూరు నారాయణ ప్రారంభించారు. బి ప్లస్ జి ప్లస్ 7 అంతస్తుల్లో ఐకానిక్ భవనం గా హైకోర్టు నిర్మాణం జరుగుతుంది.ఈ సందర్భంగా మంత్రి మీడియాతో మాట్లాడుతూ అమరావతి నిర్మాణ పనులు వేగంగా జరుగుతున్నాయి అన్నారు.మొత్తం 7 భవనాలను ఐకానిక్ భవనాలుగా నిర్మిస్తున్నటు తెలిపారు.నార్మన్ ఫోస్టర్స్ అండ్ పార్టనర్స్ ఇచ్చిన డిజైన్‌తో ఈరోజు హైకోర్టు పనులు ప్రారంభించామన్నారు..మొత్తం 21 లక్షల చ.అ విస్తీర్ణంలో 52 కోర్టు హాల్స్‌తో హైకోర్టు నిర్మాణం జరుగుతుంది..2వ 4వ 6 వ అంతస్తుల్లో కోర్టు హాళ్లు ఉంటాయి అన్నారు.8వ అంతస్తుల్లో ప్రధాన న్యాయమూర్తి కోర్టు ఉంటుందని వివరించారు. మొత్తం 45000 టన్నుల స్టీల్‌ను భవనానికి వాడుతున్నామని తెలిపారు. 2027 చివరికి హై కోర్టు నిర్మాణం పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం మన్నారు.గత ప్రభుత్వం చేసిన అవకతవకల వల్ల అమరావతి పనులు ఆలస్యం అయ్యాయన్నారు.

# వైఎస్ జగన్ క్రిస్మస్ శుభాకాంక్షలు

## తల్లి విజయమ్మతో కలిసి కేక్ కట్ చేసిన జగన్



గురువారం పులివెందులలో కుటుంబ సభ్యులతో కలిసి కేక్ కట్‌చేస్తున్న మాజీ సిఎం వైఎస్ జగన్

**పులివెందుల డిసెంబరు 25 ప్రభాత వార్త :** పట్టణంలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. మాజీ సిఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి, ఆయన కుటుంబ సభ్యులు క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్నారు. గురువారం క్రిస్మస్ సందర్భంగా పట్టణంలోని సిఎస్ఐ చర్చిలో 8.45 గంటల నుండి 11.00 గంటల వరకు తల్లి వైయస్ విజయలక్ష్మి, సతీమణి వైయస్ భారతి మరియు వారి కుటుంబ సభ్యులు ప్రత్యేక ప్రార్థనలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు, తల్లి విజయమ్మతో కలిసి కేక్ కట్ చేస రాష్ట్ర ప్రజలకు ఆయన క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సత్య పథము వైపు నడవాలని, కరుణామయుని ఆశీస్సులు అందరికీ అందాల అన్నారు. జగన్ మోహన్ రెడ్డిని కలిసేందుకు జిల్లా చుట్టూ పక్కల నుంచి అభిమానులు పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో కడప పార్లమెంట్ సభ్యులు వైఎస్ అవినాష్ రెడ్డి, ఎమ్మెల్యే ఆకేపాటి అమర్నాథ్, మాజీ ఎమ్మెల్యేలు గడికోట శ్రీకాంత్ రెడ్డి, అంజాద్ భాష, కోరుముట్ల శ్రీనివాసులు, వైయస్ కుటుంబ సభ్యులు వైఎస్ ప్రకాష్ రెడ్డి, వైఎస్ మనోహర్ రెడ్డి, వైయస్ మదన్ మోహన్ రెడ్డి, వైఎస్ ప్రతాపరెడ్డి, మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ , మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ చిన్నప్ప, ప్రజాప్రతినిధులు, చర్చి పాస్టర్స్ పాల్గొన్నారు.

**ముగిసిన జగన్ మూడు రోజుల పర్యటన**

పులివెందులలో ఈనెల 23 నుంచి 25 వ తేదీ వరకు జరిగిన మూడు పర్యటనల నేటితో ముగిసింది.24 వ తేదీ చలి జ్వరంకు పరిమితం అవ్వడంతో ఎటువంటి సమీక్షలు జరగలేదు. జ్వరం నుంచి కోలుకున్న జగన్ గురువారం సిఎస్ఐ చర్చి నందు క్రిస్టమస్ వేడుకల్లో పాల్గొని కుటుంబ సభ్యులతో కలిసి కేక్ కట్ చేసి అనంతరం ప్రజలకు పండుగ శుభాకాంక్షలు తెలిపి రోడ్డు మార్గాన భాకరాపురం హెలిపాడ్‌కు చేరుకుని అక్కడి నుంచి హెలకాప్టర్‌లో బెంగళూరుకి బయలు దేరారు. దీనితో జగన్ పులివెందుల పర్యటన ముగిసింది.

# తిరుమలలో 'వైకుంఠ' టిక్కెట్ల తంటా

>> భక్తులు వేచివున్నారు. ఈ నేపథ్యంలో శ్రీవాణిబ్రేక్ దర్శన టిక్కెట్లకు డిమాండ్ పెరిగింది. దీంతో భక్తులు అర్ధరాత్రి నుండి క్యూలైన్లలో వేచిఉండటంతో టిక్కెట్లను వేకువజామున రెండుగంటల ప్రాంతంలో జారీచేశారు..రాత్రి నుండి భారీగా భక్తులు క్యూలైన్లలో నిలబడి వేచివున్నా ముందుగానే టిక్కెట్లు ఇచ్చేయడంతో చివర్లో ఉన్న వారికి టిక్కెట్లు దక్కకపోవడంతో సహనంకోల్పోయి ఆందోళన వ్యక్తం చేశారు. ఏకంగా రోడ్డుపై బైటాయించి నిరసన తెలిపారు. సమాచారం అందుకున్న విజిలెన్స్ అధికారులు, పోలీసు అధికారులు అక్కడకు చేరుకుని భక్తులకు సర్దిచెప్పారు. అయినా కౌంటర్ ఎదుట నిరసనకు దిగి టిటిడి సిబ్బందిపై,విజిలెన్స్ అధికారులపై విమర్శలు చేశారు. అనంతరం టిటిడి సిబ్బంది నిరసనకు దిగిన భక్తుల ఆధార్‌కార్డులు తీసుకుని టిక్కెట్లు జారీకి ఉపక్రమించడంతో ఆందోళన సద్దుమణిగింది. శ్రీవాణి దర్శన టిక్కెట్లు ఆన్‌లైన్‌లో కూడా ఉంచుతున్నామని, భక్తులు ఆన్‌లైన్‌లోపై దరఖాస్తుచేసుకుని పొందవచ్చని టిటిడి విజ్ఞప్తి చేస్తోంది.

**పెరుగుతున్న డిమాండ్‌తో టిటిడికి తలనొప్పి:**

శ్రీవేంకటేశ్వరస్వామిని ఆనందనిలయంలో మరింత దగ్గరగా కులశేఖరపడి వద్ద నుండి దర్శనం చేసుకునే అవకాశం ఉన్న శ్రీవాణి బ్రేక్ దర్శనాల టిక్కెట్లకు విపరీతమైన డిమాండ్ ఏర్పడుతోంది. గత ఆగస్ట్ నుండి ఏరోజుకారోజు శ్రీవాణి బ్రేక్ దర్శనం టిక్కెట్లు ఉదయం జారీచేసి అదేరోజు సాయంత్రం 4.30గంటలకు దర్శనం కల్పిస్తున్నారు. దీంతో భక్తుల రద్దీ పెరిగిన రోజుల్లో విపరీతమైన డిమాండ్ ఉంది.800 టిక్కెట్ల కోసం రెండువేలమంది భక్తులు క్యూలైన్లలో బారులుతీరి నిలబడుతున్నారు. భక్తుల రద్దీని బట్టి ఈ టిక్కెట్లు పెంచాలని గతంలోనే టిటిడి అధికారులు ఆలోచన చేసినా ఆ దిశగా ఇప్పటికీ నిర్ణయం తీసుకోలేకపోతున్నారు.

పైగా రానున్న నాలుగైదునెలలు తిరుమలకు వచ్చే భక్తుల సంఖ్య కూడా అనూహ్యంగా పెరిగే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో శ్రీవాణిటిక్కెట్లు పూర్తిగా ఆన్‌లైన్‌లో జారీచేయాలని టిటిడి అధికారులు భావిస్తున్నారు. శ్రీవేంకటేశ్వర స్వామిని సామాన్యభక్తులు కూడా మరింత దగ్గరగా ,ప్రశాంతంగా దర్శనం చేసుకోవాలనే అభిప్రాయంతో వస్తుంటారు. అలాంటి భక్తుల కోసం 10,500 రూపాయలు చెల్లించి శ్రీవాణి బ్రేక్ దర్శనం టిక్కెట్లు విధానం అమలుచేస్తున్నారు. ఇందులో 10వేల రూపాయలు ట్రస్ట్‌కు,500 టిక్కెట్‌కు కేటాయిస్తారు. ఆఫ్‌లైన్‌లో జారీచేసే 800 టిక్కెట్లకోసం భక్తులు ముందుగానే బారులుతీరి నిలబడి చివరకు వెనుదిరిగే పరిస్థితి ఎదురవుతోంది.

# భారీ ఎన్‌కౌంటర్

>> దాదాపు 1.1కోట్ల రివార్డు ఉంది. ఒరిస్సాలోని కంధమాల్ అటవి ప్రాంతంలో మావోయిస్టుల కదలికలు ఉన్నట్టు పసిగట్టిన ఇంటిలిజెన్స్ బలగాలు భద్రతబలగాలను రంగంలోకి దింపారు.దాదాపు 20 యస్ఒజి, బృందాలు,2 సిఆర్ పియఫ్ బృందాలు,1 బియస్‌యఫ్ బృందంతోకలిపి మొత్తం 23బృందాలు మావోయిస్టుల కదలికలు ఉన్న కంధమాల్ జిల్లాలోని చెక్‌పాడ పోలీసు స్టేషన్ పరిధితో పాటు గంజామ్ జిల్లాలోని రంబాల అటవి ప్రాంతాన్ని గత రెండు రోజులుగా జల్లెపడుతున్నాయి.ఈ నేపథ్యంలో పలుమార్లు మావోయిస్టులు, పోలీసుల మధ్య కాల్పులు జరిగాయని, గురువారం తెల్లవారుజాము నుంచి జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఘటన స్థలం నుంచి నాలుగు మృతదేహాలు, 2ఇన్‌సాస్ రైఫిల్లు, ఒక 303 తుపాకిని స్వాధీనం చేసుకున్నాట్టు పోలీసు వర్గాలు వెల్లడించాయి. మృతుల్లో ఇద్దరు పురుషులు,ఇద్దరు మహిళలు ఉన్నారు. వారిలో ఒకరు గణేష్ ఉయికె కాగా మరో మూడు మృతదేహాలను గుర్తించాల్సి ఉన్నట్టు పోలీసులు తెలిపారు. ఒరిస్సా ఎన్‌కౌంటర్‌ను ఉటంకిస్తూ కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఈ ఎన్‌కౌంటర్ నక్సల్స్ రహిత భారతదేశం దిశగా ఒక మైలురాయి అని ఆయన తన ఎక్స్‌లో అభివర్ణించారు.ఈ విజయంతో ఒరిస్సా నక్సలిజం నుంచి పూర్తిగా విముక్తి పొందినట్టె అని, 2026 మార్చి 31 నాటికి నక్సలిజాన్ని పూర్తిగా నిర్మూలించటానికి కట్టుబడి ఉన్నట్టు ఆయన ఎక్స్‌లో పోస్టు చేశారు.మావోయిస్టు కేంద్రకమిటి సభ్యులు కేవలం ఆరుగురు మాత్రమే మిగిలారని,వారిలో పాక హనమంతు ఒకరని పోలీసు వర్గాలు భావిస్తున్నాయని ఒరిస్సా అడిషనల్ జనరల్ ఆఫ్ పోలీస్(ఒపియస్) సంజీవ్ పాండా అభిప్రాయపడ్డారు. పాక హనుమంతు తెలంగాణాలోని నల్లగొండ జిల్లా,చందూరు మండలం పుల్లెంల గ్రామస్తుడు. మొత్తం ఈ ఏడాది వివిధ రాష్ట్రాల్లో జరిగిన ఎన్‌కౌంటర్లలో ఇప్పటి వరకు 9మంది సిపిఐ (మావోయిస్టు) కేంద్రకమిటి సభ్యులు మృతిచెందారు. వారిలో 1. రామచంద్రరెడ్డి అలియాస్ జైరామ్ అలియాస్ చలపతి,2.గౌతమ్ అలియాస్ సుధాకర్ ,3.రాజు దాదా అలియాస్ కట్టా రామచంద్రారెడ్డి,4.కోసా దాదా అలియాస్ కదారి సత్యనారాయణరెడ్డి,5.సహదేవ్ సోరెన్ అలియాస్ ప్రవేష్,6.వివేక్ అలియాస్ మనోజ్,7.మడివి హిడ్మా,8.మొట్టురి జోగారావు అలియాస్ టేక్ శంకర్ ,9.మోడెం బాలక్రిష్ణ వంటి తొమ్మిది మంది కేంద్రకమిటి సభ్యులు ప్రాణాలు కోల్పోవటం ఆ పార్టీకి కోలుకోలేని ఎదురుదెబ్బ. భారత దేశంలో ఎలాగైనా మావోయిస్టు రహిత భారతదేశంగా చూడాలన్నదే ధ్యేయంగా కేంద్రం మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో కేంద్ర బలగాలను రంగంలోకి దింపి మావోయిస్టుల కోసం జల్లెడపడుతుంది.కొందరు లొంగుబాటు కాగా చాలామంది ప్రాణాలు కోల్పోయారు.కంధమాల్ ప్రాంతానికి సమీపంలోనే జరిగిన మరో ఎన్‌కౌంటర్‌లో ఇద్దరు మావోయిస్టులు మృతిచెందారు. వారిలో రాయగడ్ ఏరియా కమిటికి చెందిన భారి అలియాస్ రాకేష్,అమృత్ అనే మరో దళసభ్యుడుగా గుర్తించారు.మొత్తం రెండు వేర్వేరు ఎన్‌కౌంటర్లలో ఆరుగురు మావోయిస్టులు మృతిచెందారు.ఎన్‌కౌంటర్ ప్రాంతంలో భారీ ఎత్తున బలగాలను మోహరించి గాలింపు చేపడుతున్నారు.

# 2023-26 కాలానికి ఇంజినీరింగ్ ఫీజులను సవరించిన ప్రభుత్వం

**విజయవాడ,డిసెంబరు 25,ప్రభాతవార్త ప్రతినిధి:** ఇంజనీరింగ్ కళాశాలల ఫీజులను సవరిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. న్యాయస్థానం ఆదేశాలతో 2023-26 మూడేళ్ల కాలపరిమితికి ఈ మార్పు చేసింది. దీని ప్రకారం...కనీస ఫీజు రూ.40వేలు కాగా...గరిష్టంగా రూ.1.05 లక్షలు...ఉన్నత విద్య నియంత్రణ పర్యవేక్షణ కమీషన్ 2023లో కళాశాలలకు మూడేళ్ల కాలానికి ఫీజులను నిర్ణయించింది. దీనిపై కొన్ని యాజమాన్యాలు అప్పట్లో న్యాయస్థానాన్ని ఆశ్రయించాయి. హైకోర్టు సింగిల్ జడ్జి ఆదేశాల మేరకు అప్పట్లో కమీషన్ ఫీజులను 10%పెంచింది. తరువాత కమీషన్...డివిజన్ బెంచ్‌ను ఆశ్రయించింది. ఇటీవల హైకోర్టు ఆదేశాలమేరకు 31 కళాశాలల తమ ఆదాయ,వ్యయాల నివేదికలను కమీషన్‌కు సమర్పించగా...వాటిని ఆడిట్ చేసి,ఫీజులను నిర్ణయించింది. వీటిలో ఏడుకళాశాలల ఫీజులు పెరిగాయి. 192 కళాశాలలు కమీషన్‌కు నివేదికలు సమర్పించలేదు. దీంతో ఏడుమినహా మిగతా అన్నింటికీ 2023లో నిర్ణయించిన ఫీజులనే వర్తింపచేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. వీటి గడువు ఈ ఏడాదితో పూర్తవుతుంది. 2026-27 విద్యా సంవత్సరం నుంచి కొత్త ఫీజులు అమల్లోకి వస్తాయి.

## జంట హత్యల కేసులో 'పిన్నెల్లి' సోదరులకు రిమాండ్ పొడిగింపు

**మాచర్ల (పల్నాడుజిల్లా), డిసెంబరు 25 ప్రభాతవార్త:** జంట హత్యల కేసులో వైఎస్సార్సీ మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డికి ఆయన సోదరుడు పిన్నెల్లి వెంకటరామిరెడ్డికి మరో 14 రోజులపాటు రిమాండ్ పొడిగించారు. నెల్లూరు జిల్లా జైల్లో ఉన్న పిన్నెల్లి సోదరులను మాచర్ల జూనియర్ సివిల్ జడ్జి వర్చువల్‌గా విచారించారు. వీరి రిమాండ్‌ను జనవరి 7వ తేదీ వరకు పొడిగించారు. వివరాల్లోకి వెళితే... ఈ ఏడాది మే 24న పల్నాడు జిల్లా వెల్దుర్తి మండలం గుండ్లపాడుకు చెందిన అన్నదమ్ములు జవిశెట్టి వెంకటేశ్వర్లు, జవిశెట్టి కోటేశ్వరరావులు దారుణహత్యకు గురయ్యారు. అన్నదమ్ములు ప్రయాణిస్తున్న బైకును కారుతో ఢీకొట్టి, బండరాళ్లతో కొట్టి హత్య చేశారు. ఈ కేసులో పోలీసులు 9 మందిని నిందితులుగా చేర్చారు. వీరిలో పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ఎ6, పిన్నెల్లి వెంకటరామిరెడ్డి ఎ7గా పేర్కొన్నారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు పిన్నెల్లి సోదరులు లొంగిపోయిన సంగతి తెలిసిందే.

26-12Pg3exHMNWJQEP 3_26-12Pg3exHMNWJQEP.qxd 25/Dec/25 11:00 PM Page 1



# యేడాది ఆఖరులో భారీగా తరలివచ్చిన భక్తులు!

**తిరుమల,డిసెంబర్ 25ప్రభాతవార్తప్రతినిధి:** వారాంతం రావడం...ఏడాది ఆఖరుకావడంతో వరుసగా మూడురోజులు సెలవులతో ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనానికి భారీగా భక్తులు తండోపతండాలుగా తరలివచ్చారు. తమిళనాడు,కర్నాటక, తెలుగురాష్ట్రాలుతో బాటు మహారాష్ట్ర,కేరళనుండి తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనానికి సామాన్యభక్తులు గురువారం ఉదయానికే తిరుపతిలో పోటెత్తారు. 40వేలమందికిపైగా భక్తులు తిరుపతిలోనే నిరీక్షిస్తుండటంతో అన్ని ప్రైవేట్ హోటళ్ళు, లాడ్జీలు, చిన్నపాటి లాడ్జీలు, హోమ్‌స్టేలు కిటకిటలాడుతున్నాయి. తిరుపతిలో సామాన్యభక్తులకు ఆఫ్‌లైన్‌లో శ్రీనివాసం, విష్ణునివాసం, అలిపిరి భూదేవికాంప్లెక్స్ లో ప్రతిరోజూ మధ్యాహ్నం ఒంటి(1)గంట సమయంలో జారీచేసే టైమ్‌స్లాట్ (సర్వదర్శనం)ఉచిత టోకెన్లను భారీగా భక్తులు క్యూలైన్లలో చేరడంతో గురువారం ఉదయం 10గంటలకే టోకెన్లు జారీని ప్రారంభించారు. రోజువారీగా 12వేలు నుండి 15వేల వరకు జారీచేసే టైమ్‌స్లాట్ ఉచిత దర్శన టోకెన్లను విపరీతమైన రద్దీ కారణంగా,తిరుమలలో వైకుంఠం 1,2 క్యూకాంప్లెక్స్ లు నిండిపోయి నారాయణగిరి ఉద్యానవనాల్లోని 9 కంపార్టుమెంట్లు నిండిపోయి శిలాతోరణం వరకు నాలుగుకిలోమీటర్లు వెలుపల క్యూలైన్లు చేరాయి. తిరుమలలో ఉన్న భక్తులకు త్వరితగతిన దర్శనం చేయించేందుకు టైమ్‌స్లాట్ టోకెన్లను 8వేలనుండి 10వేలుమాత్రమే జారీ చేశారు. 10గంటలకు ప్రారంభించడంతో 12గంటలకే టోకెన్లు జారీ పూర్తయ్యింది. ఆపై కాలినడకన దివ్యదర్శనం టోకెన్లు జారీని ప్రారంభించారు. నిమిషాల్లోనే రెండువేల టోకెన్లు జారీ చేసేశారు. మరో 15వేలమంది వరకు భక్తులు ఆయా కౌంటర్ల వద్ద బారులుతీరి నిలబడ్డారు. అప్పటికే టోకెన్లు పూర్తవడంతో చేసేదిలేక భక్తులు ఓపిక నశించి క్యూలైన్లలో తోపులాటకు దిగారు.అప్పటికే అలిపిరి భూదేవి కాంప్లెక్స్ వద్ద గందరగోళం



తిరుపతి అలిపిరి భూదేవి కాంప్లెక్స్‌వద్ద టోకెన్లుకు పడిగాపులు

> తిరుపతిలో టైమ్‌స్లాట్ దర్శన టోకెన్ల కష్టాలు
> - ముందుగానే టోకెన్లు జారీతో భక్తుల ఆవేదన
> - పరుగులతో లైన్లను నియంత్రించిన పోలీసులు

నెలకొనడంతో సమాచారం అందుకున్న తిరుపతి జిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడు, టిటిడి సివిఎస్ఒ కెవి మురళీ కృష్ణ ఆదేశాలతో తిరుపతి డిఎస్పీ భక్తవత్సలం, అలి పిరి సిఐ పివిఎస్ రామకిశోర్, అలిపిరి ఏవిఎస్ఒ రమేశ్‌కృష్ణ, అదనపు బలగాలు అక్కడకు చేరుకున్నారు. కాగా ఉదయంనుండి క్యూలైన్లలో నిలబడిన భక్తులకు కూడా టోకెన్లు లభించకపోవడంతో గందరగోళం నెలకొంది. మధ్యాహ్నం 1గంటకు జారీచేయాల్సిన టోకెన్లను ముందుగానే జారీచేసేయడంతో మరింత గందరగోళంగా మారింది. పరిస్థితులు అదుపుచేసేందుకు స్వయంగా సిఐ స్థాయి అధికారులు రంగంలోకి దిగారు. భక్తులకు సూచనలు చేస్తూ సంయమనంతో ఉండాలని, టోకెన్లను రేపు ఉదయం జారీచేస్తామని చెప్పడంతో కొంతవరకు పరిస్థితి అదుపులోకి వచ్చింది. భారీగా భక్తులు రావడంతో క్యూలైన్లలో తోపులాటకు దారితీసింది. భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా పోలీసులు సకాలంలో స్పందించారు. కాగా వైకుంఠద్వార దర్శనాలు మొదలవడానికి ఐదురోజుల ముందే తిరుపతిలో భక్తులు భారీగా బారులు తీరడంతో ఇప్పుడు ముందుముందు పరిస్థితి ఏంటనేది పోలీసులు తలలుపట్టుకుంటున్నారు. ఏదేని అవాంఛనీయసంఘటనలు తలెత్తకుండా ముందుగానే భారీగా పోలీసులు బందోబస్తు చర్యలు తీసుకుంటున్నారు. భక్తులు క్యూలైన్లలోనే ఏడుకొండలవాడా గోవిందా గోవింద అంటూ నినాదాలు చేస్తున్నారు. కాగా భక్తులను నియంత్రించడానికి పోలీసులు సంయమనంతో వ్యవహరించారు. లాఠీఛార్జీ చేశారని వదంతులు రావడంతో స్వయంగా ఎస్పీ లంకెల సుబ్బరాయుడు సిసికెమెరాల్లో పరిస్థితిని సమీక్షించారు.

భక్తులను నియంత్రించడంలో పోలీసులు సహనంతో పనిచేశారని, ఎక్కడా ఎటువంటి లాఠీఛార్జిగానీ, తొక్కిసలాటజరగలేదని తెలిపారు.

## ఇనుమూరులో గిరిజనులపై దాడి చేసిన పోలీసులపై చర్యలు తీసుకోవాలి : సిపిఎం శ్రీనివాసరావు

**- హోంమంత్రి అనితను కలిసిన శ్రీనివాసరావు, కేంద్ర కమిటీ సభ్యురాలు డి రమాదేవి**



హోంమంత్రి అనితకు వినతి పత్రం అందజేస్తున్న శ్రీనివాసరావు, కేంద్ర కమిటీ సభ్యురాలు డి రమాదేవి

**విజయవాడ, డిసెంబరు 25,ప్రభాతవార్తప్రతినిధి:** బుట్టాయిగూడెం మండలం, ఇనుమూరులో (డి.22) ఆదివాసీ గిరిజనులపై దాడిచేసి, గాయపర్చి, పంటను ధ్వంసం చేసిన పోలీసులపై కఠిన చర్యలు తీసుకోవాలని, 5వ షెడ్యూల్ ప్రాంతంలో గిరిజనుల భూ సమస్యలపై పోలీసుశాఖ అనుచిత జోక్యాన్ని అరికట్టాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. సీపీఎం రాష్ట్ర కార్యాలయం గురువారం ఆ మేరకు ఒక ప్రకటన విడుదల చేసింది.ఈ ఘటనపై హోంమంత్రి వంగలపూడి అనితను వి శ్రీనివాసరావు, కేంద్ర కమిటీ సభ్యులు డి రమాదేవి కలిసి వినతిపత్రం సమర్పించినట్లు వెల్లడించింది ఇనుమూరులో ఆర్.ఎస్.నెంబర్ 221, 223, 210, 213, 217లో 42.77 ఎకరాల ప్రభుత్వ బంజరు భూములు 57 కుటుంబాలకు చెందిన ఆదివాసీ గిరిజనులు తమ పూర్వీకుల నుండి పోడుసాగు చేస్తున్నారని తెలిపారు. ఈ భూములపై తమకు పట్టాలివ్వాలని, దశాబ్దాలుగా కోరుతూనే ఉన్నారని పేర్కొన్నారు. ఈ సమస్యపై రాష్ట్ర హైకోర్టులో కేసు నమోదైందని తెలిపారు. అయినప్పటికీ స్థానిక రెవెన్యూ అధికారులు, పోలీసు అధికారులతో కలిసి పలుమార్లు గిరిజనులను వేధించారని పేర్కొన్నారు. ఈ క్రమంలో మంగళవారం బుట్టాయిగూడెం గ్రామంలో రెవెన్యూ అధికారులతో కలిసి, పోలీసు అధికారులు ఆదివాసీ గిరిజనులు (ఎస్‌టికోయ) వేసిన మొక్కజొన్న పంటను ట్రాక్టర్‌తో ధ్వంసం చేశారని వివరించారు. అడ్డొచ్చిన గిరిజనులపై దాడిచేసి గాయపర్చారని, వేరే జిల్లాలో ఉన్న గిరిజనేతర భూస్వాములకు అనుకూలంగా ఆర్‌డిఒ ఇచ్చిన ప్రొటెక్షన్ ఆర్డర్‌ను సాకుగా తీసుకుని పోలవరం డిఎస్‌పి, జీలుగుమిల్లి సిఐ ఆదేశాల మేరకు బుట్టాయిగూడెం ఎస్ఐ అయిన మహేష్ ఆధ్వర్యంలో పోలీసులు ఈ దుశ్చర్యకు పాల్పడ్డారని వివరించారు. తమ పంటను ధ్వంసం చేయొద్దని వేడుకున్న ఆదివాసీ గిరిజనులను కొట్టి గాయపర్చారని, దాడిలో చంద్రశేఖర్ అనే గిరిజనుడు తీవ్రంగా గాయపడ్డాడని పేర్కొన్నారు. ఆదివాసీ గిరిజన మహిళలను ఎస్ఐ మహేష్, మగ పోలీసులు తీవ్రంగా కొట్టి, గెంటివేశారని తెలిపారు. పోలీసులు ఈ విధంగా దుశ్చర్యలకు పాల్పడటం సర్వసాధారణమైపోయిందని మంత్రికి చెప్పారు. ఇటీవల ఇనుమూరుతో పాటు ఇదే మండలానికి చెందిన మర్లగూడెం, బుట్టాయిగూడెం గ్రామాల్లోనూ, జీలుగుమిల్లి మండలంలో సిరివారిగూడెంలో ఆదివాసీ గిరిజనులు, మహిళల పట్ల ఈ విధంగానే వ్యవహరించారని మంత్రికి వివరించారు. తరుచూ గిరిజనులపై పలు కేసులు మోపుతున్నారని, షెడ్యూల్ ప్రాంత భూ సమస్యలపై పోలీసుల జోక్యం ఉండకూడదని జిఓ ఎంఎస్ నెంబర్ 1049/2872007 (ఆర్) ఉన్నా ఖాతరు చేయడం లేదని పేర్కొన్నారు.

5వ షెడ్యూల్‌లో చట్టవిరుద్ధంగా జంగారెడ్డిగూడెం ఆర్‌డిఒ, బుట్టాయిగూడెం, జీలుగుమిల్లి తహశీల్దార్లు గిరిజనేతర భూస్వాములకు అనుకూలంగా ప్రొటెక్షన్ ఆర్డర్లు ఇస్తున్నారని చెప్పారు.

## రాష్ట్రంలో బిఎల్ఒలకు వేతనాల పెంపు

**విజయవాడ.డిసెంబరు 25,ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఎన్నికల నిర్వహణలో కీలక పాత్ర పోషించే బూత్ లెవెల్ అధికారులు (బీఎల్‌వో), బీఎల్‌వో సూపర్‌వైజర్లకు శుభవార్త చెప్పింది. వారి వార్షిక పారితోషికాన్ని పెంచుతూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఈ గౌరవ వేతనం పెంపు 2025 ఆగస్టు 1వ తేదీ నుంచి అమల్లోకి వస్తుంది. కొత్త నిబంధనల ప్రకారం బీఎల్‌వోలకు ఏడాదికి రూ.12 వేలు, బీఎల్‌వో సూపర్‌వైజర్లకు ఏడాది రూ.18 వేలు చెల్లిస్తారు. సమ్మరీ రివిజన్ (ఎస్ఎస్ఆర్/ఎస్ఆర్) లేదా ఇతర ప్రత్యేక డ్రైవ్‌లలో పనిచేసే బీఎల్‌వోలకు అదనంగా రూ.2 వేల ప్రోత్సాహం కూడా లభిస్తుంది. బీఎల్వోలు ఓటరు జాబితా తయారీలో కీలకంగా వ్యవహరిస్తారు..వాళ్లకు మూడేళ్లుగా గౌరవ వేతనం చెల్లించలేదు. పోలింగ్ సమయంలో కొంత చెల్లింపులు చేశారు. వీరు అవసరమైన, అత్యవసర సమయాల్లో సెలవు రోజులు, ఆదివారం కూడా విధులు నిర్వహించారు. వీరికి ఎన్నికల సంఘం త్రైమాసికానికి రూ.750 చొప్పున ఏడాదికి రూ.3వేలు చెల్లిస్తున్నారు. ఒక్కో బిఎల్‌వోకు మూడేళ్ల నుంచి మొత్తం రూ.9వేలు బకాయిలు పెండింగ్‌లో ఉన్నాయి. వీరు తమ గౌరవ వేతనం అంశంపై లోకాయుక్తను ఆశ్రయించగా.. వెంటనే బకాయిలు చెల్లించాలని సీసీఎల్ఏను ఆదేశించింది. రాష్ట్రవ్యాప్తంగా బీఎల్వోలుగా విధులు నిర్వర్తించే వారిలో ఎక్కువమందిలో గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులు ఉన్నారు.వీరు ఓటు నమోదు, ఓటర్ల జాబితా తయారీలో కీలకంగా ఉంటారు. ఈ మేరకు రాకపోకలకు పెట్రోల్, స్టేషనరీ, ఇతర ఖర్చులకు సొంత డబ్బులు ఖర్చు చేస్తున్నామని చెబుతున్నారు. ఏపీలో సార్వత్రిక ఎన్నికల సమయంలో ఒక్కో పోలింగ్ కేంద్రానికి రూ.5వేలు ఇచ్చారని.. కానీ అదనంగా రూ.5వేల వరకు సొంత డబ్బుల్ని ఖర్చు చేశామన్నారు. తమకు పెండింగ్‌లో ఉన్న గౌరవ వేతనం విడుదల చేయాలని కోరారు. ఈ మేరకు తాజాగా బకాయిల్ని విడుదల చేశారు. దీంతో ఒక్కొక్కరికి రూ.9వేలు అకౌంట్‌లలో జమ చేస్తారు.

## గిరిజన విద్యార్థులకు పోస్ట్ మెట్రిక్ స్కాలర్‌షిప్‌లు విడుదల :మంత్రి గుమ్మడి సంధ్యారాణి

**విజయవాడ,డిసెంబరు 25,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న గిరిజన విద్యార్థులకు శుభవార్త చెప్పింది. గిరిజన విద్యార్థులకు పోస్ట్ మెట్రిక్ స్కాలర్‌షిప్‌లు విడుదల చేసినట్లు గురువారం రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖా మంత్రి గుమ్మడి సంధ్యారాణి తెలిపారు. 2025-26 విద్యా సంవత్సరంలో అర్హులైన విద్యార్థులకు నిధులను విడుదల చేశామన్నారు. ఇప్పటి వరకు మొత్తం రూ.100.93 కోట్లు విడుదల చేశామని.. మొత్తం 59,297 మంది విద్యార్థులకు లబ్ధి చేకూరిందన్నారు. గత ప్రభుత్వ హయాంలో పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్ బకాయిలను కూడా ప్రస్తుత కూటమి ప్రభుత్వం విడుదల చేసిందని మంత్రి తెలిపారు. ఇది గిరిజన విద్యార్థుల పట్ల ప్రభుత్వం చూపుతున్న శ్రద్ధకు నిదర్శనమని ఆమె అన్నారు.


## విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ ఏర్పాటుకు చర్యలు చేపట్టండి

**- సిఎం చంద్రబాబును కలిసిన విజయవాడ ఎంపి చిన్ని, ఎమ్మెల్యే గద్దెరామ్మోహన్**



**విజయవాడ,డిసెంబరు 25,ప్రభాత వార్తప్రతినిధి:** గ్రేటర్ విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ ఏర్పాటుకు తక్షణమే చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) కోరారు. ఈ మేరకు ఆయన, ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్‌తో కలిసి ముఖ్యమంత్రి చంద్రబాబుతో సమావేశమయ్యారు. సుస్థిర ప్రణాళికాబద్ధమైన అభివృద్ధికి విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిని విస్తరించి గ్రేటర్ విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ ఏర్పాటు చేయడం అత్యవసరమని కోరుతూ అందుకు సంబంధించిన ప్రతిపాదనలను కూడా అందజేశారు. దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న గ్రేటర్ విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ ఏర్పాటుపై తక్షణమే చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. నగర పరిసరాల్లోని 74 గ్రామాలు విలీనమై గ్రేటర్ విజయవాడ కార్పొరేషన్ ఏర్పాటైతే పారిశ్రామిక కారిడార్లు, ఐటీ పార్కులు, లాజిస్టిక్స్ హబ్‌లు, పర్యాటక పెట్టు బడు లకు మరింత ప్రోత్సా హం లభించి, ఉపాధి అవకాశాలు గణనీ యంగా పెరుగుతాయని, సమగ్ర నీటి సరఫరా, వరద నియంత్రణ చర్యలు సమర్థవంతంగా అమలు చేయడానికి అవకాశం ఉంటుందని వివరించారు. ప్రస్తుతం ఎన్టీఆర్ జిల్లా, కృష్ణా జిల్లా మధ్య ఉన్న పరిపాలనా విభజన వల్ల పోలీస్, రవాణా, శాంతి భద్రతలు, విమానాశ్రయ పరిపాలన వంటి అంశాల్లో తలెత్తుతున్న ప్రోటోకాల్ ఇబ్బందులకు ఒక పరిష్కారం లభిస్తుందని ముఖ్యమంత్రికి తెలియజేశారు. విజయవాడ నగర అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని తాము చేసిన ప్రతిపాదనపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సానుకూలంగా స్పందించారని కేశినేని చిన్ని పేర్కొన్నారు. గ్రేటర్ విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్‌పై త్వరలో ప్రభుత్వం సానుకూల నిర్ణయం తీసుకునే అవకాశం ఉందని కేశినేని ఆశాభావం వ్యక్తం చేశారు.

## బొబ్బిలి వేణుగోపాల స్వామి ఆలయాన్ని దర్శించిన హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ మానవేంద్ర రాయ్



**బొబ్బిలి (విజయనగరం జిల్లా) డిసెంబర్ 25 ప్రభాతవార్త** హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ మానవేంద్ర రాయ్ గురువారం బొబ్బిలి లోని శ్రీ వేణుగోపాల స్వామి వారిని దర్శించుకున్నారు. ఆయనను బొబ్బిలి ఎమ్మెల్యే బేబీ నాయన స్వయంగా ఆహ్వానించారు. ఆలయ పండితుల వేదోచ్చారణలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంలోనే బేబీనాయన ఆలయ విశిష్టతను, పూర్వ చరిత్రను న్యాయమూర్తి రాయ్ కి వివరించారు. స్వామి వారిని దర్శించుకున్న న్యాయమూర్తి మానవేంద్ర రాయ్ మాట్లాడుతూ ఎంతో ప్రాముఖ్యత ఉన్న వేణుగోపాలస్వామి వారిని దర్శించుకోవడం ఆనందంగా ఉందన్నారు.

## వ్యర్థాలను శుద్ధి చేసే ప్రత్యేక యూనిట్లకు రూ.33.60 కోట్లు కేటాయించిన ప్రభుత్వం

**విజయవాడ,డిసెంబరు 25,ప్రభాత వార్తప్రతినిధి:** రాష్ట్రవ్యాప్తంగా గ్రామాల్లో ప్లాస్టిక్ వ్యర్థాలు పెరిగిపోతుండటంతో.. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని ప్రభుత్వం అధికారులను ఆదేశించింది. ఈ ఆదేశాల మేరకు, 202 గ్రామాల్లో ప్లాస్టిక్ వ్యర్థాలను సేకరించి, వాటిని శుద్ధి చేసి, తిరిగి ఉపయోగపడేలా చేసేందుకు ఈ ప్రత్యేక యూనిట్లను ఏర్పాటు చేస్తున్నారు.

ఈ ప్రాజెక్టు కోసం ప్రభుత్వం రూ.33.60 కోట్లు కేటాయించింది.

ఈ మేరకు ముఖ్య కార్యదర్శి శశిభూషణ్‌కుమార్ ఈ ఉత్తర్వులు జారీ చేశారు.ఈ నిధులతో 210 ప్లాస్టిక్ వ్యర్థాల నిర్వహణ యూనిట్లను నిర్మించి, వాటిని ఆధునిక యంత్రాలతో తీర్చిదిద్దుతారు. ఈ యూనిట్లు గ్రామాల్లో పేరుకుపోతున్న ప్లాస్టిక్‌ను తగ్గించడమే కాకుండా, పర్యావరణాన్ని పరిరక్షించడంలో కీలక పాత్ర పోషిస్తాయి.. ఈ ఉత్తర్వుల ప్రకారం,

గ్రామ పంచాయతీలు ఈ యూనిట్ల ఏర్పాటు ప్రక్రియను పర్యవేక్షిస్తాయి. స్థానిక ప్రజల భాగస్వామ్యంతో ప్లాస్టిక్ వ్యర్థాల సేకరణ, నిర్వహణ జరుగుతుంది.

ఈ కార్యక్రమం ద్వారా గ్రామాల్లో పరిశుభ్రత పెరగడమే కాకుండా, ప్లాస్టిక్ వ్యర్థాల వల్ల కలిగే కాలుష్యం కూడా తగ్గుతుంది.

ఇది ప్రజల ఆరోగ్యానికి కూడా ఎంతో మేలు చేస్తుంది. ఈ యూనిట్లు ప్లాస్టిక్‌ను రీసైక్లింగ్ చేసి, కొత్త ఉత్పత్తులను తయారు చేయడానికి కూడా ఉపయోగపడతాయి.

## భారీ సైబర్ క్రైమ్ నెట్‌వర్క్‌ను ఛేదించిన ఎపి సిఐడి

**-1400 సిమ్ కార్డులు సీజ్ - కీలక నిందితుడు వియత్నాం దేశానికి చెందిన హో హుడే అరెస్ట్**

**విజయవాడ,డిసెంబరు 25,ప్రభాతవార్తప్రతినిధి:** అంతర్జాతీయ స్థాయిలో కార్యకలాపాలు నిర్వహిస్తోన్న భారీ సైబర్ క్రైమ్ నెట్‌వర్క్‌ను ఏపీ సీఐడీ పోలీసులు ఛేదించారు. కంబోడియాను కేంద్రంగా చేసుకుని భారత్‌లోని పలు రాష్ట్రాల్లో సైబర్ నేరాలకు పాల్పడుతున్న గ్యాంగ్‌ను గుర్తించి కీలక ఆధారాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులో 1400 సిమ్ కార్డులను సీఐడీ అధికారులు సీజ్ చేశారు.సీఐడీ అధికారుల ప్రాథమిక విచారణలో వెలుగులోకి వచ్చి అంశాలను గమనిస్తే ఈ సైబర్ క్రైమ్ ముఠా కంబోడియా దేశం నుంచి ఆపరేట్ చేస్తూ.. భారత్‌లోని విశాఖపట్నం, పశ్చిమ్ బెంగాల్, ఒడిశాల్లోని ప్రాంతాలను కేంద్రంగా చేసుకుని సైబర్ నేరాలకు పాల్పడుతోంది. ముఖ్యంగా సిమ్ బాక్స్‌లను ఉపయోగించి ఫేక్ కాల్స్, ఆన్‌లైన్ మోసాలు, డిజిటల్ మోసాలకు పాల్పడుతున్నట్లు అధికారులు గుర్తించారు. ఈ భారీ నెట్‌వర్క్‌ను ఛేధించడంలో డైరెక్టరేట్ ఆఫ్ టెలికమ్యూనికేషన్ (డాట్) కీలక పాత్ర పోషించింది. టెలికాం శాఖ నుంచి వచ్చిన సాంకేతిక సమాచారం, అనుమానాస్పద కాల్ ట్రాఫిక్ ఆధారంగా ఏపీ సీఐడీ సమగ్ర దర్యాప్తు చేపట్టింది. దీంతో సిమ్ బాక్స్‌ల ద్వారా జరుగుతున్న అక్రమ కార్యకలాపాల గుట్టు బయటపడింది.ఈ కేసులో కీలక నిందితుడిగా ఉన్న వియత్నాం దేశానికి చెందిన హో హుడే అనే యువకుడిని బెంగాల్‌లో అరెస్ట్ చేశారు పోలీసులు. ఆయనే భారత్‌లో సైబర్ క్రైమ్ కార్యకలాపాలకు సంబంధించిన సిమ్ బాక్స్ నెట్‌వర్క్‌ను నిర్వహిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. నిందితుడు నుంచి పెద్ద సంఖ్యలో సిమ్ కార్డులు, సాంకేతిక పరికరాలు, డిజిటల్ డేటాను స్వాధీనం చేసుకున్నారు.

## ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రోడ్ల కోసం రూ.205.12 కోట్లు కేటాయింపు

**విజయవాడ,డిసెంబరు 25,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రోడ్ల కోసం రూ.205.12 కోట్లు కేటాయించింది. ఈ నిధులతో ఆయా జిల్లాల్లో 92 రోడ్లలో 467.49 కిలోమీటర్లు, 34 రాష్ట్ర రోడ్లలో 174.72 కిలోమీటర్ల మరమ్మత్తు పనులు చేపడతారు. రోడ్ల పునరుద్ధరణకు పరిపాలనా అనుమతులు జారీ అయ్యాయి. ఆర్అండ్‌బీ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎంటీ కృష్ణబాబు ఈ ఉత్తర్వులు ఇచ్చారు. ఈ భారీ ప్రాజెక్టులో భాగంగా, జిల్లా రోడ్ల అభివృద్ధికి రూ.117.89 కోట్లు, రాష్ట్ర రోడ్ల మరమ్మత్తులకు రూ.87.23 కోట్లు ఖర్చు చేస్తారు. రోడ్లు బాగా దెబ్బతినడంతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ మరమ్మత్తుల వల్ల రాకపోకలు సులభతరం అవుతాయి. ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం అందుతుంది. రోడ్ల నిర్మాణంలో నాణ్యత ఉండేలా అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. ఈ పనులు త్వరగా పూర్తి చేయాలని ప్రభుత్వం ఆదేశించింది.

# తిరుమల సమాచారం

## అన్నప్రసాదం స్వీకరించిన ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్‌భగవత్



**తిరుమల,డిసెంబర్ 25ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవం శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనార్థం గురువారం రాత్రి ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్‌సింగ్ భగవత్ తిరుమలకు చేరుకున్నారు. ఆయన రెండురోజుల పృటనలో భాగంగా అత్యంత భద్రత నడుమ కొండపైకి వచ్చిన ఆయన తొలుత తరిగొండ వెంగమాంబ అన్నప్రసాదం భవనంలో టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్య చౌదరితో కలసి అన్నప్రసాదం స్వీకరించారు. నాణ్యత బావుందని కితాబిచ్చారు.భక్తులకు అందిస్తున్న రుచికరమైన అన్నప్రసాదం అద్భుతంగా ఉందన్నారు.

## గోవిందరాజస్వామి ఆలయంలో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం



**తిరుపతి,డిసెంబర్ 25ప్రభాతవార్తప్రతినిధి:** వైకుంఠ ఏకాదశి పర్వదినం పురస్కరించుకుని గురువారం ఉదయం తిరుపతిలోని గోవిందరాజస్వామి ఆలయంలో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు, అధికారులు మహాయజ్ఞంలా ఈ కార్యక్రమంలో పాల్గొని ఆలయం అంతటా సుగంధపరిమళ ద్రవ్యంతో శుద్ధి చేశారు. ఉదయం 7గంటల నుండి 9గంటల వరకు సాగిన ఈ మహాయజ్ఞంలో ఆలయ అర్చకులు, ఆలయ ఏఇఒ భాస్కర నారాయణచౌదరి, సూపరింటెండెంట్ శేషగిరి,ఆలయ ఇన్‌స్పెక్టర్ ధనంజయులు, ఉద్యోగులు పాల్గొని ఆలయంలోపల నుండి వెలుపల వరకు నీటితో శుభ్రంగా కడిగారు. అనంతరం నామకోపు, శ్రీచూర్ణం, కస్తూరిపసుపు, పచ్చాకు, గడ్డకర్పూరం,గంధంపొడి, కుంకుమ, కిచిలిగడ్డ తదితర సుగంధ ద్రవ్యాలు కలగలిపిన పరిత్ర పరిమళ జలాన్ని ఆలయమంతటా సంప్రోక్షణ చేశారు.

## నాణ్యతతో మరిన్ని లడ్డూల తయారీకి చర్యలు

**- టిటిడి సౌకర్యాలపై భక్తులు సంతృప్తి**



**తిరుమల,డిసెంబర్ 25ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనానికి వస్తున్న భక్తులకోసం నాణ్యతతో మరిన్ని లడ్డూలు తయారుచేసి అందించేందుకు వీలుగా అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు తెలిపారు.ప్రస్తుతం 4లక్షలు చిన్నలడ్డూలు ,8వేల కళ్యాణలడ్డూలు తయారుచేసి భక్తులకు విక్రయించడం జరుగుతోందని అన్నారు. లడ్డూల నాణ్యతను మరింతగా పెంచేందుకు బూందీపోటులో అత్యాధునిక సౌకర్యాలు కల్పించామన్నారు. గురువారం ఉదయం భారీగా భక్తులు లడ్డూకౌంటర్ల వద్ద బారులు తీరడంతో సమాచారం అందుకున్న టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, పోటు ఎఇఒ,పేష్కార్ మునిరత్నంతో కలసి బూందీపోటును, లడ్డూల తయారీని, కౌంటర్లను సందర్శించారు. అక్కడ భక్తులకు అందిస్తున్న లడ్డూల నాణ్యతను, బరువును గమనించారు. కౌంటర్లలో సిబ్బంది సేవలను స్వయంగా ఛైర్మన్ పరిశీలించారు.భక్తులను పలకరించి వారినుండి సేవలపై సమాచారం రాబట్టారు. టిటిడి సేవలపై భక్తులు సంతృప్తి వ్యక్తం చేశారు. రానున్న వైకుంఠద్వార దర్శనాలు,వైకుంఠ ఏకాదశి,ద్వాదశి పర్వదినాలకు భక్తులు భారీగా వచ్చే అవకాశం ఉందని, అదనపు లడ్డూలను తయారుచేసి నిల్వ ఉంచుతామన్నారు. దర్శనం కోసం క్యూలైన్లలో వేచిఉండే సమయం కూడా తగ్గించడంపై సౌకర్యాలపై భక్తులు సంతోషం వెలిబుచ్చారు.

## శ్రీవారిని దర్శించుకోవడం సంతోషం : ప్రముఖులు



**తిరుమల,డిసెంబర్ 25ప్రభాతవార్తప్రతినిధి:** పవిత్రమైన ధనుర్మాసంలో గురువారం ఉదయం దేవదేవుడు శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకోవడం సంతోషంగా ఉందని, స్వామివారి ఆశీస్సులందుకున్నానని పలువురు ప్రముఖులు తెలిపారు.గురువారం ఉదయం రాష్ట్రహైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ హరినాథ్, నెల్లూరు,పల్నాడు జిల్లాల కలెక్టర్లు ఇమామ్‌షుక్ల, కృతికాశుక్ల, సినీ దర్శకుడు మెహర్‌రమేశ్, ఎంఎల్ఏ బొలిశెట్టి శ్రీనివాస్ ఉదయం విఐపి బ్రేక్‌లో వేర్వేరుగా స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ అధికారులు వేదాశీర్వచనం చేసి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## పెరిగిన భక్తులతో శ్రీవాణి ఆఫ్‌లైన్ టిక్కెట్లకు బ్రేక్!

**- నేటి నుండి జనవరి 2వరకు రద్దు**



**తిరుమల,డిసెంబర్ 25ప్రభాతవార్తప్రతినిధి:** వైకుంఠ ఏకాదశి ముందే తిరుమలకు భక్తులు పోటెత్తడం, పెరిగిన రద్దీతో ఏరోజుకారోజు జారీచేసే ఆఫ్‌లైన్ శ్రీవాణి టిక్కెట్లును టిటిడి రద్దుచేసింది. గురువారం ఈ టిక్కెట్ల కోసం విపరీతమైన డిమాండ్‌తో భక్తులు బారులు తీరడం, చివరకు నిరసనలతో గందరగోళం నెలకొంది. ఈ కారణంగా వరుసగా 27వతేదీ నుండి జనవరి 2వరకు తిరుమలతోబాటు రేణిగుంట విమానాశ్రయంలోనూ శ్రీవాణి ఆఫ్‌లైన్ టిక్కెట్లు జారీని నిలుపుదలచేశారు. సామాన్యభక్తులకు దర్శనం చేయించడంలో ఇబ్బందులు లేకుండా చూడటంలో అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి ఈ నిర్ణయం తీసుకున్నారు.దీన్ని గమనించి భక్తులు తమ దర్శన ప్రణాళికలను రూపొందించుకోవాలని కోరారు.

## గంటల తరబడి క్యూలైన్లలోనే భక్తులు

**- సర్వదర్శనానికి 26గంటలుపైగానే**



**తిరుమల,డిసెంబర్ 25ప్రభాతవార్తప్రతినిధి:** వారాంతం రోజులు,వరుసగా నాలుగురోజులు సెలవులు కావడంతో దేశం నలుమూలల నుండి భక్తులు భారీగా తిరుమలకు చేరుకుంటున్నారు. గురువారం ఉదయానికి వైకుంఠమ్ క్యూకాంప్లెక్స్‌లు నండిపోయి శిలాతోరణం వరకు ఐదుకిలోమీటర్లు వెలుపలకు చేరాయి. వేంకటేశ్వరస్వామి దర్శనానికి భక్తులు పోటెత్తుతున్నారు. భారీగా భక్తులు తరలిరావడంతో నారాయణగిరి షెడ్లు నిండిపోయాయి. శ్రీవారి సాధారణ సర్వదర్శనానికి ఉదయానికి (ఎలాంటి దర్శన టోకెన్లు, టిక్కెట్లు లేనివారికి)24గంటలు సమయం కేటాయిస్తున్నారు. సర్వదర్శనం టైమ్‌స్లాట్ టోకెన్లు భక్తులకు 12గంటలు సమయం పడుతుండగా ప్రత్యేక ప్రవేశ దర్శనాల భక్తులకు ఏడు గంటలు సమయం కేటాయిస్తున్నారు. పెరిగిన విపరీత రద్దీతో తిరుమలలో టిటిడి అధికారులు ముందస్తుగా అన్ని ఏర్పాట్లు సిద్దంచేసి శ్రీవారి సేవకులతో భక్తులకు నిరంతరాయంగా అన్నప్రసాదాలు, పాలు, టీ పంపిణీ చేస్తున్నారు. క్యూలైన్లను స్వయంగా టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి పర్యవేక్షిస్తున్నారు. త్వరగా దర్శనం చేయించేలా చూస్తున్నారు. సాయంత్రం వరకు 49వేలమంది భక్తులకు మహాలఘు దర్శనం చేయించారు.

వార్త

వివేకవంతుడికి, చురుకైన వ్యక్తికీ మధ్య ఒకే ఒక భేదం ఉంది. చురుకైన వ్యక్తికి ఏం మాట్లాడాలో తెలిస్తే, తెలివైన వ్యక్తికి చెప్పాలా చెప్పకూడదా అనే వివేకం ఉంటుంది.


-రోష్ షోకాల్డ్

# పటిష్ట వాణిజ్య బంధానికి మెరుగు!

భారతీయ ఆర్థిక చక్రంసజావుగా తిరగాలంటే స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలు (ఎఫ్‌టిఏ)లు పటిష్టంగా ఉండాలి. భారతీయ ఉత్పత్తులకు మంచి గిరాకీ ఏర్పడుతుంది. ఆయా దేశాలతో జరిగే ఒప్పందాలు పరస్పర ప్రయోజనకరంగా ఉంటాయి. ఏమైనా ఎవరితో ఎలాంటి వాణిజ్య ఒప్పందాలు చేసుకున్నా భారత పాలకులు ఆచితూచి వ్యవహరిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే అమెరికాతో 'ట్రేడ్ డీల్' ఆలస్యమవుతోంది. ఏ ఒప్పందమైనా ద్వైపాక్షికంగా ఐదేళ్లలో రెట్టింపు కావాలన్న ఆకాంక్షతో ముందుకెళ్తున్నాం. తాజాగా న్యూజిలాండ్ దేశంతో ఒప్పందం కుదిరింది. దాదాపు అమెరికా పెడుతున్న షరతులే పెట్టినా ముందుగా భారత్ ఆ అవగాహనలోని అంశాలపై అంగీకరించలేదు. పాడికి ఆధరువుగా ఉన్న న్యూజిలాండ్ భారత్‌కు తమ డెయిరీ ఉత్పత్తులను అంటకట్టాలని చూసినా ఒప్పుకోలేదు. అలా చేస్తే భారత్‌లోని పశు సంవర్ధకానికి చేటు తెచ్చినట్లే భావించడం వల్ల ఆ అంశం న్యూజిలాండ్ ఒప్పందాలలో చోటు చేసుకోలేదు. న్యూజిలాండ్ డెరీ ఉత్పత్తులను ఇతర దేశాలకు ఎగుమతి చేయడంలో దిట్ట.భారత్‌లో క్షీర సమృద్ధి, పశుపోషణ అధికంగా ఉన్నందువల్ల న్యూజిలాండ్ నుంచి పాల ఉత్పత్తులు అవసరం లేదు. అమెరికా ట్రేడ్ డీల్స్ ప్రతిపాదించిన సమయంలోనే ప్రధాని నరేంద్రమోడీ వారికి రైతు ప్రయోజనాలను భంగం కలిగించే ఎలాంటి అంశాలూ తమకు సమ్మతం కాదని, సాగు ఉత్పత్తులు కానీ, పశు సంవర్ధక అంశాలు కానీ భారత్ అంగీకరించదు. ఈ మధ్యకాలంలో భారత్, ఒమన్, బ్రిటన్‌లతో స్వేచ్ఛావాణిజ్య ఒప్పందాలు చేసుకుంది. తాజాగా న్యూజిలాండ్ ఒప్పందం ఈ దేశంతో జరిగిన అవగాహనలో భారత్ ఎలాంటి పరిస్థితుల్లోనూ తొట్టుపాటు పడలేదు. జపాన్, మలేసియా, దక్షిణ కొరియా, సింగపూర్‌లతో గతంలోనే అవగాహన కుదిరినా కొన్ని దేశాలతో తాజా ఆలోచనలకు లోబడి కొన్ని అంశాల విషయాంలో సవరించుకోవాల్సి ఉంది. న్యూజిలాండ్ ఒప్పందంలో ఔళి, తోలు, ఇంజినీరింగ్ వ్యవసాయ రంగాల్లో కార్మికుల అవసరం వారికే ఎక్కువగా ఉంటుంది. తద్వారా మనవారికి తగిన జీవనోపాధి లభిస్తుంది. ఈ ఒప్పందానికున్న ప్రత్యేకత ఏమిటంటే ఇకపై జరిగే అవగాహనలకు వీటిలోని విషయాలే మూల అంశాలుగా ఉంటాయి. ఆయా దేశాల్లోని ఉత్పత్తుల దిగుమతులు, మనదేశం నుంచి వెళ్లే దిగుమతుల విషయంలో కొన్ని మార్పులుంటే ఉంటాయి తప్ప స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలకు మౌలిక రూపం ఇదే అవుతుంది. భారత ప్రధాని మోడీ, న్యూజిలాండ్ ప్రధాని క్రిస్టోఫర్ లక్సన్‌లు నేరుగా సంభాషించుకుని ఈ అవగాహనకు రావడం విశేషం. ఇతరత్రా ఎలాంటి అభ్యంతరాలున్నా వాటిపై సమస్యలు తలెత్తే అవకాశం లేదు. భారతీయ విద్యార్థులకు దీర్ఘకాలిక వీసాలు లభిస్తాయి.

న్యూజిలాండ్ మార్కెట్‌లో భారతీయ ఉత్పత్తులు విరివిగా లభిస్తాయి. ఇరు దేశాల మధ్య సౌహార్ద్ర దౌత్య సంబంధాలు పటిష్టత, వ్యూహాత్మక భాగస్వామ్యం ఉంటుంది. ఆ దేశానికి ఏటా వివిధ రంగాలకు చెందిన భారతీయులు ఐదువేల మందికి అవకాశం లభిస్తుంది. భవన నిర్మాణ రంగంలో, పాకశాస్త్ర ప్రావీణ్యం ఉన్న వారికి కూడా ప్రవేశం ఉంటుంది. వీటిలో కొన్నిటికి పూర్వమే కొంతమేర అవకాశం లభిస్తున్నా ఇప్పుడా అవకాశాలు విస్తృతపడతాయి. న్యూజిలాండ్ నుంచి ఉన్ని, బొగ్గు, కలపతోపాటు అవకాడో, వైన్, బ్లూ బెర్రీలు వంటి పలు ఉత్పత్తులు 95 శాతం టారిఫ్‌ను తక్షణమే తొలగిస్తుంది. ఈ రకపు వస్తువులు, ఫలాలు భారతీయులకు స్వదేశంలో తక్కువ రేటుకు దొరకుతాయి. అలాగే కివి, ఆపిల్, తేనె దిగుబడిని భారత్ స్వీకరిస్తుంది. వీటికి సంబంధించి సాగు చర్యలు నైపుణ్య సలహాలను భారత్ ఆహ్వానిస్తోంది.ఆయుష్, సంస్కృతి, మత్స్య, శ్రవణ దృశ్య, అటవీ, ఉద్యానవనాలతో పాటుగా సాగు విశేషాలపైనా పరస్పర సహకారం తీసుకోబోతోంది.అక్కడి మార్కెట్‌కు ఉల్లి, చక్కెర, మసాలా దినుసులను ఎగుమతి చేసి సరసమైన ధరలకే సరఫరా చేస్తారు. భారతదేశంలో పశు పోషకుల ప్రయోజనాలకు వెన్న, చీజ్‌ల విషయంలో గతంలో ఉన్న టారిఫ్‌లను భారత్ కొనసాగిస్తుంది. ఆయుధ సంపత్తి, కృత్రిమ తేనె, బాదం, వజ్రాభరణాలు కాపర్, అల్యూమినియం ఉత్పత్తులపైకూడా ప్రస్తుతమున్న సుంకాలనే భారత్ కొనసాగిస్తుంది. భారత్ ,న్యూజిలాండ్ కేవలం తొమ్మిది నెలల్లోభారత్ న్యూజిలాండ్‌లు సమగ్ర స్వేచ్ఛావాణిజ్య ఒప్పందంపై అవగాహనకొచ్చిన తర్వాతనే ప్రజా బాహుళ్యానికి తెలిపి చర్చలను ముగించాయి. 2026లో అధికారికంగా ఒడంబడికలు పూర్తి చేసుకునే నిర్ణయం. స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందమనగానే వాణిజ్యం, పెట్టుబడి,ఆర్థిక సహకారాన్ని పెంచడానికి వస్తువులు, సేవలపై సుంకాలు, నాన్ టారిఫ్ అడ్డంకులను దేశాలు తగ్గించడం లేదా తొలగించడం అనే ద్వైపాక్షిక ఒప్పందాలను ఖరారుచేసుకోవడానికే. కనుక సమగ్రంగానే పరిశీలన జరిగింది. ఈ ద్వైపాక్షిక ఒప్పందాలను మేక్ ఇన్ ఇండియాతో అనుసంధానించబడిన 15ఏళ్లకుగాను న్యూజిలాండ్ పెట్టుబడులలో 20 బిలియన్ల అమెరికన్ డాలర్లకు చేరుకోవడంఖాయం.ఇందువల్ల భారతీయ ఎగుమతిదారులకు ప్రత్యామ్నాయ మార్కెట్లు సులభతరంగా అందుతాయి. ఇప్పటికే ద్వైపాక్షిక వాణిజ్యం ప్రస్తుత ఏడాదిలో 1.3 బిలియన్లకు యుఎస్ డాలర్లకు చేరుకుంది. ఈ సంవత్సరానికి బలమైన 49 శాతం వృద్ధిని నమోదు చేసింది, అయినప్పటికీ రెండు దేశాల ఆర్థిక పరిమాణంతో పోలిస్తే సరళంగానే ఉన్నట్లు ఉంది. విదేశీ సాంకేతికతను స్వీకరిస్తూనే భారతీయ సామర్థ్యాన్ని బలోపేతం చేసే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకోగలిగితే ఉభయతారకంగా ఉంటుంది.

జూదం, తాగుడు,కామంపై ఖర్చు చేసిన డబ్బు రెండింతలు నష్టాన్ని తెచ్చి పెడుతుంది.



మహాత్మాగాంధీ

సర్వ ప్రపంచాన్ని సైతం శాసిస్తూ మనిషి అసంతృప్తితో బాధపడతాడు. తనను తాను సంతోషంగా ఉంచుకోవడం చేతకాకపోతే.



సెనెకా

# విజ్ఞానంతో విపత్కర పరిణామాలు ఆపలేమా?

ఒక వైపు భూఉష్ణోగ్రతలు పెరిగిపోతున్నాయి. భూగర్భజలాలు అడుగంటిపోతున్నాయి. శీతల దేశాలు కూడా రాబోయే కాలంలో అధిక ఉష్ణోగ్రతల వలన అనేక మార్పులు సంతరించుకునే అవకాశాలున్నాయి. నీటి లభ్యత లేక పంటలు పండక, పలు దేశాల్లో ఆహార భద్రతకు పెను ప్రమాదం ఏర్పడే అవకాశముంది. భవిష్యత్తులో చాలా నదులు అంతర్ధానం కావచ్చు. పెరుగుతున్న ఉష్ణోగ్రతలను అదుపు చేయకపోతే సమస్త భూగోళం గందరగోళంలో పడే అవకాశముంది. ఏదిఏమైనప్పటికీ పెరుగుతున్న విజ్ఞానం వలన కొత్తగా సమస్యలు ఉత్పన్నం కారాదు. మన పరిశోధనల గమ్యం మారాలి. ప్రజలందరూ ఆరోగ్యవంతంగా జీవించే విధంగా మార్గాలు చూపాలి. పరిశుభ్రమైన నీరు అందరికీ అందాలి. అంతరిస్తున్న నీటి వనరులపై ప్రత్యేక దృష్టి పెట్టాలి. నూతన పరిశోధనల వలన ఏర్పడే విపత్కర పరిణామాలకు పరిష్కారం కనుగొనాలి.



సుంకవల్లి సత్తిరాజు

ఎక్కడ చూసినా ఉరుకులు, పరుగులు కుటుంబ పోషణ కోసం పడరాని పాట్లు, ఆరోగ్య సంరక్షణ కోసం ఉదయాన్నే వ్యాయామాలు, పిల్లల చదువుల కోసం తంటాలు పడుతూ, లక్షల్లో ఫీజులు కడుతూ హైరానా పడుతూ, నిద్రలేని రాత్రులు గడుపుతూ,మానసిక రుగ్మతలకు గురవుతున్న సగటు జీవుల ఆర్థిక స్థితిగతులు మారకుండా సాంకేతిక పరిజ్ఞానం పేరుతో ఏదో సాధించేశామని చెప్పుకోవడం కేవలం అతిశయోక్తి మాత్రమే కాగలదు. విజ్ఞానం పెరిగినా ఆర్థిక బాధలు ఆయుష్షును మింగేస్తున్నాయి. మానవ విజ్ఞానం గగనాన్ని తాకింది.పెరిగిన సాంకేతిక పరిజ్ఞానం ప్రపంచాన్ని దగ్గర చేసింది. అయినా ఎక్కడో ఏదో వెలితి అసంతృప్తి కనిపిస్తున్నది. ఒకప్పటికీ, ఇప్పటికీ మానవ జీవితంలో ఎన్నో మార్పులు సంభవించాయి. మానవ జీవిత గమనంలోని మలుపులను, మార్పులను ఒక్కసారి అవలోకనం చేసుకోవడానికి చరిత్ర పుటలను వెనక్కి తిప్పి చూస్తే మనకే ఆశ్చర్యం కలుగకమానదు. మానవ పరిణామ క్రమం ఒక ఎత్తయితే, నాగరికత పెరిగిన తర్వాత మనిషి జీవన విధానంలో సంభవించిన పెను మార్పులు మరొక ఎత్తు. దీనికి కారణం మనిషి ఆలోచనలు, ఆ ఆలోచనలకు కార్యరూపమిచ్చి,ప్రయోగాత్మక పద్ధతిలో విశ్లేషించడం, అనుకున్న లక్ష్యాన్ని సాధించాలనే పట్టుదల ప్రదర్శించడం.తాము ఊహించిన విషయాలు,ఆలోచనలు నిజమా? కాదా? అనే అంశంపై ప్రయోగాల ద్వారా నిర్ధారణకు రావడం విజ్ఞాన తృష్ణకు దారితీసింది. దీనినే క్లుప్తంగా "సైన్స్" అని చెప్పవచ్చు.ప్రపంచ గమనాన్ని మార్చిన సైన్స్ ప్రజా జీవితాలను ఎంతో సౌకర్యవంతంగా మలచింది. మన ఊహలకుఅందని అద్భుతాలను సృష్టించి, మనిషిని మరో లోకంవైపు మళ్ళించింది. అనాగరికంగా జీవించిన మనిషిని రాతియుగంనుండి ఆధునిక యుగం వైపు మళ్ళించింది. ఆహారం నుండి ఆహార్యం వరకు, నేల నుంచి నింగివరకు మానవుల ఆలోచనలు పెరిగేలా సైన్స్ దోహదం చేసింది. ఈ ప్రపంచంలో ప్రతీ జీవికి తెలివితేటలున్నాయి. పక్షులు తమ గూళ్లను కట్టుకోవడంలోని నేర్పరితనాన్ని గమనించాలి. సాలె గూడు మానవుల అంచనాలకందని ఒక అద్భుతమైన ఇంజనీరింగ్ ప్రక్రియ. ఆహారం కోసం, భద్రత కోసం వివిధ రకాల జీవులు ఎన్నో ప్రయత్నాలు చేస్తాయి. వాతావరణ మార్పులు తట్టుకోవడానికి అనేక జీవులు తమ శరీర ధర్మాలను తమకు అనుకూలంగా మార్చుకుంటాయి. ఊసర వెల్లులు తరచూ రంగులు మార్చుతూ తమ మనుగడను సాగిస్తాయి.వడ్రంగి పిట్ట మహా వృక్షాలకు సైతం రంధ్రాలను చేసి ఆశ్చర్యం కలిగిస్తాయి. పాములు, తేళ్లు విషాన్ని కలిగి తమను తాము రక్షించుకుంటాయి. ప్రకృతి విలయాలకు మహా సౌధాలు సైతం నేల కూలుతుంటే, చిరు చీమలు తాము నిర్మించుకున్న పుట్టల్లో వాతావరణ పరిస్థితులను అవలీలగా అధిగమించి జీవించడం గమనార్హం. ప్రతీ జీవి తమ మనుగడ కోసం పోరాటం చేస్తుంది. ఆహారంకోసం శ్రమిస్తుంది.ఆపద కాలంలో తమ తెలివితేటలను ప్రదర్శిస్తుంది. పశుపక్ష్యాదులు, క్రిమికీటకాదులు ఈ సమస్త సృష్టిలో ఒక భాగం. సమస్త సృష్టిని శాసించగల స్థితికి మానవుడుచేరుకున్నాడు. మానవ సామర్థ్యానికి ఆసక్తి, పట్టుదల తోడుకావడం వలన ఏదైనా సాధించగల మహోన్నత స్థితిని సాధించాడు. భూమ్యాకాశాల్లో దాగి ఉన్న రహస్యాలను ఛేదించి, పరిశోధనా ఫలితాలకు కార్యరూపమిచ్చి, తమ ఆవిష్కరణల ద్వారా ప్రజా జీవితాల్లో పెను సంచలనం సృష్టించిన శాస్త్రవేత్తలను ప్రస్తుతించవలసిందే. పూర్వకాలంలో కొన్ని ప్రపంచ దేశాలు పలు రకాల మహమ్మారులు తుడిచిపెట్టుకుపోయాయి. ఇలాంటి సంఘటనలు వైద్యశాస్త్రం అభివృద్ధి చెందడానికి



దోహదం చేసాయి. మానవ రోగ నిరోధక వ్యవస్థను పటిష్టం చేయడంకోసం, అంటువ్యాధుల నుండి, మహమ్మారుల నుండి ప్రజలను కాపాడ గలిగే స్థాయిలో వైద్య శాస్త్రం పురోగతి సాధించింది.ఇటీవలి కాలంలో కోవిడ్ మహమ్మారికి ప్రపంచం సుమారు రెండు సంవత్సరాలు స్థంభించిపోయింది. మానవ విజ్ఞానం వలన ఈ మహమ్మారికి త్వరితగతిన వ్యాక్సిన్ కనిపెట్టడం జరిగింది. గతంలో మశూచి, ప్లేగు, కలరా వంటి మహమ్మారుల వలన కోట్లాది మంది ప్రజలు మృత్యువాతపడ్డారు. అప్పట్లో వైద్యశాస్త్రం అంతగాఅభివృద్ధి చెందలేదు. ఈ కారణంగానే ఇంతటి విధ్వంసం జరిగింది. ఎడ్వర్డ్ జెన్నర్ ప్రపంచంలో మొట్టమొదటి సారిగా వ్యాక్సిన్‌ను కనిపెట్టి మశూచికి అడ్డుకట్ట వేసాడు. తర్వాత కాలంలో అనేక వ్యాధులకు అనేక వ్యాక్సిన్‌లు అందుబాటులోకివచ్చి, మరణాల సంఖ్యను తగ్గించాయి.అయితే ఇంతటి శక్తి సామర్థ్యాలు ఇతర జీవరాశులకు లేకపోవడం వలన కేవలం పరిస్థితుల కనుగుణంగా తమను తాము కాపాడుకోవడం జరుగుతున్నది. పరిస్థితులకు అనుగుణంగా పరివర్తన చెందని పలు జీవరాశులు వాతావరణ మార్పులకు,కాలుష్యానికి తట్టుకోలేక అంతర్ధానమైపోతున్నాయి. ఎన్నో జీవరాశులు అంతరించిపోవడానికి సిద్ధంగా ఉన్నాయి. ఈ విశాలమైన భూభాగంపై మానవాళి భాగస్వామ్యంకేవలం 0.01 శాతం మాత్రమే. భూతలంపై ఇంత స్వల్ప శాతం గల మానవుడు 99శాతం జీవరాశులను శాసించడం,కేవలం మానవ దయాదాక్షిణ్యాల మీద పలు జీవరాశుల మనుగడ ఆధారపడి ఉండడం పెరిగిన మానవాధిక్యతకు పరాకాష్ఠగా చెప్పవచ్చు. మానవ విజ్ఞానం పెరగడం, టెక్నాలజీ శరవేగంగా మానవ జీవితాల్లో ప్రవేశించడం వలన అనేక సౌకర్యాలు అందుబాటులోకి వచ్చిన మాట వాస్తవం. సముద్రాల లోతుల్లో, భూగర్భంలో, అంతరిక్షంలో శాస్త్రవేత్తలు నిరంతరంపరిశోధనలు చేస్తున్నారు. నీటికి అడ్డుకట్ట వేసి ప్రాజెక్టులను నిర్మించడం, పెరిగిన జనాభాకు ఆహారం కోసం వ్యవసాయంలో అధిక దిగుబడుల కోసం రసాయనిక ఎరువులు వినియోగించడం, జన్యుశాస్త్రాలు అధిక దిగుబడులిచ్చే నూతనవ్యవసాయవంగడాల సృష్టికి వినియోగించడం ఇలా ఒకటేమిటి, అనేక రంగాల్లో మానవ మేథస్సు ప్రపంచ గమనాన్ని సమూలంగా మార్చడం జరిగింది. ఇక అంతరిక్షంలో అనేక అద్భుతాలను సృష్టిస్తున్నారు. ఇతర గ్రహాలపైన పరిశోధనలు చేస్తున్నారు. నీల్ ఆర్మ్‌స్ట్రాంగ్ చంద్రునిపై రెండు ధపాలు కాలుమోపాడు. అమెరికా జెండాను నెలవంకపై నెలకొల్పాడు.అయితే పంచభూతాలను సైతం తమ అధీనంలోకి తెచ్చుకోవాలని ఆశిస్తున్న శాస్త్ర విజ్ఞానం మరణాన్ని జయించడంలో మాత్రం వైఫల్యం చెందింది. వార్ధక్యాన్ని నిలువరించి, వయసును తగ్గించడానికి "ఏజ్ రివర్సింగ్" పేరిట పరిశోధనలు జరుగుతున్నాయి. శాస్త్ర పరిశోధనల విషయంలో కూడా ఇకపై సంయమనం పాటించాలి. పెరిగిన విజ్ఞానం వలన సమస్యలు తలెత్తకుండాచూడాలి. ఒక వైపుసైన్స్ ఎంతగా అభివృద్ధి చెందినా, మరోవైపు ప్రజాజీవితం సాఫీగా సాగడం లేదు. చాలా దేశాలు పేదరికంతో అలమటిస్తున్నాయి. తినడానికి తిండి, ఉండడానికి గూడు, త్రాగడానికి సరైన నీరు దొరక్క అత్యంత దుర్భర జీవితం గడుపుతున్న అభాగ్యుల ఆర్తనాదాలు శూన్యంలో కలిసిపోతున్నాయి. విద్య,వైద్య సదుపాయాలు లేక ప్రపంచంలో చాలామంది ప్రజలు మిగిలిన ప్రపంచంతో పోటీపడలేక దైన్యంగా, భారంగా జీవితాలను నెట్టుకొస్తున్నారు. పేదరికంలో మగ్గిపోతున్న దేశాల సంగతి ఈ విధంగా ఉంటే, అభివృద్ధి చెందిన,అభివృద్ధి సాధించిన దేశాల పరిస్థితి మరో విధంగా ఉంది. పెరిగిన కాలుష్యం మనం పీల్చేగాలిని విషతుల్యం చేస్తున్నది. మనం భుజించే ఆహారం రసాయనాలతో నింపబడి ఉంటున్నది. ఒక వైపు భూ ఉష్ణోగ్రతలు పెరిగిపోతున్నాయి. భూగర్భజలాలు అడుగంటిపోతున్నాయి. శీతల దేశాలు కూడా రాబోయే కాలంలో అధిక ఉష్ణోగ్రతల వలన అనేక మార్పులు సంతరించుకునే అవకాశాలున్నాయి. నీటి లభ్యత లేక పంటలు పండక, పలు దేశాల్లో ఆహార భద్రతకు పెను ప్రమాదం ఏర్పడే అవకాశ ముంది. భవిష్యత్తులో చాలా నదులు అంతర్ధానం కావచ్చు.పెరుగుతున్న ఉష్ణోగ్రతలను అదుపు చేయకపోతే సమస్త భూగోళం గందరగోళంలో పడే అవకాశముంది. ఏది ఏమైన ప్పటికీ పెరుగుతున్న విజ్ఞానం వలన కొత్తగా సమస్యలు ఉత్పన్నం కారాదు. మన పరిశోధనల గమ్యం మారాలి. ప్రజలందరూ ఆరోగ్యవంతంగా జీవించే విధంగా మార్గాలు చూపాలి. పరిశుభ్రమైన నీరు అందరికీ అందాలి. అంతరి స్తున్న నీటి వనరులపై ప్రత్యేక దృష్టి పెట్టాలి. నూతన పరిశోధనల వలన ఏర్పడే విపత్కర పరిణామాలకు పరిష్కారం కనుగొనాలి. •

# ముగిసిన సర్పంచ్ ఎన్నికలు.. మిగిలిన అప్పులు

పులి రాజు

గ్రామాలే ప్రజాస్వామ్యానికి పట్టుకొమ్మలు. గ్రామ స్వరాజ్యమే దేశ స్వరాజ్యం. గత సర్పంచులకు వారు చేసిన పనులకు బిల్లులు రాక ఉన్న ఆస్తుల అమ్ముకొని అప్పులు కట్టిన సర్పంచులు ఉన్నారు. అప్పులు తీర్చలేక ఆత్మహత్య చేసుకున్న సర్పంచ్‌లను చూసాం. అయినా సరే సర్పంచ్ పదవులకు ఇంత తీవ్రమైన పోటీ ఎందుకు? సుమారు రెండు సంవత్సరాల క్రితం జరగాల్సిన గ్రామ పంచాయతీ ఎన్నికలు ఈ డిసెంబర్ నెలలో 11,14,17 వ తేదీలలో మూడు దఫాలుగా 12,728 గ్రామ పంచాయతీలగాను 1205 గ్రామపంచాయతీ ఏకగ్రీవం కాగా మిగిలిన 11,523 ఎన్నికలు నిర్వహించుకొని గ్రామాభివృద్ధి కోసం గ్రామ ప్రథమ పౌరులను సర్పంచులను ఓటు ద్వారా (ధనస్వామ్యబద్ధంగా) ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నుకోవడం జరిగింది. ఎన్నికల నోటిఫికేషన్ వచ్చిన నుండి ఎన్నికలుపూర్తయ్యే వరకు గ్రామాలలో ఓటర్లకు పండగ వాతావరణం అభ్యర్థులకు యుద్ధ వాతావరణాన్ని తలపించింది. కానీ ఈ సంవత్సరం సర్పంచుల ఎన్నికలు హామీలు ఇవ్వడంలో, ప్రచారంలోనూ, మద్యం, డబ్బులు పంచడంలోను ఎమ్మెల్యేఎన్నికలను మరిపించే విధంగా మద్యం, డబ్బు,వరదలై పారిందనడంలో అతిశయోక్తి లేదు. కుల, మతాలు, ఈ సంవత్సరం కొత్తగా ఓటర్ల కాళ్లు మొక్కడాలు కూడా అభ్యర్థుల గెలుపు, ఓటములలో కీలకపాత్ర పోషించాయి. కొంతమంది అభ్యర్థులు వారి వారి ఎన్నికల గుర్తులు ఉన్న వస్తువులను తెచ్చి ఓటర్ దేవుళ్లను ప్రసన్నం చేసుకున్నారు. ఎన్నికలలో పోటీ చేసిన అభ్యర్థులు వారి స్థాయికి మించి హామీలు ఇచ్చి, స్థాయికి మించిన అప్పులు చేసుకుని గెలిచిన వారికి ఓడిపోయిన వారు ఇద్దరికీ అప్పులు ఎలా తీర్చాలి అనే సందిగ్ధంలో ఉన్నారు? గతంలో స్థానిక సంస్థల ఎన్నికలలో పోటీ చేసిన అభ్యర్థులను ఆ గ్రామప్రజల అవసరాలు తీర్చే విధంగా ఉన్నాడా? లేదా? అని తాయిలాలతో సంబంధం లేకుండా సర్పంచ్‌గా ఎన్నుకునేవారు. అప్పటి అభ్యర్థులు కూడా ఇప్పటంతా ఖర్చు పెట్టేవారు కాదు. అప్పుడు నిరక్షరాస్య ఓటర్లు మానవ సంబంధాల మూలంగా బంధాలకు,




బంధుత్వాలకు ఎక్కువగా విలువనిచ్చి ఓటుకు నోటు అడిగేవారు కాదు. కానీ ఇప్పుడు దానికి భిన్నంగా ఎక్కువ శాతం ఓటర్లు నాకేమిస్తావు? అని ప్రత్యక్షంగా ఎన్నికలలో నిలబడ్డ అభ్యర్థులను ప్రశ్నించిన సందర్భాలు చూశాం. ఓటర్లకు కూడా గ్రామ అభివృద్ధికి సంబంధం లేదు. కేవలం అభ్యర్థి ప్రత్యక్షంగా నాకేమీ ఇస్తాడు అని చూడడం ప్రజాస్వామ్యానికి గొడ్డలిపెట్టు! ఇప్పుడు 70 మంది ఓటర్లు చదువుకున్న వారే, అయినా సరే నాకేమిస్తావు అనడం ఊరు అభివృద్ధి కంటే నాకు ఏమి వస్తుంది అనుకున్న ఓటర్ల నాడిని తెలుసుకున్న అభ్యర్థులు కూడా వారిస్థాయికి మించి ఖర్చుపెట్టి, ఉన్న ఆస్తులు పోయి చాలామంది అభ్యర్థులు తమ పొలాలను, ప్లాట్లను, ఇండ్లను, బంగారం, కుదువపెట్టి అప్పులు తీసుకున్నారు. మరికొందరు ఆస్తులను వడ్డికి పావు షేరు లెక్కన అమ్మి డబ్బులు తీసుకున్నారు. ఇంకొంతమంది తనకు పుట్టిన దగ్గరల్లా 5, 6 రూపాయల మిత్తిచొప్పున అప్పులు తెచ్చారు. ఒక్కొక్క ఓటుకు 500నుండి 2000 రూపాయలు ఇచ్చి ఓట్లు కొన్నట్లు ప్రత్యక్షంగా ఓటర్లు చెబుతున్నారు. రిజర్వేషన్లు రావడంతో ఎస్సీ, ఎస్టీ, బీసీ, జర్నల్ అభ్యర్థుల సైతం ఖర్చుకు వెనుకాడ లేదు. ఒక్కొక్క అభ్యర్థి సుమారు 20లక్షల నుండి 80లక్షలకు పైగా ఖర్చుపెట్టినట్లు అంచనా! కొంతమంది ఓడిపోయిన అభ్యర్థులు మళ్లీ ఓటర్ల దగ్గర తిరిగి డబ్బులు అడుక్కుంటున్నా పరిస్థితులను మనం చూస్తున్నాం. ఓడిపోయిన అభ్యర్థుల పరిస్థితే కాదు, లక్షలు పెట్టి గెలిచిన సర్పంచ్‌ల పరిస్థితి కూడా దయనియంగానే తయారైంది. లక్షలు పెట్టి గెలిచాం, ఎన్నోహామీలు ఇచ్చాం, ఈ అప్పులు ఎలా తీర్చాలో! హామీలు ఎలా నెరవేర్చాలో! అని ఆలోచనతో చాలామంది గెలిచిన సర్పంచులు తలలు పట్టుకుంటున్నారు. ఏదేమైనా ఈ పంచాయతీ ఎన్నికలు చాలా కుటుంబాలను ఆర్థికంగా, అప్పులపాలు, మానసికంగా, బంధుపరంగా కూడా కోలుకోలేకుండా చేశాయని చెప్పవచ్చు. ఈ ఎన్నికలతో చాలామంది యువత మద్యం తాగడం నేర్చుకున్నారు.ఇప్పుడు ఎన్నికలంటేనే డబ్బు,మద్యం పంపకాలే ఎన్నికల నిర్వచనంగా మారింది. కానీ చాలా మంది సామాజిక కార్యకర్తలు నీతి నిజాయితీగా పనిచేస్తామని ఈ ఎన్నికల్లో నిలబడ్డ యువకులకు కనీసం డిపాజిట్లు కూడా రాలేదు. గత ఎన్నికలకు ఈఎన్నికలకు ఎన్నికలనిర్వచనమే మారిందనడంలో అతిశయోక్తి లేదు. నేటి యువత భవిష్యత్తులో ఎన్నికలు మంచి వాతావరణాన్ని సృష్టించి ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికకాబడి స్థానిక అవసరాలు తీర్చే విధంగా డబ్బు,మద్యం కాకుండా మంచి మనసులనునాయకులుగా ఎన్నుకుంటే మంచి సమాజం ఏర్పడుతుంది. •

# ఎస్టీల గుర్తింపునకు లోకూర్ కమిటీ ఏం చెప్పింది?

గుమ్మడి లక్ష్మీనారాయణ

గిరిజన హక్కుల సాధనలో, ఆదివాసీ గిరిజనుల గుర్తింపులో నేటికీ కీలకంగా నిలుస్తున్న శాస్త్రీయ ప్రమాణాలను ప్రభుత్వాలు పరిగణలోకి తీసుకోవాల్సిన అవసరం ఉంది. తెలంగాణ రాష్ట్రంలో గిరిజన తెగల గుర్తింపు, విలీనం వంటి అంశాలు పరిష్కారం దొరకని దీర్ఘకాలిక సమస్యగా మారాయి. రాజ్యాంగంలోని 5,6 గిరిజన షెడ్యూళ్లలో పొందుపరిచిన ఆదిమ గిరిజన తెగల హక్కులకు నిజమైన లబ్ధిదారులు ఆదివాసీలు ఇంకా న్యాయం కోసం ఎదురు చూస్తూనే ఉన్నారు. ఈ నేపథ్యంలో, సర్వోన్నత న్యాయస్థానం ఈవిషయంలో స్పష్టమైన చొరవ చూపకపోతే అంతర్జాతీయ న్యాయస్థానాల దారి వెతకాల్సిన పరిస్థితి వస్తుందా?అనే సందిగ్ధత ఆదివాసీ సమాజంలో నెలకొంది. ఇలాంటి సమయంలో ఎస్టీ గుర్తింపుకు సంబంధించిన చారిత్రకమైన, శాస్త్రీయమైన మార్గదర్శకత్వం అందించిన జస్టిస్ లోకూర్ కమిటీ ప్రాధాన్యతను పునః పరిశీలించాల్సిన అవసరం ఉంది. స్వాతంత్ర్యం అనంతరం భారతదేశంలో షెడ్యూల్డ్ తెగల గుర్తింపు విషయంలో స్పష్టత లేకపోవడం ఒక ప్రధాన సమస్యగా కొనసాగింది. ఈ పరిస్థితుల్లో, 1965, జూన్ 1న అప్పటి ప్రధాన మంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి నాయకత్వంలో భారత ప్రభుత్వం గిరిజన తెగల జీవన విధానం, సామాజిక స్థితి, రిజర్వేషన్లపై సమగ్ర అధ్యయనం కోసం జస్టిస్ భీమ్ జీ నారాయణరావ్ లోకూర్(బి.ఎన్.లోకూర్) అధ్యక్షతన ఒక సలహా కమిటీని నియమించింది. ఎస్టీ గుర్తింపుకు అవసరమైన ప్రమాణాలను శాస్త్రీయంగా, స్పష్టంగా ప్రతిపాదించిన మొదటి కమిటీగా లోకూర్ కమిటీ చరిత్రలో నిలిచింది. లోకూర్ కమిటీ ప్రకారం, ఏదైనా సమాజాన్ని షెడ్యూల్డ్ ట్రైబ్‌గా గుర్తించాలంటే ఒక్క లక్షణం సరిపోదు. కింది నాలుగు ప్రమాణాల్లో ఎక్కువ భాగం ఆ సమాజానికి వర్తించాలి.సాంప్రదాయబద్ధ జీవన విధానం, వేట, ఆహార సేకరణ, చేతిపనులు వంటి పాత తరాల వృత్తులు, ఆధునికీకరణ తక్కువగా ఉండటం వంటి లక్షణాలు కనిపించాలి. మిగతా సమాజాలకు భిన్నమైన సంస్కృతి,సంప్రదాయాలు, ప్రత్యేక భాష లేదా మాండలికం,ప్రత్యేక ఆచారాలు ఉండాలి. ఈ ప్రత్యేకతే ఆ సమాజాన్ని వేరుగా గుర్తించే ప్రధాన లక్షణం. అడవులు, కొండ ప్రాంతాలు, అభివృద్ధికి



దూరంగా ఉన్న మారుమూల ప్రాంతాల్లో నివాసం ఉండటం, ప్రధాన సమాజంతో పరి మిత సంబంధాలు కలిగి ఉండటం. సామాజికంగా, ఆర్థికం గా, విద్యాపరంగా తీవ్రమైన వెనుకబాటుతనం ఉండటం. జీవన పరిస్థితులు, అవకాశాల లేమి ద్వారా ఇది స్పష్టంగా కనిపించాలి. ఏదైనా కులం లేదా తెగను ఎస్టీ జాబితాలో చేర్చే ప్రక్రియ పలు దశలుగా సాగుతుంది. మొదట రాష్ట్ర ప్రభుత్వం సిఫారసు చేస్తుంది. అనంతరం గిరిజన వ్యవహా రాల మంత్రిత్వ శాఖ పర్యవేక్షణలో పరిశోధనలు, సర్వేలు, సామాజిక అధ్యయనాలు నిర్వహిస్తారు. రిజర్వేషన్ వల్ల కలిగే ప్రభావాలను విశ్లేషించిన తరువాతే పార్లమెంట్ చట్టం ద్వారా ఎస్టీ జాబితాలో చేర్పుజరుగుతుంది. లోకూర్ కమిటీ 800కు పైగా గిరిజన, సామాజిక సమూహాల చారిత్రక, సామాజిక, విద్యా,ఆర్థిక పరిస్థితులను అధ్యయనం చేసితీవ్రమైన వెనుకబాటుతనాన్ని ప్రధాన ప్రమాణంగా తీసుకుంది. 1955లో అస్పృశ్యత నిషేధం తరువాత, ఎస్సీ హోదాకు అస్పృశ్యత వల్ల ఏర్పడిన వెనుకబాటుతనమే ఆధారమని కమిటీ స్పష్టం చేసింది. ఎస్సీ, ఎస్టీ అభివృద్ధి పథకాలు డినోటిఫైడ్ నోమాడిక్ తెగలకు సరిపోవడం లేదని గుర్తించి, వారిని వేర్వేరు సమూహాలుగా గుర్తించి ప్రత్యేక పథకాలు అవసరమని సూచించింది. స్వాతంత్ర్యం తరువాత ఐదేళ్ల ప్రణాళికలు ఎస్సీ,ఎస్టీల అభివృద్ధికి దోహదపడ్డాయని, అందువల్ల కొత్తగా మరిన్ని సమూహాలకు ప్రత్యేకహోదా అవసరం లేదని అభిప్రాయపడింది. కొన్నిసమూహాలను ఎస్సీ, ఎస్టీ జాబితాల నుంచి తొలగించినా, వారి ప్రయోజ నాలను దశలవారీగా ఉపసంహరించాలని, అలాగే గుజ్జర్లు, గడ్డీలు, బంజారాలు వంటి సమూహాలకు ఓబీసీల కంటే ఎక్కువ ప్రత్యేకసహాయం అవసరమని కమిటీ స్పష్టం చేసింది. మొత్తంగా చెప్పాలంటే,ఎస్టీ గుర్తింపుకు లోకూర్ కమిటీ సూచించిన నాలుగు ప్రమాణాలు నేటికీమార్గదర్శకంగా నిలుస్తున్నాయి.షెడ్యూల్డ్ తెగలగుర్తింపు విషయంలో శాస్త్రీయత,సామాజిక న్యాయం, రాజ్యాంగబద్ధతకు బలమైన రూపురేఖను అందించిన ఈ కమిటీ నివేదికను 1967లో ప్రభుత్వానికి సమర్పించింది. అయినప్పటికీ కమిటీకి వ్యతిరేకంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 1976, 2003లో కొన్ని కులాలు గిరిజన తెగలలో ఎలావిలీనమైనాయో అంతుబట్టడం లేదు. •

# ప్రజావాక్కు



### ట్రాఫిక్‌ను అధిగమించాలి

మన ఏపిరాష్ట్రంలో ఆర్‌టిసి ప్రజారవాణాకు కొత్తగా తీసుకోబోయే కొత్త బస్సులు ఏసి సదుపాయం ఉన్న ఎలెక్ట్రిక్ వాహనాలు వాడాలని నిర్ణయించారు. ఐతే పల్లెవెలుగు బస్సు కూడా దీనితోనే నడపడం, ఇతర అంశాలు చూసి ఇబ్బంది లేనప్పుడు సరే. ఏదైనారూట్‌లో బస్సు ప్రవేశం ఆయా డిపో మేనేజర్ల గతనివేదికలు, ప్రజల అభ్యర్థనలు తీర్చే విధంగా ఉండాలి.చాలా చోట్ల గ్రామీణ ప్రాంతాలకు తక్కువ ట్రిప్పులు ఉన్నవి. అక్కడ అత్యవసరం. స్త్రీశక్తి పథకం అమలుతో నగరాల్లో బస్సుల ట్రాఫిక్ విపరీతంగా పెరిగింది. వీటిని అధిగమించే విధంగా బస్సుల వినియోగం సరైన మార్గం.

- బొల్లోజు మేఘనాథం, విశాఖపట్నం

### అభివృద్ధికే ఆటంకం

కృత్రిమ మేథ నేడు అన్నిరంగాల్లో విప్లవాత్మక మార్పులు తెస్తోంది. ఏ.ఐ, క్వాంటమ్, కంప్యూటింగ్ వంటి వాటిలో ప్రపంచ దేశాలమధ్య పోటీ అధికమైంది.పరిశీలనల ప్రకారం ఆయాసాంకేతికల్లో తగినంతమంది నిష్ణాతులు అమెరికాలోలేరు.తదనుగుణంగా దేశవిదేశాల్లోని ప్రతిభావంతులకు ఎర్రతివాచీ పరవడం ద్వారానే శాస్త్రసాంకేతిక రంగాల్లో ఎంతో పురోగతిని సాధించగలిగింది. ఆ శక్తి యుక్తులతోనేఅగ్రరాజ్యంగా ఆవిష్కరింపబడింది.ప్రపంచ దేశాలతో కుస్తీపట్లకు దిగుతూ ట్రంప్అమెరికాను ఏకాకిగా తయారుచేసాడు. తాను అధికారంలోకి వచ్చాక మొదటి వంద రోజుల్లోనే వలసల కట్టడికి ఏకంగా 181 కార్య నిర్వాహక చర్యలకు ఉపక్రమించాడు.

- డా.దన్నాన అప్పలనాయుడు, చీపురుపల్లి

### అడ్డుకట్ట వేయాలి

వన్య ప్రాణులు జనావాస ప్రదేశాలలోకి రాకుండా ప్రభుత్వం అటవీ అధికారులు చర్యలు తీసుకోవాలి. ముఖ్యంగా పులులు, సింహాలు, ఏనుగులు, తోడేళ్ళు, ఎలుగుబంట్లు ఈ మధ్య కాలంలో జనావాస ప్రాంతాల్లోకి వచ్చి దాడులు చేస్తున్నాయి. అడవిలో వాటికి ఆహారం దొరకక పోవడమే కారణం కావచ్చు. కావున వన్య ప్రాణులు సమస్య గుర్తించి అవి జనావాసంలోకి రాకుండా ప్రభుత్వం చర్య తీసుకోవాలి. వన్యప్రాణులకు అవసరమైన ఆహారాన్ని అందించేలా చర్యలు తీసుకోవాలి.

- డి చాంద్ బాషా,కర్నూలు

### మయన్మార్‌లో ఎన్నికలు!

మయన్మార్‌లో మళ్ళీ ఎన్నికలు పెట్టాలి అనిఅక్కడి సైన్యం తలపెట్టింది. 2020 ఆంగ్ సాన్ సూకీ ప్రభుత్వం ఫామ్ అయ్యి కూలిన తరవాత సైన్యం అధికారం చేతబట్టడం అటు తరవాత శాసన వ్యవస్థలో20శాతం సీట్లు సైన్యానికి కేటాయించేలా నిర్ణయాలు జరగడం ప్రజాస్వామ్యానికి పోటుదెబ్బ.అయితే అక్కడి పౌర సంఘాలు స్ప్రింగ్ రివాల్యుషన్ పేరిట తలపెట్టిన ప్రజాస్వామిక ఉద్యమాలు కొంతలోకొంత ప్రజాస్వామికత వైపు అడుగులు వేస్తున్నట్టుకనిపించే ప్రయత్నంచేస్తున్నాయి. అయితే సైన్యంఅదుపులోఉన్న పాకిస్థాన్ అనుభవాలదృశ్య మయన్మార్ ప్రజాసామ్య భావన ప్రోదిచేయాలి అంటే చాలాదూరం ప్రయాణించాలి. అందుకు అక్కడి పౌర సమాజం కదిలి రావాలి.

- భారత అవినాష్, జనగామ

### అమ్మేవారిపై చర్యలు తీసుకోవాలి

తిరుపతి వెంకన్నదర్శనంకోసం ప్రతినిత్యం వేలాదిమంది ప్రయాణికులు వస్తుంటారు. కనీసం70,80వేలమంది వస్తుంటారు. పైన వెంకన్న నిలువుదోపిడీచేస్తే , కింద బస్టాండు షాపుల వారు ప్రతి వస్తువుమీద అసలు రేట్లకంటే ఎక్కువ ధరకు అమ్ముతు ప్రయాణికులు జేబులు ఖాళీచేస్తున్నారు.అడిగితే నీ ఇష్టం వచ్చినచోట ఫిర్యాదు చేసుకో అని బెదిరిస్తున్నారు.పర్యవేక్షణలేదు. అందరూ ఫిర్యాదు చేయలేరు కదా! దాదాపు అన్నీ బస్టాండులలో పరిస్థితి ఇలాగే ఉంటుంది.వాటర్ బాటిల్ మీద కనీసం ఐదురూపాయలు ఎక్కువతీసుకుంటారు. కూల్డ్రింకుల మీద పదిరూపాయలు ఎక్కువ తీసుకుంటున్నారు. ఆర్టీసి యజమాన్యంవారు ఈ దోపిడిపైన తగుచర్యలు తీసుకోవాలి.

-నార్నెవెంకటసుబ్బయ్య, ఒంగోలు, ప్రకాశం జిల్లా

### ప్రజల సహకారంతోనే మార్పు సాధ్యం

పర్యావరణం అంటే మనందరి ప్రాణాధారం. అది కేవలం ప్రకృతితో సంబంధం ఉన్న విషయం కాదు, మన ఆరోగ్యం, మన భవిష్యత్తు అంతా దానిపైనే ఆధారపడి ఉన్నాయి. కాలుష్య గాలి, మలిన జలాలు, నాశనమవుతున్న భూమి ఇవన్నీ ప్రకృతిని మాత్రమే కాదు, మన సమాజాన్నీ నిశ్శబ్దంగా దెబ్బ తీస్తున్నాయి. అనారోగ్యాలు పెరుగుతున్నాయి. జీవన ప్రమాణాలు తగ్గిపోతున్నాయి. మార్గరెట్ మీడ్ చెప్పినట్లుగా పర్యావరణం నాశనం అయితే, సమాజం నిలబడదు అనే మాటలు నేటి పరిస్థితులకు పూర్తిగా సరిపోతున్నాయి.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

మనవి

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

## పెద్దవడ్లపూడి గ్రామంలో 6,75,300 ఎల్ఓసి చెక్కు పంపిణీ



**మంగళగిరి, డిసెంబర్ 25, ప్రభాతవార్త :** మంగళగిరి మండలం పెదవడ్లపూడి గ్రామంలో మంత్రి నారా లోకేష్ చొరవతో ఎల్ ఓ సి చెక్కును టిడిపి నాయకులు అందజేశారు. పెదవడ్లపూడి గ్రామానికి చెందిన దాసరి కృష్ణకుమారి కి ఎల్ ఓ సి రూ 6,75,300 వేల రూపాయల చెక్కును, టిడిపి నాయకులు అందజేశారు. ఎల్ఓసి చెక్కు అందుకున్న లబ్ధిదారులు మంత్రి స్థానిక శాసనసభ్యులు నారా లోకేష్ కి ధన్యవాదాలు తెలియజేశారు. చెక్కులు అందజేసిన వారి లో మంగళగిరి మార్కెట్ యార్డ్ చైర్మన్ జవ్వాది కిరణ్ చంద్,గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు యేళ్ళ శివరామయ్య, మాదల రమేష్ బాబు, చింతల ఏడుకొండలు, యోమినేని సుధాకర్ బాబు, కంచర్ల బద్రి, షేక్ ఖాసీం, జవ్వాది రామారావు, తదితరులు పాల్గొన్నారు.

అమరావతి వార్త

### రహదారుల నిబంధనలు సరే...

# రహదారులకు రక్షణ ఏది!?

**రేపల్లె-ప్రభాతవార్త**

రహదారుల నిబంధనలు పాటిస్తే ప్రమాదాల నివారణ సాధ్యమని పోలీస్ శాఖ భావిస్తున్నప్పటికీ రహదారులకు కొరవడిన రక్షణ ప్రశ్నార్థకంగా మారింది.వాహనదారులకు ట్రాఫిక్ నిబంధనలను గుర్తుచేస్తూ అతివేగం ప్రమాదకరమని,హెల్మెట్ విధిగా ధరించాలని,మద్యం సేవించి వాహనాలను నడిపితే చట్టాన్ని అతిక్రమించడమేనని,సెల్ ఫోన్ మాట్లాడుతూ వాహనం నడిపితే ప్రమాదాన్ని తెచ్చుకోవటమేనని పోలీసులు హెచ్చరిస్తున్నారు.ట్రాఫిక్ సిగ్నల్స్ లో భాగంగా ఎరుపు లైటు ఆగిపోవాలని,పసుపు లైటు వాహనం నడిపేందుకు సిద్ధపడాలని,ఆకుపచ్చ లైటు వెళ్ళాలనే



సూచనలిస్తాయి.మద్యం సేవించి వాహనం నడపడం చట్టరీత్యా నేరమని పోలీసులు పేర్కొంటున్నారు.వాహనానికి సంబంధించిన డ్రైవింగ్ లైసెన్స్,ఆర్‌సి,ఇన్సూరెన్స్,పియుసి వంటి వాటిని దగ్గరే ఉంచుకోవాలని సరైన మార్గంలో వాహనాలు నడపాలని పోలీస్ శాఖ పదే పదే గుర్తు చేస్తోంది.ఎడమ వైపు మార్గంలోనే వాహనాలను నడపాలి.వాహనానికి వాహనానికి మధ్య సరైన దూరం పాటించాలి.కుడి వైపు నుంచే వాహనాలను తప్పించుకుని ముందుకు వెళ్ళాలి.అగ్నిమాపక,అంబులెన్స్ వంటి అత్యవసర వాహనాలకు ఖచ్చితంగా దారివ్వాలి.జాతీయ రహదారి,ఆర్అండ్‌బి రహదారులలో పొంచిఉన్న ప్రమాదాలను అంచనావేస్తూ ప్రత్యేక పోలీస్ బృందాలను పోలీస్ శాఖ ఉన్నతాధికారులు నియమిస్తున్నారు.బాపట్ల జిల్లా పరిధిలోని 180 కి.మీ దూరం ప్రత్యేక నిఘా ఉంచారు.ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించడం ఒక ప్రహసనంగా మారింది.పోలీసులకు చిక్కినప్పుడు అపరాధ రుసుం చెల్లించి వెళ్ళిపోవడం తరువాత హెల్మెట్ ధరించాలనే ఆలోచనను పక్కనపెట్టడం జరుగుతోంది. ఏదో కొద్ది మంది మాత్రం హెల్మెట్ ధరించి వాహనాలను నడుపుతున్నారు.హెల్మెట్ ధరించి వాహనం నడిపేలా చర్యలను కఠినతరం చేయాల్సిన ఆవశ్యకత పోలీస్ శాఖపై ఉంది.ఇటీవలి కాలంలో వాహనాలకు వెనుకా ముందు వాహనాల నెంబరు ప్లేట్‌లపై ప్రభుత్వ డిపార్టుమెంట్ల పేర్లను కనిపించే విధంగా ప్రదర్శిస్తూ తలకు మాత్రం హెల్మెట్ ధరించకుండానే వాహనాలను నడిపేస్తున్నారు.మోటారు వెహికల్ చట్టం ప్రకారం వాహనాలపై కులం పేర్లు రాయించకూడదు.ఇలా చేస్తే వాహనాలను సీజ్ చేయాల్సి ఉంటుంది .తనిఖీల సమయంలో హోదాలను చూసి భయపెట్టాలనో బయట పడాలనో ఆలోచనకు కారణమవుతున్నారు. నిబంధనల ప్రకారం పోలీసులు వ్యవహరించినప్పుడు వీరి ఎత్తుగడలు ఫలించటం లేదు.వాహనాల నెంబరు ప్లేట్‌పై ఇష్టానుసారంగా ఏది పడితే అది రాసి ప్రదర్శిస్తే జరిమానాలు తప్పవు.తగిన మూల్యం చెల్లించుకోవాల్సిందే.ప్రతి మోటారు వాహనానికి నంబర్ ప్లేట్ సైజు నిర్ణయించారు.ఫ్యాన్సీ అక్షరాలు,చిత్రాలు,పేర్లు, ఏ రకమైన కళాకృతులకు అనుమతిలేదు.వయందు వెనుక నంబర్ ప్లేట్‌కు మాత్రమే అనుమతి ఉంది.





**ఆక్రమణల వలయంలో రహదారులు...**

ఆక్రమణల వలయంలో చిక్కుకుంటున్న రహదారులకు రక్షణ లేకుండా పోయింది.ఫలితంగా వాహనాల రాకపోకలకు ఇబ్బందులు ఏర్పడుతున్నాయి.ఒకప్పుడు వరి పండించిన రైతులు పొలాల్లోనే నూర్పిడి పనులకు అవసరమైన స్థలాన్ని సిద్ధం చేసుకుని ధాన్యం దిగుబడిని గోతాలలోకి నింపుకుని విక్రయించుకునేవారు. కొందరైతే పొలంలోనే వరికుప్పలు వేసి గిట్టుబాటు ధర లభించే తరుణంలో నూర్పిళ్ళు పూర్తి చేసుకుని విక్రయించుకునేవారు. ఇప్పుడు యంత్రాల సహాయంతో నూర్పిళ్ళు పూర్తిచేసుకుని ఆ ధాన్యంలోని తేమశాతం ఆరిపోయేంత వరకు ఎండలో ఆరబోసేందుకు రహదారులను వినియోగిస్తున్నారు. రహదారి మార్జిన్ల వరకే పరిమితం కావడంలేదు.ఏకంగా డబుల్ రహదారి అయితే సింగిల్ రహదారి విస్తీర్ణం వరకు ధాన్యాన్ని ఆరబోస్తున్నారు. ధాన్యం విక్రయానికి సిద్ధమయ్యే వరకు రహదారులు ఆక్రమణల వలయంలోనే ఉంటున్నాయి. దీంతో ఎదురెదురుగా వచ్చే ఆర్టీసీ బస్సులు,ప్రైవేటు వాహనాలు తప్పుకోవడంలో ట్రాఫిక్ సమస్యను ఎదుర్కొంటున్నారు. వేమూరు నియోజకవర్గంలోని భట్టిప్రోలు-పెరవలి రహదారి మార్గంలో రైతుల చర్యల వలన వాహన చోదకులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రయాణీకులు తీవ్ర అసౌకర్యానికి గురువుతున్నారు.216 జాతీయ రహదారిలో కూడా ధాన్యం ఆరబోస్తున్న తీరు ఇబ్బందికరంగానే ఉంటోంది.కొన్ని చోట్ల రహదారుల మార్జిన్లు సరిగా లేవు.రహదారి నిబంధనలను అతిక్రమిస్తున్న వారిపై ఏ పాటి చర్యలు తీసుకుంటున్నారో సంబంధిత అధికారులకే తెలియాలి.రహదారి డిజైన్,నిర్మాణ ,నిర్వహణ ప్రమాణాలను విధిగా పాటించాలనే నిబంధనలు ఉన్నాయి.రహ దారుల పరిధిలో పెరుగుతున్న ఆక్రమణలను నిరోధించాలి. ప్రయాణాన్ని సురక్షితం చేయాల్సిన రహదారుల ప్రమాణాలు దెబ్బతినే పరిస్థితి నెలకొన్న తరుణంలో అధికారులు స్పందించాలని వాహన చోదకులు, ప్రయాణీకులు డిమాండ్ చేస్తున్నారు.

## అమరావతిలో అటల్ బిహారీ వాజ్‌పేయి కాంస్య విగ్రహావిష్కరణకు
## ఎమ్మెల్యే మాధవి ఆధ్వర్యంలో భారీగా తరలివెళ్లిన కూటమి నేతలు, ప్రజలు

**గుంటూరు వెస్ట్, డిసెంబర్ 25,ప్రభాతవార్త:** భారత మాజీ ప్రధాని, అజాత శత్రువుగా దేశ రాజకీయాల్లో చిరస్థాయిగా నిలిచిన గౌరవ శ్రీ అటల్ బిహారీ వాజ్‌పేయి గారి శత జయంతి సందర్భంగా అమరావతిలో ఏర్పాటు చేస్తున్న ఆయన కాంస్య విగ్రహావిష్కరణ కార్యక్రమానికి గుంటూరు లాడ్జి సెంటర్ నుండి గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీమతి గళ్ళా మాధవి గారి ఆధ్వర్యంలో ఎన్డీయే కూటమి నేతలు, కార్యకర్తలు, అభిమానులు భారీ ఎత్తున





తరలివెళ్లారు. తొలుత భారత రాజ్యాంగ నిర్మాత డా. బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే గళ్ళా మాధవి, జనసేన జిల్లా అధ్యక్షులు శ్రీ గాదె వెంకటేశ్వరరావులు ఎన్డీయే కూటమి నేతలతో కలిసి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం అమరావతికి బయలు దేరిన బస్సులు, ద్విచక్ర వాహనాలు, ఆటోలకు ఎమ్మెల్యే గళ్ళా మాధవి జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మీడియాతో మాట్లాడుతూఅమరావతిలో ఈ రోజు ఒక చారిత్రాత్మక ఘట్టం ఆవిష్కృతం కాబోతోందని, గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు, బీజేపీ కేంద్ర మంత్రి శ్రీ శివరాజ్ సింగ్ చౌహాన్ చేతుల మీదుగా అటల్ బిహారీ వాజ్‌పేయి కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరించనున్నట్లు తెలిపారు. రాజధాని అమరావతిలో అటువంటి మహానేత విగ్రహాన్ని ఏర్పాటు చేయడం రాష్ట్రానికి, అమరావతి భవిష్యత్తుకు గర్వకారణమని ఎమ్మెల్యే గళ్ళా మాధవి పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా అటల్ బిహారీ వాజ్‌పేయి గారి శత జయంతిని ఘనంగా జరుపుకుంటున్న ఈ శుభ తరుణంలో, అలాంటి మహానేతకు నివాళులు అర్పించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం నిర్వహించబడుతోందన్నారు.అటల్ బిహారీ వాజ్‌పేయి కేవలం ఒక వ్యక్తి కాదని, దేశానికి "గుడ్ గవర్నెన్స్" అనే భావనను అందించిన గొప్ప దార్శనిక నాయకుడని పేర్కొన్నారు. గోల్డెన్ క్వాడ్రిలేటరల్ ప్రాజెక్టు, గ్రామీణాభివృద్ధి పథకాలు, విద్యా రంగానికి ఆయన అందించిన ప్రోత్సాహం, దేశ భద్రతకు సంబంధించిన కీలక నిర్ణయాలు – కార్గిల్ యుద్ధం, పోఖ్రాన్ అణు పరీక్షలు వంటి చారిత్రాత్మక ఘట్టాలు వాజ్‌పేయి గారి పాలనలోనే సాధ్యమయ్యాయని ఎమ్మెల్యే గళ్ళా మాధవి గుర్తు చేశారు. దేశ గౌరవాన్ని అంతర్జాతీయ స్థాయిలో పెంచిన నాయకుడిగా, అదే సమయంలో సౌభ్రాతృత్వం, పొరుగు దేశాలతో సత్సంబంధాలను కాపాడిన నాయకుడిగా ఆయన చిరస్థాయిగా నిలిచారని అన్నారు.అటల్ అనే పేరు అర్థమే అచంచలమైనది, విభజించలేనిదని, ప్రధానిగా మాత్రమే కాకుండా సామాజిక సంస్కర్తగా, రచయితగా, భారతరత్నగా భారతదేశానికి ఆయన అందించిన సేవలు ఎప్పటికీ మరచిపోలేనివని తెలిపారు. ఈ గొప్పతనాన్ని భావితరాలకు తెలియజేయాల్సిన బాధ్యత మనందరిపై ఉందని ఎమ్మెల్యే గళ్ళా మాధవి స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ఎన్డీయే కూటమి నేతలు పెద్ద ఎత్తున తరలివెళ్లారు.

## క్రిస్మస్ ప్రార్థనలో పాల్గొన్న ఎమ్మెల్యే ఆనందబాబు

**వేమూరు డిసెంబర్ 25 (ప్రభాతవార్త) :** క్రైస్తవ సమాజం పట్ల కూటమి ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి నిబద్ధత ఎప్పటికీ అచంచలమని వేమూరు ఎమ్మెల్యే నక్కా ఆనంద బాబు పేర్కొన్నారు. గురువారం క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకుని నియోజకవర్గ కేంద్రం వేమూరులో సాల్వేషన్ ఆర్మీచర్చ్ లూథరన్ దేవాలయాల్లో జరిగిన క్రిస్మస్ ప్రార్థనలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రేమ, శాంతి, సేవత్యాగం వంటివి కలిగిన ఏసుక్రీస్తు సూచించిన మార్గంలో ప్రతి ఒక్కరూ నడుచుకోవాలని తెలియజేశారు. ఈ సందర్భంగా క్రైస్తవ సోదరులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా చర్చిలలో ఫాస్టర్లు క్రిస్మస్ సందేశాన్ని అందించారు. క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకుని మండలంలోని గ్రామాల్లో చర్చిలు విద్యుత్ దీపాలతో అలంకరించిన ఘనంగా క్రిస్మస్ వేడుకలు జరుపుకున్నారు. ఆయనతో పాటు టిడిపి నాయకులు విజయబాబు, మన్నే పసి తదితరులు పాల్గొన్నారు.



## సుపరిపాలన దినోత్సవ భద్రత ఏర్పాట్లును పర్యవేక్షించిన ఎస్పీ

**గుంటూరు క్రైమ్,డిసెంబర్25 ప్రభాతవార్త :** భారత మాజీ ప్రధాని అటల్ బిహార్ వాజపేయి జయంతిని పురస్కరించుకుని సుపరిపాలన దినోత్సవం పేరిట వాజపేయి15 అడుగుల కాంస్య విగ్రహాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, కేంద్ర వ్యవసాయ, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ఘనంగా ఆవిష్కరించారు.వాజపేయి పేరిట పోస్టల్ స్టాంప్ కూడా





ఆవిష్కరించబడింది. ఈ కార్యక్రమానికి విచ్చేసిన వివిఐపీలు, విఐపిలు,అతిథుల భద్రతా ఏర్పాట్లు జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ క్షేత్ర స్థాయిలో పర్యటించి,పర్యవేక్షించారు.ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా జాగ్రత్తలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ తోపాటు అదనపు ఎస్పీలు ఏటివి రవికుమార్,హనుమంతు,తుళ్లూరు డిఎస్పీ మురళీకృష్ణ ,తెనాలి డిఎస్పీ జనార్ధన్, ఎస్బి డిఎస్పీ శ్రీనివాసులు, ఎస్బి సిఐ అలహరి శ్రీనివాస్, ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## మల్లవల్లి ఇండస్ట్రీస్ అసోసియేషన్ సమస్యలపై సమావేశం

**వత్సవాయి, డిశంబర్ 25, ప్రభాతవార్త :** మంత్రి టీజీ భరత్‌తో మల్లవల్లి ఇండస్ట్రీస్ సమస్యలపై సమావేశమైన టిడి జనార్ధన్

మల్లవల్లి ఇండస్ట్రీస్ అసోసియేషన్‌కు సంబంధించిన సమస్యలపై పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్ మరియు ఎపిఐఐసి మేనేజింగ్ డైరెక్టర్ఎం.అభిషిక్త్, కిషోర్‌తో తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు, మాజీ ఎమ్మెల్సీ, ఎన్టీఆర్ లిటరేచర్ కమిటీ చైర్మన్ తొండపు దశరథ జనార్ధన్, మల్లవల్లి ఇండస్ట్రీస్ అసోసియేషన్ సమస్యలపై ఒక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో అసోసియేషన్ ప్రతినిధులు మల్లవల్లిలోని పరిశ్రమలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను పరిశ్రమల శాఖ మంత్రి టి జి. భరత్ దృష్టికి తీసుకువచ్చి, వాటి పరిష్కారానికి ప్రభుత్వ సహకారం కోరారు. పరిశ్రమల మంత్రి మరియు ఎపిఐఐసి ఎండీ ఈ సమస్యలను శ్రద్ధగా విని, వాటిని పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. మల్లవల్లి ఇండస్ట్రీస్ అసోసియేషన్‌కు తమ సమస్యలను నేరుగా వివరించే అవకాశం కల్పించినందుకు మరియు సానుకూల స్పందన అందించినందుకు గాను ప్రభుత్వానికి, పరిశ్రమల మంత్రి టి.జి భరత్ మరియు తొండపు దశరథ జనార్ధన్‌కు అసోసియేషన్ కృతజ్ఞతలు తెలియజేసింది.



## పారిశ్రామిక వాడలో సమస్యల పరిష్కారానికి చర్యలు : యార్లగడ్డ

**గన్నవరం, డిసెంబర్ 25, ప్రభాతవార్త :** మల్లవల్లి పారిశ్రామిక వాడలో నెలకొన్న సమస్యలు పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు పారిశ్రామికవేత్తలకు హామీ ఇచ్చారు. మల్లవల్లి నోటిఫైడ్ ఇండస్ట్రియల్ ఏరియా సర్వీసెస్ సొసైటీ కమిటీ(ఐలా)ని ఇటీవల నూతనంగా ఏర్పాటు చేశారు. కొత్తగా ఎన్నికైన కమిటీ సభ్యులు బుధవారం రాత్రి విజయవాడలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో యార్లగడ్డను మర్యాదపూర్వకంగా కలిసి పారిశ్రామికవాడ సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. పారిశ్రామిక వాడలో విద్యుత్ అంతరాయాలను నివారించాలని, కొత్తగా పరిశ్రమల నిర్మాణానికి అనువుగా భూములు మెరక చేసేందుకు మట్టి లభ్యం కావడం లేదని, అగ్నిమాపక కేంద్రం ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యేని కోరారు. పారిశ్రామికవేత్తలు ప్రస్తావించిన సమస్యల పట్ల సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే యార్లగడ్డ మాట్లాడుతూ పారిశ్రామికవాడలో విద్యుత్ సరఫరా అంతరాయాలు నివారించి నాణ్యమైన విద్యుత్ అందించేందుకు విద్యుత్ కేంద్రం మంజూరు అయిందని సత్వరమే పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకుంటామన్నారు. అగ్నిమాపక కేంద్రం ఏర్పాటుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు. ఇతర సమస్యలను పరిష్కరించడానికి తగు చర్యలు తీసుకుంటానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షులు గొట్టుముక్కల రవికుమార్, ఉపాధ్యక్షులు వంటిపల్లి వెంకట కిరణ్, కార్యదర్శి తాడపనేని మురళీధర్, కార్యదర్శి సంబంగి ఫణీంద్ర,



కోశాధికారి వెచ్చ వంశీకృష్ణ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## కల్వరి సియోను ప్రార్థన మందిరంలో క్రిస్మస్ ఘన వేడుకలు



**ఎ కొండూరు, డిసెంబర్ 25, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా ఎ కొండూరు మండలంలో క్రైస్తవ సోదరులు క్రిస్మస్ పర్వదినాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. చీమలపాడు కల్వరి సియోను ప్రార్థన మందిరంలో పాస్టర్ కొచ్చెర్ల విజయరావు చంద్రమ్మ దంపతుల ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు జరిపారు. ఈ సందర్భంగా పాస్టర్ విజయరావు, చంద్రమ్మ దంపతులు అన్ని వర్గాల ప్రజలకు స్వీట్లు కేకులు పంపిణీ చేసి క్రిస్మస్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## ప్రణాళికాబద్ధంగా కొల్లిపర ప్రాంతం అభివృద్ధికి చర్యలు

### కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్

కొల్లిపర, డిసెంబరు 25, ప్రభాతవార్త: కూటమి ప్రభుత్వానికి కిరీటమైన కొల్లిపర ప్రాంతం అభివృద్ధికి ప్రణాళికా బద్ధంగా చర్యలు తీసుకుంటున్నామని కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ చెప్పారు. గురువారం అత్తోట, కొల్లిపరలో పిఎసిఎస్‌ల చైర్మన్‌లుగా కొఠారి ఆంజనేయులు,భీమవరపు చినకోటిరెడ్డిల ప్రమాణ స్వీకారం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ మనస్ఫూర్తిగా ధన్యవాదాలతోపాటు అభినందనలు తెలిపారు.పెమ్మసాని తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ ఎప్పటి నుంచో ఉన్న డిసిసిబి బ్యాంకు ద్వారా రైతులకు ఆర్థిక ప్రయోజనం చేకూరుతున్నదన్నారు.రైతులకు తక్కువ వడ్డీకే రుణాలు ఇవ్వడం,మళ్ళీ వీరు చెల్లిస్తే ఆర్థిక భారం ఉండదనే లక్ష్యంతో బ్యాంకు అధికారులు వ్యవహరించడం అభినందనీయమన్నారు. ఈ బ్యాంకుకు రూ.6 వేల కోట్లు డిపాజిట్లు ఉన్నాయని, రూ.4500 కోట్లు నాబార్డు నుంచి రాష్ట్రానికి వచ్చాయని చెప్పారు. అక్కడి నుంచి డిసిసిబికి వస్తే అక్కడి నుంచి రుణాలు మంజూరు చేస్తున్నారని ఆయన తెలిపారు. ఇంకా కొన్ని బ్యాంకులు రుణాలు ఇవ్వడంలేదని ప్రైవేటు బ్యాంకుల నిర్వాహకులతో రుణాల వ్యవహారంపై రేపు సమీక్ష నిర్వహిస్తామని ఆయన చెప్పారు.ప్రభుత్వ నిబంధనల ప్రకారం పేదవారికి, రైతులకు రుణాలివ్వక పోతే ప్రభుత్వ డిపాజిట్లు మార్చి ఎవరైతే ఇస్తారో వారికి డిపాజిట్లు జమయ్యేలా చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.డిసిసిబి బ్యాంకుతోపాటు మిగిలిన బ్యాంకులు కూడా ఈ ప్రాంత రైతులకు, విద్యార్థులకు, పేదలకు రుణాలు ఇవ్వాల్సిందేనన్నారు.ఈ ప్రాంతానికి సంబంధించి రూ.150 కోట్లు డిపాజిట్లు క్లయిమ్స్ చెల్లించాల్సి ఉందన్నారు. అది కూడా చెల్లించేలా చర్యలు తీసుకుంటామన్నారు.ఈ ప్రాంతంలో రెండు సార్లు ధాన్యం కొనుగోలు కార్యక్రమాలు నిర్వహించామన్నారు. యూరియా కృత్రిమ సమస్య వచ్చినప్పటికీ 40-50 శాతం యూరియా ఎక్కువ







బ్రాంచ్‌లకు విడుదలయ్యాయన్నారు.నాబార్డు స్టేట్ ఏజన్సీలకు 5 శాతం వడ్డీకిస్తే డిసిసిబి వాళ్ళకి 5.75 శాతం వడ్డీకి ఇవ్వగా రైతులకు 7.5 శాతం వడ్డీకి రుణాలు మంజూరు చేయటం జరుగుతున్నదన్నారు. రూ.1500 కోట్లు రైతుల నుంచి డిపాజిట్లు రాగా రైతులకు ఆ డిపాజిట్లకు సంబంధించి 7.5 శాతం వడ్డీ బ్యాంకు చెల్లిస్తున్నదని ఆయన తెలిపారు.10 శాతం లేదా 11 శాతం వడ్డీకి రుణాలు మంజూరు చేస్తున్నదని పెమ్మసాని చెప్పారు.అయితే లక్ష రూపాయల రుణానికి వడ్డీ ప్రభుత్వమే భరిస్తున్నదన్నారు.పంటలకే కాకుండా షెడ్లు నిర్మాణానికి, దీర్ఘకాలిక రుణాలకు సంబంధించి డిపాజిట్ల సొమ్ముపై ఎక్కువ వడ్డీ రాబట్టడం వలన సాధ్యపడుతున్నదని ఆయన వివరించారు.ఈ బ్యాంకు పటిష్టంగా ఉంటేనే వ్యవస్థ పటిష్టంగా ఉంటుందన్నారు. దేశంలో యుపిఎ ప్రభుత్వం రాకముందు పొందిన రుణాల రికవరీ జరగనందున బ్యాంకింగ్ వ్యవస్థ అస్తవ్యస్థమైందన్నారు. దీంతో నరేంద్ర మోడీ ప్రభుత్వం పెద్ద బ్యాంకులను విలీనం చేసి నాలుగైదు బ్యాంకులుగా తీసుకువచ్చి ప్రణాళికా బద్ధమైన చర్యలు తీసుకున్నారని పెమ్మసాని తెలిపారు.డిసిసిబి బ్యాంకులలో దొంగ పాస్ పుస్తకాలు సృష్టించి గుంటూరు ప్రాంతంలోనే గత 5 ఏళ్ళలో రైతులకు తెలియకుండా దాదాపు 80 కోట్లు రుణాలు ఇచ్చారన్నారు.ఎవరిపేరుతో ఇచ్చారో తెలియదన్నారు. కూటమి ప్రభుత్వం చర్యలలో భాగంగా రూ.20 కోట్లు రికవరీ జరిగిందని చెప్పారు. ఇంకా రూ.60 కోట్లు రికవరీ కావాల్సి ఉందన్నారు. బ్యాంకర్లతో సమీక్షించాక గత రెండు మూడు నెలలుగా ఎప్పుడూ లేనంతగా తెచ్చామన్నారు.అమరావతి చుట్టు పక్కల ప్రాంతంలోని కొల్లిపర మండలంలో కాంగ్రెస్,వైసీపీకి ఎక్కువ ఓట్లు వేసేవారు ఉన్నారని అయితే అభివృద్ధి ఎవరి వలన జరుగుతుందో ప్రజలు గమనించాలన్నారు .హైద్రాబాద్ సెంట్రల్‌లో ఎకరం భూమి రూ.120-130 కోట్లు ధర ఉంటే 20 కి.మీ దూరంలో ఎకరం ధర రూ.10-15 కోట్లు ఉందన్నారు. అమరావతిలో రూ.50 వేల కోట్ల పనులు జరుగుతున్నాయన్నారు.ఒక ప్రాంతానికి ఒక రాష్ట్రంలో ఆ స్థాయిలో అంత వర్క్ జరుగుతున్నదంటే అదృష్టం చేసుకుంటే తప్ప చరిత్రలో ఎప్పుడూ ఇలా జరగలేదన్నారు.వచ్చే రెండు మూడు సంవత్సరాలలో అద్భుతమైన రాజధాని రాబోతోందని చెప్పారు.హైద్రాబాద్‌లో మాదిరిగా ఇక్కడ కూడా భూముల ధరలు రూ.20 కోట్ల నుంచి 50 కోట్ల వరకు పెరుగుతాయన్నారు. కొల్లిపర మండల ప్రాంతంలోనూ భూముల ధరలు పెరుగుతాయని చెప్పారు. వైఎస్ జగన్‌మోహనరెడ్డి తన స్వలాభం కోసమే చూసుకున్నారని వేరే వారి గురించి ఆలోచించలేదని ఆయన ఆరోపించారు.రాష్ట్రంలో 2.40 లక్షలు బడ్జెట్ ఉంటే ఆదాయం ఖర్చులు ఎక్కువ ఉన్నాయని ఆయన చెప్పారు. అన్నదాత సుఖీభవ, పెన్షన్లు కోసం రూ.35 వేల కోట్లు, తల్లికి వందనం కోసం రూ.10 వేల కోట్లు ఖర్చు,సిలిండర్లు, సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న ఘనత కూటమి ప్రభుత్వానిదేనన్నారు, కల్తీ మద్యం లేకుండా చేస్తున్నామని చెప్పారు.కష్టపడేవారికి అందుబాటులో ఉంటున్న ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్‌ను కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ అభినందించారు.సభకు అధ్యక్షత వహించిన ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ ఉన్నత బ్యాంకులలో ఏదైనా ఉందంటే సహకార బ్యాంకు అని చెప్పుకుంటున్నామన్నారు.తక్కువ వడ్డీలకు రుణాలు ఇవ్వడం అభినందనీయమన్నారు. రైతుల సంక్షేమం కోసం చంద్రబాబు అహర్నిశలు పనిచేస్తున్నారని ఆయన తెలిపారు. వ్యవసాయాన్ని లాభసాటిగా చేస్తున్నారని చెప్పారు. రైతులకు అవసరమైన సౌకర్యాలను అమలు చేస్తూ ఎరువుల కొరత లేకుండా చేశామని ఆలపాటి చెప్పారు.ఒక్కో రైతులకు రూ.20 వేలు అన్నదాత సుఖీభవ ద్వారా అందజేశామన్నారు. కొల్లిపరలో సమర్థవంతమైన రైతులు ఉన్నారని ఆయన తెలిపారు.2014-19లో చెప్పినట్లే రాజధాని వచ్చిందన్నారు.ఆనాడు భూముల రేట్లు చూసుకుంటే కోటేశ్వరులైన పరిస్థితి అని ఆయన గుర్తు చేశారు.వైసీపీ పాలనలో ఎకరం భూమి రూ.18 లక్షలకు దిగిపోయిందన్నారు. రాజధాని అభివృద్ధిని వైసీపి విమర్శించడం వలనే అలా జరిగిందన్నారు. ఇప్పుడు కూటమి అధికారంలోకి రాగానే భూముల ధరలు పెరుగుతున్నాయని ఆలపాటి చెప్పారు. రైతుల శ్రేయస్సే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఆయన తెలిపారు.గత వైసీపీ పాలనలో రైతులకు తీవ్ర నష్టం జరిగిందని ఆయన తెలిపారు. ప్రతి రైతును రాజకీయ పార్టీలకతీతంగా రక్షిస్తున్న ఘనత చంద్రబాబుకే దక్కుతుందన్నారు. మొదటిసారి రైతు సంఘాలను ఏర్పాటు చేసిన విషయం మరిచిపోరాదని ఆలపాటి రాజేంద్రప్రసాద్ చెప్పారు.గత ఐదేళ్ళుగా కాల్వల అభివృద్ధి జరగలేదన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే కాల్వల అభివృద్ధికి చర్యలు తీసుకున్నదని ఆయన పేర్కొన్నారు.అనంతరం కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్,ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్‌ల సమక్షంలో పిఎసిఎస్ ఛైర్మన్లు భీమవరపు చిన్నకోటిరెడ్డి,కొఠారి ఆంజనేయులు, అత్తోట,కొల్లిపర డైరెక్టర్‌లుగా దేశబోయిన శివగోపి, ఎద్దిశెట్టి వరప్రసాద్,భీమవరపు కిశోర్‌రెడ్డి,గుదిబండి పద్మజల చేత డివిజనల్ కోఆపరేటివ్ అధికారి రామారావు ప్రమాణం స్వీకారం చేయించారు.ఆయా కార్యక్రమాలలో జిడిసి ఛైర్మన్ మక్కెన మల్లికార్జునరావు, డిసిఎంఎస్ ఛైర్మన్ వడ్రాణం హరిబాబు,దుగ్గిరాల మార్కెట్ యార్డు మాజీ ఛైర్మన్ వంగా సాంబిరెడ్డి, నాయకులు కొండా శివారెడ్డి, బొమ్ము వెంకట్రామిరెడ్డి, కంచర్ల అమృతరాజు, ఆరిమండ వెంకటరెడ్డి, దాసరి నరసయ్య, బొల్లిముంత వెంకటేశ్వరరావు, భీమవరపు కమల, భీమవరపు సునీత, బొంతు చంద్రిక, కొండూరు బాబూరావు తదితరులు పాల్గొన్నారు.

## పల్నాడు జిల్లా పార్లమెంటరీ తెదేపా సెక్రటరీగా జానీబాషా



మాచర్ల, డిసెంబరు 25 ప్రభాతవార్త: పల్నాడు జిల్లా పార్లమెంటరీ సెక్రటరీగా పట్టణంలోని 26వ వార్డు మాజీ టీడీపీ కౌన్సిలర్ షేక్ జానీబాషా నియమితులయ్యారు. తనకు ఈ పదవి రావడానికి కృషి చేసిన మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. ప్రభుత్వ పార్టీ ప్రతిష్టను మరింత పెంచేలా కృషి చేస్తానన్నారు.

## జంట హత్యల కేసులో 'పిన్నెల్లి' సోదరులకు రిమాండ్ పొడిగింపు

### - జనవరి 7 వరకు రిమాండ్

మాచర్ల, డిసెంబరు 25 ప్రభాతవార్త: జంట హత్యల కేసులో వైసీపీ మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డికి ఆయన సోదరుడు పిన్నెల్లి వెంకటరామిరెడ్డికి మరో 14 రోజులపాటు రిమాండ్ పొడిగించారు. నెల్లూరు జిల్లా జైల్లో ఉన్న పిన్నెల్లి సోదరులను మాచర్ల జూనియర్ సివిల్ జడ్జి వర్చువల్‌గా విచారించారు. వీరి రిమాండ్‌ను జనవరి 7వ తేదీ వరకు పొడిగించారు. వివరాల్లోకి వెళితే... ఈ ఏడాది మే 24న పల్నాడు జిల్లా వెల్దుర్తి మండలం గుండ్లపాడుకు చెందిన అన్నదమ్ములు జవిశెట్టి వెంకటేశ్వర్లు, జవిశెట్టి కోటేశ్వరరావులు దారుణహత్యకు గురయ్యారు. అన్నదమ్ములు ప్రయాణిస్తున్న బైకును కారుతో ఢీకొట్టి, బండరాళ్లతో కొట్టి హత్య చేశారు. ఈ కేసులో పోలీసులు 9 మందిని నిందితులుగా చేర్చారు. వీరిలో పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ఎ6, పిన్నెల్లి వెంకటరామిరెడ్డి ఎ7గా పేర్కొన్నారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు పిన్నెల్లి సోదరులు లొంగిపోయిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం వీరు నెల్లూరు జిల్లా జైల్లో రిమాండ్ ఖైదీలుగా ఉన్నారు.

## రాజీలేని అభివృద్ధే ధ్యేయం!

### పట్టణంలో ఎంపీ లావు, ఎమ్మెల్యే 'జూలకంటి' సుడిగాలి పర్యటన

### రూ.17.05 కోట్లతో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం

మాచర్ల, డిసెంబరు 25, ప్రభాతవార్త: మాచర్ల నియోజకవర్గంలో రాజీలేని అభివృద్ధే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం దూసుకుపోతుందని నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, మాచర్ల



ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి అన్నారు. బుధవారం పట్టణంలోని జరిగిన పలు అభివృద్ధి కార్యక్రమాల్లో వారు ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. ముందుగా పట్టణంలోని పీడబ్ల్యూడీ కాలనీలో రూ.1.80 కోట్లతో నూతనంగా గిరిజన సంక్షేమ బాలికల వసతిగృహం నిర్మాణానికి శంకుస్థాపన చేసి, రూ.7.45 కోట్లతో పట్టణంలోని పలు అభివృద్ధి కార్యక్రమాలకు పైలాన్‌ను ప్రారంబించారు. అనంతరం స్థానిక టిడ్కో ఇల్ల సముదాయం వద్ద రూ.2.80 కోట్లతో నూతనంగా నిర్మిస్తున్న విద్యుత్తు సబ్ స్టేషన్‌కు భూమిపూజ చేసి శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. అనంతరం కొత్తపల్లి జంక్షన్‌లో రూ.5 కోట్లతో కొత్తపల్లి – విజయపురిసౌత్ ప్రధాన రహదారి నిర్మాణ పనులకు శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


## రుణగ్రహీతలకు సహకరించాలి: ఎంపీ, ఎమ్మెల్యే

మాచర్ల, డిసెంబరు 25 ప్రభాతవార్త: బ్యాంకర్లు రుణ గ్రహీతలకు సహకరించాలని ఎంపీ లావు శ్రీకృష్ణ దేవరాయలు, ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి అన్నారు. బుధవారం స్థానిక మానుకొండ కల్యాణ మండపంలో స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించిన రుణ వితరణ కార్యక్రమంలో




ముఖ్యఅతిథులుగా పాల్గొని మాట్లాడారు. అనంతరం లబ్ధిదారులకు మంజూరైన రూ.101 కోట్లు విలువ చేసే నగదు చెక్కులను వారి చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు అధికారులు, కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వరిగడ్డి వాము దహనం



గురజాల, డిసెంబరు 25 ప్రభాతవార్త : గురజాల పట్టణంలోని రెడ్డి బండ సెంటర్లో గురువారం వరిగడ్డి వాము దగ్ధమైంది. పట్టణానికి చెందిన మునగాల కోటేశ్వరరావు అనే రైతు సుమారు ఆరున్నర ఎకరాల్లో 320 గరిగడ్డి కట్టలు అగ్నికి ఆహుతయ్యాయి. స్థానికులు మంటలు ఆర్పే ప్రయత్నం చేసినప్పటికీ ఫలించలేదు. దీంతో వరిగడ్డి వాము పూర్తిగా దగ్ధమైంది.

## పేదలకు చీరలు పంపిణీ

గురజాల, డిసెంబరు 25 ప్రభాతవార్త : పట్టణంలోని తెలుగు బాప్తిస్ట్ చర్చిలో గురువారం నిరుపేదలకు కూటమి నేతలు చీరలను పంపిణీ చేశారు. క్రిస్మస్ పండుగ సందర్భంగా గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు సూచనలు మేరకు కూటమి నేతలు ఈ సేవా కార్యక్రమం నిర్వహించారు.



## క్రిస్మస్ వేడుకల్లో నూతన వస్త్రాల పంపిణీ

నరసరావుపేట, డిసెంబర్ 25 ప్రభాతవార్త: : స్థానిక క్రిస్టియన్ పాలెం వైసీపీ నాయకుల ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలను గురువారం నిర్వహించారు. క్రిస్మస్ పండుగ వేడుకల్లో పల్నాడు జిల్లా వైసీపీ ప్రెసిడెంట్ డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. వేడుకలు భాగంగా క్రిస్టియన్ సోదరులకు నూతన వస్త్రాలను బహుకరణ చేశారు. కేక్ కట్ చేసి నూతన సంవత్సర మరియు క్రిస్మస్ శుభాకాంక్షలు



తెలిపారు. కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ క్రీస్తు చూపిన మార్గం ప్రతి ఒక్కరికి ఆదర్శమన్నారు. సహనంతో, ప్రేమ క్షమాగుణంతో సమాజంలో ముందుకు సాగాలన్నారు. ఎంత తేడా ఉంది ఇద్దరికీ భగవంతుని ఆశీస్సులు ప్రతి కుటుంబానికి అందాలన్నారు. క్రిస్మస్ పర్వదినం సుఖసంతోషాలను ప్రతి కుటుంబానికి అందించాలన్నారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన క్రిస్మస్ ప్రేమ విందులో డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి తో పాటు పార్టీ నాయకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

# పల్నాడు జిల్లా వార్త



## క్రిస్మస్ పండుగ ప్రేమ-శాంతి-ఐక్యతకు ప్రతీక : శిఖా శాంసన్

క్రోసూరు, డిసెంబర్ 25, ప్రభాతవార్త: క్రిస్మస్ పండుగ ప్రేమ, శాంతి, ఐక్యతకు ప్రతీకగా నిలుస్తుందని రాక్ సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు శిఖా శాంసన్ అన్నారు. లోకరక్షకుడైన ఏసుక్రీస్తు జన్మించిన పవిత్ర దినంగా క్రిస్మస్ ప్రపంచమంతటా ప్రత్యేకంగా జరుపుకుంటారని చెప్పారు.క్రిస్మస్ పర్వదినం సందర్భంగా పల్నాడు జిల్లా సత్తెనపల్లి పట్టణంలోని నిరాశ్రయులు, దివ్యాంగులకు గురువారం దుప్పట్లు పంపిణీ, అలాగే వితంతువులకు చీరల పంపిణీ చేశారు. ప్రపంచానికి శాంతి, ప్రేమ, కరుణ పంచడమే క్రీస్తు బోధనల సారాంశమని ఆయన గుర్తుచేశారు. అన్ని మతాల పండుగలను సమానంగా గౌరవిస్తూ, ఐక్యతతో ముందుకు సాగాల్సిన అవసరం ఉందని చెప్పారు. ప్రజలందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రాక్ సేవా సంస్థ కార్యకర్తలు సాల్మన్, రమేష్, మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

## పట్టణ పరిసర ప్రాంతాల్లో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

నరసరావుపేట,డిసెంబర్ 25 ప్రభాతవార్త :: పట్టణ పరిసర ప్రాంతాల్లో క్రిస్మస్ పర్వదిన వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. పెద్ద సంఖ్యలో విశ్వాసులు ఆయా ప్రార్థనలో పాల్గొన్నారు. టౌన్ చర్చి తోపాటు, గుంటూరు రోడ్ లోని ట్రిప్లు చర్చి, ప్రకాష్ నగర్ లోని కన్యాల ఆసుపత్రి కాంపౌండ్ లో ఉన్న సెయింట్ ఫ్రాన్సిస్ చర్చి, షాలినగర్, బాపనయ్య నగరు, చిలకలూరిపేట రోడ్డు, సత్తెనపల్లి రోడ్డు, పెద్ద చెరువు,క్రిస్టియన్ పాలెం, బాలయ్య నగర్ ప్రాంతాల్లో ఉన్నటువంటి ప్రార్థన మందిరాలలో క్రీస్తును కీర్తిస్తూ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి నాగోతు సౌరయ్య ప్రత్యేక ప్రార్థనలో పాల్గొన్నారు. మత పెద్దలు సుందర బాబు, వైయల్ మర్రెడ్డి తదితరులను ఘనంగా సత్కరించారు. వారి సేవలను కొనియాడారు. ఏసుక్రీస్తు బోధించిన ప్రేమ, శాంతి, కరుణా మార్గాలను విస్తృతంగా ప్రజలకు అందిస్తున్న వారి సేవలు విశేషమైన అని తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా అత్యధిక దేశాలలో క్రిస్మస్ పర్వదినాన్ని



జరుపుకుంటారని పేర్కొన్నారు. క్రీస్తును విశ్వసించి ఆయన మార్గంలో నడవడం జీవితంలో ప్రతి ఒక్కరికి అద్భుతమైన మార్గాన్ని, సంతోషాన్ని, సంతృప్తిని అందిస్తాయని తెలియజేశారు. ప్రతి ఒక్కరికి క్రిస్మస్ పర్వదిన శుభాకాంక్షలు తెలియజేసి పాల్గొన్న మత పెద్దలకు పురస్కారాలను తెలుగు దేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి నాగోతు సౌరయ్య అందజేశారు.

## లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ


నరసరావుపేట, డిసెంబర్ 25, ప్రభాతవార్త ::నరసరావుపేట నియోజకవర్గ టీడీపి కార్యాలయంలో గురువారం సాయంత్రం ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. 23 మంది లబ్ధిదారులకు రూ.12,60,000 సీఎంఆర్ఎఫ్ చెక్కులను శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోని వచ్చిన 18నెలల కాలంలో సుమారు 7 కోట్ల రూపాయల వరకు



సీఎంఆర్ఎఫ్ చెక్కులు ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఆరోగ్య సమస్యలతో ఎవరు ఆర్థిక చిక్కుల్లో ఉండి జీవితాన్ని చీకట్లో గడపాల్సిన అవసరం లేకుండా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆ కుటుంబాలను ఆదుకుంటున్నారని తెలిపారు. కూటమి ప్రభుత్వం అందిస్తున్న ఇటువంటి కార్యక్రమాలతో లబ్ధిదారులు త్వరగా కోలుకొని పూర్తి ఆరోగ్యంతో ముందుకు సాగాలన్నారు. పేద కుటుంబాలను ఆదుకుంటున్న మంచి ప్రభుత్వానికి అండగా ఉండాలని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు పిలుపునిచ్చారు.కార్యక్రమంలో వారి వెంట మాజీ మున్సిపల్ చైర్మన్ సుబ్బరాయ గుప్తా, కుటమి నాయకులు పాల్గొన్నారు.

## అట్టహాసంగా ఎడ్ల బలప్రదర్శన ప్రారంభం

నరసరావుపేట, డిసెంబర్ 25. ప్రభాతవార్త :: స్థానిక సత్తెనపల్లి రోడ్డులోని జిల్లా స్టేడియంలో నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు ఆధ్వర్యంలో గురువారం ఒంగోలు జాతి ఎడ్ల బలప్రదర్శన పోటీలు ప్రారంభమయ్యాయి. కార్యక్రమానికి సీనియర్ పార్టీ నాయకులు కొల్లి బ్రహ్మయ్య అధ్యక్షత వహించారు.ఈ పోటీలను సత్తెనపల్లి శాసనసభ్యులు కన్నా లక్ష్మీ ్మనారాయణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అరవిందబాబు మాట్లాడుతూ మన జాతి సంపదను, సంస్కృతిని కాపాడుకోవడంలో ఇలాంటి పోటీలు ఎంతో కీలకమని వారు



పేర్కొన్నారు. నరసరావుపేట అభివృద్ధితో పాటు రైతుకు సేవ చేసుకునే భాగ్యంగా రైతులు సంతోషంగా ఆనందంగా ఉండాలని కోరుతూ ఈ బృహత్రా కార్యక్రమాన్ని ఐదు రోజుల నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఎమ్మెల్యే కన్నా లక్ష్మీ ్మనారాయణ మాట్లాడుతూ మన దేశ సంస్కృతిలో భాగమైన, పశుసంపదను పెంచి పోషించుకోవడం కోసం ఎడ్ల పోటీల కార్యక్రమాలు




నిర్వహించటం సంతోషంగా ఉందన్నారు. అఖిల భారత ఎద్దుల పందాల బల ప్రదర్శన నిర్వహించిన డాక్టర్ అరవింద్ బాబుకి కృతజ్ఞతలు తెలిపారు.ప్రజలందరూ పెద్ద ఎత్తున తరలివచ్చి పోటీలను వీక్షి ంచాలని కోరారు. రెండు తెలుగు రాష్ట్రాల నలుమూలల నుండి తరలివచ్చిన మేలురకపు ఒంగోలు గిత్తల విన్యాసాలు ప్రేక్షకులు వీక్షించారు. ఈ కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ కడియాల వెంకటేశ్వరరావు, డాక్టర్ కడియాల లలిత్ లు పాల్గొని ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ ను ఘనంగా సత్కరించారు.,కొల్లి బ్రహ్మయ్య, వేములపల్లి నర్సయ్య, నాగసరపు సుబ్బరాయ గుప్తా, బిజెపి, జనసేన నాయకులు, స్థానిక ప్రజలు, రైతులు పాల్గొన్నారు.

## నరసరావుపేటలో దుర్ఘటనలపై విచారణ జరిపించాలి: డాక్టర్ గోపిరెడ్డి

నరసరావుపేట, డిసెంబర్ 25 ప్రభాతవార్త :: నియోజకవర్గంలో జరుగుతున్న దుర్ఘటనలపై తక్షణమే జిల్లా కలెక్టర్, ఎస్పీ స్పందించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని జిల్లా వైఎస్ఆర్సిపి వర్కింగ్ ప్రెసిడెంట్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. గురువారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కోటప్పకొండ దేవాలయంలో నాసరయ్య మృతికి దేవాలయ సూపరిండెంట్ మరియు ఈఓ లేనన్నారు. నాసరయ్యను గత కొంతకాలంగా దేవాలయ సూపరిండెంట్ తీవ్రంగా వేధింపులకు గురి చేస్తున్నాడన్నా రు. వేధింపుల వలనే నాసరయ్య గుండెపోటుతో మరణించడం జరిగిందని




ఆరోపించారు.దేవస్థానంలో అనేక అవకతవకలు జరుగుతున్నాయని తెలిపారు. దేవస్థానం లో పారిశుద్ధ నిర్వహణ పూర్తిగా లోపించిందని ఆరోపించారు. ఆడిట్ డిపార్ట్మెంట్ ను మేనేజ్ చేసి ఎటువంటి పనులు నిర్వహించకుండానే బిల్లులు మార్చుకోవటం జరుగుతుందని ఆరోపించారు. దేవాలయానికి రూ. 2 కోట్ల రూపాయలు ఆదాయం వస్తున్న జీతాలకు డబ్బులు లేవని దేవాలయానికి సంబంధించిన ఫిక్స్ డిపాజిట్ లను మార్చి జీతాలు చెల్లిస్తున్నారని ఇంతవరకు ఎప్పుడూ ఈ విధంగా జరగలేదని తెలియజేశారు. శివరాత్రి ఫిబ్రవరి 10వ తారీఖున రానున్నదని అయినప్పటికీ ఇప్పటివరకు ఒక అభివృద్ధి కార్యక్రమం కూడా ప్రారంభించలేదన్నా రు.గత ప్రభుత్వంలో మేము కట్టిన విగ్రహాలకు రంగులు వేయటం మినహా ఏ ఒక్క పని చేయలేదని, కోటప్పకొండ దేవాలయానికి రెండు కోట్ల రూపాయలు ఆదాయం వస్తున్న ఈ డబ్బులు అన్ని ఏం చేస్తున్నారో అర్థం కావట్లేదని తెలిపారు.ఫిక్స్ డిపాజిట్లు సైతం మార్చుకొని జీతాలు చెల్లించే పరిస్థితి ఎందుకో వచ్చిందో చెప్పాలన్నారు. గుంటూరులో సస్పెండ్ అయిన అధికారి దీపా మరియు ప్రణతిలు ఇక్కడకు వచ్చిన తర్వాతనే ఫేక్ ద్వాక్రా గ్రూపుల సృష్టి జరిగిందని, మా ప్రభుత్వ హయాంలో ఈ అధికారులు లేరని వివరించారు. నరసరావుపేటలో మరో కుంభకోణం కొన్ని వందల కార్లు దొంగతనం జరిగాయని ఈ కేసులో అనేకమంది ప్రమేయం ఉందని, ఇక్కడి ప్రజాప్రతినిధి పిఏలు ,ముఖ్య అనుచరులు కూడా ఇందులో ఉన్నారని విమర్శించారు.ఒక పక్క ప్రభుత్వాసుపత్రిలో మరణాలు, ఇంకొకపక్క కోటప్పకొండ దేవాలయంలో అవకతవకలు ,మరొక పక్క మెప్మా శాఖలో కుంభకోణాలు...వరుసగా జరుగుతున్న కుంభకోణాలతో పట్టణ ప్రజలు భయాందోళనలో ఉన్నారని పేర్కొన్నారు. అధికారులు స్పందించి వీటన్నిటిని పై చర్యలు తీసుకోవాలని డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి డిమాండ్ చేశారు.

## ఘనంగా మాగులూరి ఫౌండేషన్ నిర్వాహకుడు కిరణ్ జన్మదిన వేడుకలు

పెదకూరపాడు, డిసెంబర్ 25, ప్రభాతవార్త: హుస్సేన్ నగరం గ్రామానికి చెందిన మాగులూరి ఫౌండేషన్ నిర్వాహకులు కుంచనపల్లి కిరణ్ జన్మదిన వేడుకలు గురువారం రాత్రి పెదకూరపాడు పంచాయతీరాజ్ గెస్ట్ హౌస్ లో మాగులూరి ఫౌండేషన్, పెదకూరపాడు మండల తెలుగుదేశం పార్టీ, యువగళం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు... ఈ సందర్భంగా అభిమానుల సమక్షంలో కిరణ్ కేకును కోసి తన 40వ జన్మదిన వేడుకలను జరుపుకున్నారు... మాగులూరి ఫౌండేషన్



వ్యవస్థాపకులు మాగులూరి భాను ప్రకాష్ కు చేదోడు వాదోడుగా నిలుస్తూ కరోనా కష్ట కాలంలో సైతం విరివిగా సేవా కార్యక్రమాల్లో పాల్గొన్న కిరణ్ ను ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు ఎటుకూరి బ్రహ్మయ్య అభినందించారు... భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. కార్యక్రమంలో మాగులూరి ఫౌండేషన్ నిర్వాహకులు మాగులూరి కృష్ణారావు, మాజీ ఎంపీపీలు బెల్లంకొండ రామ్ గోపాల్ రావు, పల్నాడు జిల్లా రైతు నాయకులు భాష్యం ఆంజనేయులు, నేతలు మద్దినేని సత్యం, దిలీపు, కొండవీటి ప్రసాద్, మలాట్ రఫీ, నరసరావుపేట పార్లమెంటు ఉపాధ్యక్షురాలు ముంతాజ్, మండల తెలుగు మహిళా అధ్యక్షురాలు సరిపూడి కృష్ణకుమారి, యువగలం ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొని పాల్గొని కిరణ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు...



క్రిస్మస్ పండుగ సందర్భంగా నిరాశ్రయులు, దివ్యాంగులకు దుప్పట్లు పంపిణీ చేస్తున్న శిఖాశాంసన్ (క్రోసూరు-ప్రభాతవార్త)

## లోపాలు గుర్తించడంలో విఫలమైన సామాజిక తనిఖీ

పెదకూరపాడు, డిసెంబర్ 25, ప్రభాతవార్త: మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా 202425 ఆర్థిక సంవత్సరంలో సుమారు 11 కోట్ల విలువైన పనులు చేపట్టారు. 1450 వరకు ఐడీల్లో పనులు చేసి పది కూలీలకు వేతనాల ద్వారా 8.35 కోట్లు చెల్లించారు. సామాజిక తనిఖీ ద్వారా ఉపాధి హామీ పథకంలో పారదర్శకత పెంపొందించవలసింది పోయి పనికి అధికారులతో లాలూచీపడి మొక్కుబడి గా సాగిందని స్థానిక ప్రజలు తెలిపారు. సామాజిక తనిఖీ ప్రజావేదిక ఎవరికి



తెలియకుండానే విచ్చేసిన పీడీతో కలుపుకొని మామ" అనిపించారు. సరైన పర్యవేక్షణ కొరవడి లోపాలను గుర్తించడంలో సామాజిక తనిఖీ సిబ్బంది నిరక్ష ్యం వహించారని, ప్రజలన్నారు. అరా కొరగా తనిఖీలు నిర్వహించి కొద్దిపాటి లోపాలనే చూపించి సరి చేశారు. గుట్టు చప్పుడు కాకుండా సాయంకాలం నుంచి రాత్రి వరకు సామాజిక తనకి అభివృద్ధి కార్యాలయం వద్ద నిర్వహించారు. గ్రామంలో డప్పు కొట్టించాలి సామాజిక తనిఖీ గురించి కలపాల్సి ఉండగా అలాంటివి మచ్చుకైనా కనబడకుండా ఫీల్డ్ అసిస్టెంట్లు తనిఖీ అధికారులు ఏపీవోలు కుమ్మక్కై మొక్కుబడి తంతుగా సాగించారు.

## పల్నాడు జిల్లా టిడిపి ఉపాధ్యక్షురాలిగా రమాదేవి



చిలకలూరిపేట, డిసెంబర్ 25, ప్రభాతవార్త: పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ జిల్లా ఉపాధ్యక్షురాలిగా చిలకలూరిపేటకు చెందిన సీనియర్ నాయకురాలు అమర రమాదేవి నియమితులయ్యారు. ఈ పదవి రావడానికి సహకరించిన చిలకలూరిపేట నియోజకవర్గ ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావుకు అమరా రమాదేవి కృతజ్ఞతలు తెలియజేశారు.

## సైదమ్మకు 'మర్రి' ఘననివాళి

నాదెండ్ల, డిసెంబర్ 25, ప్రభాతవార్త: నాదెండ్ల మండలం సాతులూరు గ్రామ వాస్తవ్యులు బాలభారతి స్కూల్ డైరెక్టర్ జంపాని లక్ష్మీనారాయణ (బుజ్జి) అత్తయ్య వజ్జ సైదమ్మ స్వర్గస్తులైనారు.



గురువారం పెద్దకర్మ సందర్భంగా ఆమె చిత్రపటానికి నివాళులు అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని సంతాపాన్ని తెలియజేసిన శాసనమండలి సభ్యులు మర్రి రాజశేఖర్. ఈనివాళి కార్యక్రమములో వారివెంట నర్రా శ్రీనివాసరావు (బుజ్జి), నార్నె సాంబశివరావు, వేజండ్ల శివ కోటేశ్వరరావు, వేజెండ్ల శ్రీనివాసరావు, నార్నె శరభయ్య, నాదెండ్ల మనోజ్ కుమార్, గొట్టిపాటి శ్రీనివాసరావు (పెదకాపు) తదితరులున్నారు.



చర్చి లో క్రిస్మస్ సందర్భంగా వేడుకలలో పాల్గొన్న శాసనమండలి సభ్యుడు మర్రి రాజశేఖర్ (చిలకలూరిపేట-ప్రభాతవార్త)

## వాజ్‌పేయ్ విగ్రహావిష్కరణలో పాల్గొన్న పేట భాజపా నేతలు

చిలకలూరిపేట, డిసెంబర్ 25, ప్రభాతవార్త: మాజీ భారత ప్రధాని భారతరత్న అటల్ బిహారి వాజ్‌పేయి శత జయంతి, సుపరిపాలన, దినోత్సవం సందర్భంగా గురువారం అమరావతిలో జరిగిన వాజ్‌పేయి కాంస్య విగ్రహ ఆవిష్కరణ, శృతి వనం, కార్యక్రమంలో పాల్గొన్న చిలకలూరిపేట



అసెంబ్లీ కన్వీనర్ తాటిపర్తి జయరామిరెడ్డి, ఉమ్మడి గుంటూరు జిల్లా మాజీ అధ్యక్షులు పోట్రు పూర్ణచంద్రరావు, పల్నాడు జిల్లా ఓబీసీ మోర్చా జనరల్ సెక్రెటరీ ఆదిమూలం గురుస్వామి, జిల్లా మాజీ కార్యదర్శి కస్తూరి వెంకటేశ్వర్లు, పట్టణ మాజీ అధ్యక్షులు పోతూరి బ్రహ్మానందం, నాదెండ్ల మండల మాజీ అధ్యక్షులు ఆల శివకోటి రెడ్డి, సీనియర్ నాయకులు ఉప్పాల భాస్కర రావు, శివ, తదితర జిల్లా నాయకులు, మండల నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా వాజ్‌పేయ్ జయంతి

చిలకలూరిపేట, డిసెంబర్ 25, ప్రభాతవార్త: చిలకలూరిపేట లో ఏర్పాటు చేసిన అటల్ బిహారి వాజ్‌పేయి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా జయంతి కార్యక్రమం నిర్వహించడం జరిగింది తదుపరి అమరావతి లో జరుగుచున్న అటల్ విగ్రహావిష్కరణకు చిలకలూరిపేట నుండి సుమారు 400 మంది కార్యకర్తలు నాయకులు వివిధ



వాహనాల్లో బయలుదేరు వెళ్లడం జరిగిందిఈ కార్యక్రమం లో ఓబీసీ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులుఅన్నం శ్రీనివాసరావు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పరాకుశం శ్రీనివాసరావు పల్నాడు జిల్లా ఉపాధ్యక్షులు మల్లెల శివ నాగేశ్వరరావు జిల్లా కార్యదర్శి గట్ట హేమకుమార్ కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు నెల్లూరి ఈశ్వర్ రంజిత్ జిల్లా కార్యవర్గ సభ్యులు వరికూటి నాగేశ్వరావు యూవ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పులుగుజ్జు మహేష్, పట్టణ అధ్యక్షులు కోట పవన్ కుమార్ గాంధీ, పట్టణ ప్రధాన కార్యదర్శి సింగరేసు పోలయ్య, పట్టణ ప్రధాన కార్యదర్శి కుప్పం కళ్యాణ్, పట్టణ యువమోర్చా అధ్యక్షులు తెల్లబాటి మనోహర్, పట్టణ ఉపాధ్యక్షులు కోట చంద్ర నాయుడు, పట్టణ ఉపాధ్యక్షులు వెంకటేశ్వర్లు, పట్టణ కార్యదర్శి కోమటి వాసు, యూవ మోర్చా నాయకులు మండడి ఫణి, సోషల్ మీడియా జిల్లా ఇంచార్జి వంకాయలపాటి వంశీ, మీడియా ఇంచార్జి రావికింది రామకృష్ణ, మైనారిటీ మోర్చా అధ్యక్షులు షేక్ మహబూబ్ సుభాని తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## మురికిపూడి ప్రసాద్‌కు రాష్ట్రస్థాయి బెస్ట్ కన్స్యూమర్ యాక్టివిస్ట్ అవార్డుప్రదానం

చిలకలూరిపేట, డిసెంబర్ 25, ప్రభాతవార్త: చిలకలూరిపేట పట్టణానికి చెందిన బాపూజీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మరియు పల్నాడు జిల్లా వినియోగదారుల సంఘం అధ్యక్షుడు మురికిపూడి ప్రసాద్ కు



రాష్ట్రస్థాయి బెస్ట్ కన్స్యూమర్ ఆక్టివిస్ట్ అవార్డ్ దక్కింది. గత ఐదు సంవత్సరాలుగా వినియోగదారులను చైతన్య పరుస్తూ అనేక అవగాహన కార్యక్రమాలు ఆయన చేపట్టారు. గత సంవత్సరం అప్పటి జాయింట్ కలెక్టర్ సూరజ్ గనోరే చేతుల మీదుగా జిల్లాస్థాయి బెస్ట్ కన్స్యూమర్ యాక్టివిస్ట్ అవార్డును పొందారు. బుధవారం రాత్రి విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో జరిగిన జాతీయ వినియోగదారుల దినోత్సవం కార్యక్రమంలో రాష్ట్ర ఆహార సంస్థ వైస్ చైర్మన్ ఎంపీ ఎస్ ఢిల్లీ రావు, రాష్ట్ర వినియోగదారుల వ్యవహారాల శాఖ సంచాలకులు జి గోవిందరావు, ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశ, లీగల్ మెట్రాలజీ జాయింట్ కంట్రోలర్ కృష్ణ చైతన్య చేతుల మీదుగా ఆయన ఈ అవార్డును అందుకున్నారు ఈ సందర్భంగా ఆయనను పలువురు పట్టణ ప్రముఖులు, పల్నాడు జిల్లా వినియోగదారుల ఐక్యవేదిక నాయకులు అభినందించారు.

## బాలయేసు పుణ్యక్షేత్రంలో ఘనంగా క్రిస్మస్ వేడుక

నాదెండ్ల, డిసెంబర్ 25, ప్రభాతవార్త: నాదెండ్ల మండలం కనపర్రు బావి కూడలిలోని బాలయేసు పుణ్య క్షేత్రం లో క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆలయ వ్యవస్థాపక గురువు ఫాదర్ నరిశెట్టి ఆల్ఫోన్స్ రాజు, విచారణ గురువు ఫాదర్ దాసరి జోజియ్య క్రీస్తు జయంతి వేడుకలను పురస్కరించుకుని బైబిల్ సందేశమిచ్చారు. వేలాది మంది భక్తులు బాలయేసును దర్శించుకుని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. మొక్కులు చెల్లించుకుని, కానుకలు సమర్పించారు. భక్తులకు అన్నదానం చేశారు.



## వ్యక్తిగత రుణాలపై అవగాహన



చిలకలూరిపేట, డిసెంబర్ 25, ప్రభాతవార్త: ఆంధ్ర ప్రదేశ్ భారతీయ జనతా పార్టీ పల్నాడు జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షుడు పల్లపు శివయ్య. ఆధ్వర్యంలో మధ్యనగర్ వడ్డెర కాలనీ ఆంజనేయస్వామి టెంపుల్ దగ్గర యూనియన్ బ్యాంక్ ముద్ర లోన్ గురించి పర్సనల్ లోన్ వ్యాపార బిజినెస్ లోన్ల ముఖ్యఅతిథిగా ఆంధ్రప్రదేశ్ వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్ మల్లెం అంజమ్మ గారు. యూనియన్ బ్యాంక్ జోనల్ ఇంచార్జ్ . వల్లఊరు శ్రీనివాసరావు యూనియన్ బ్యాంక్ మేనేజర్. చంద్రశేఖర్ యూనియన్ బ్యాంకు చిలకలూరిపేట పసుమర్తి బ్యాంక్ మేనేజర్, టిడిపి చీరాల టౌన్ బీసీ సెల్ ప్రెసిడెంట్ వల్లెపు వేణుబాబు బీజేపీ పట్నం ఉపాధ్యక్షులు చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారికి 'ప్రత్తిపాటి' ఆశీర్వాదాలు



చిలకలూరిపేట, డిసెంబర్ 25, ప్రభాతవార్త: ప్రముఖ వ్యాపారస్తులు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు తెలప్రోలు వీరయ్య చౌదరి సోదరుడు తెలప్రోలు భాస్కరరావు మనుమరాలి నూతన వస్త్ర బహూకరణ వేడుక పట్టణంలో నన్నపనేని చౌదరయ్య కన్వెన్షన్‌లో ఘనంగా నిర్వహించారు. శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావుతదితరులు పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు.

# పల్నాడు జిల్లా వార్త







నరసరావుపేటలోని కోడెల శివప్రసాద్ క్రీడా ప్రాంగణంలో అఖిలభారత ఒంగోలు జాతి ఎడ్లబల ప్రదర్శనను ప్రారంభించి.బహుమతుల ప్రదానం చేసిన సత్తెనపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు. కన్నా లక్ష్మీనారాయణ నరసరావుపేట శాసన సభ్యులు చదలవాడ అరవింద్ బాబు తదితరులు (సత్తెనపల్లి-ప్రభాతవార్త

## క్రీస్తు బోధనలు సమాజ నిర్మాణానికి, సన్మార్గానికి ఆదర్శం : ప్రత్తిపాటి

చిలకలూరిపేట, డిసెంబర్ 25, ప్రభాతవార్త: ప్రేమ, క్షమ, ఆనందం, దాతృత్వం నిండిన క్రీస్తు బోధనలు సమాజ నిర్మాణానికి, మానవాళి సన్మార్గానికి గొప్ప ఆదర్శాలని, ప్రభువు త్యాగాలను స్మరిస్తూ ఆయన చూపిన మార్గాన్ని అనుసరించడమే ఆ పరిశుద్ధాత్మునికి ఇచ్చే ఉన్నతమైన కానుకని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. క్రిస్మస్ పండుగను పురస్కరించుకొని పట్టణంలోని తూర్పుమాలపల్లెలోని లూథరన్ చర్చిలో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో ప్రత్తిపాటి పాల్గొన్నారు. ముందుగా కేక్ కట్ చేసి చిన్నారులకు తినిపించిన ఆయన పాస్టర్ల ఆశీర్వాదం తీసుకొని, పిల్లలు ప్రదర్శించిన క్రీస్తుజననం ఘట్టాలను తిలకించి, వారిని అభినందించారు. అనంతరం క్రైస్తవ సమాజాన్ని ఉద్దేశించి మాట్లాడారు.. చంద్రబాబు.. టీడీపీ హయాంలోనే క్రైస్తవులకు నిజమైన మేలు మేరీమాత తనయునిగా ఏసుప్రభువు జన్మించిన సుదినం ప్రపంచానికే గొప్ప పండుగగా మారిందని, క్రైస్తవం మతం కాదని, పరోపకారాన్ని కాంక్షించే సన్మార్గమని ప్రత్తిపాటి తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, టీడీపీ ప్రభుత్వాల హయాంలోనే క్రైస్తవులకు నిజమైన మేలు జరిగిందన్నారు. పాస్టర్లకు గౌరవ వేతనం అందించడం, జెరూసలేం యాత్రకు ప్రభుత్వం తరుపున ఆర్థికసాయం, చర్చిల నిర్మాణానికి నిధుల కేటాయింపు, క్రైస్తవ కార్పొరేషన్ కు బడ్జెట్లో నిధుల కేటాయించడం వంటి నిర్ణయాలతో ముఖ్యమంత్రి చంద్రబాబు మైనారిటీలైన క్రైస్తవుల అభ్యున్నతికి ఎనలేని కృషి చేశారని ప్రత్తిపాటి పేర్కొన్నారు. గతంలో సెమీ క్రిస్మస్ వేడుకల్నికూడా ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహించిన ఘనత టీడీపీ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. ప్రభుత్వపరంగానే కాకుండా, పార్టీ పదవుల్లోనూ క్రైస్తవులకు టీడీపీ అధినాయకత్వం సముచిత ప్రాధాన్యత ఇచ్చి ప్రోత్సహిస్తోందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, పట్టణ అధ్యక్షులు పఠాన్ సమాధ్ ఖాన్, ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పిల్లి కోటేశ్వరరావు, టీడీపీ నాయకులు మురకొండ మల్లిబాబు, పిల్లి లెనిన్, గెరా రాము, వడ్డీని ఏకోశవ, గట్టుపల్లి మాణిక్యారావు, దార్ల సుబ్బారావు, కప్పుల రాంబాబు, మైలా గణేష్, గొట్టిపాటి బాబు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## భట్రాజు కుల కార్పొరేషన్‌కు నిధులు మంజూరుచేసి సహకరించాలని సిఎంకు వినతి

సత్తెనపల్లి, డిసెంబర్ 25, ప్రభాతవార్త: ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు సీఎం క్యాంపు కార్యాలయం మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది కింద ఉన్న మూడు అంశాలను



చర్చించడం జరిగింది. అందుకు సిఎం సానుకూలంగా స్పందించారు. .భట్రాజు కులం లో పేద మధ్యతరగతి కుటుంబాలు ఎక్కువ వున్నాయని, గత టీడీపీ ప్రభుత్వ హయాంలో వచ్చిన ఫండ్స్ తప్ప వైసీపీ ప్రభుత్వం టైం లో ఈ కార్పొరేషన్ కి ఒక్క రూపాయి కూడా నిధులు విడుదల చేయలేదని తెలిపారు. మా కుల కార్పొరేషన్ 50 కోట్లు నిధులు విడుదల చేసి కుల బలోపేతానికి సహకరించాల్సిందిగా కోరటం జరిగిందన్నారు. రాజధాని అమరావతి లో భట్రాజు భవన్ నిర్మాణం కోసం స్థలం కేటాయించాల్సిందిగా కోరారు. అదేవిధంగా శ్రీశైలం లో అన్ని కులాలకు సత్రాలు వున్నాయని, భట్రాజు కుల సత్రం నిర్మాణం గత ప్రభుత్వ హయాంలో ప్రభుత్వం స్థల కేటాయింపు కోసం మా కులం తరుపున 50 లక్షల రూపాయలు ప్రభుత్వానికి డిపాజిట్ చేయడం జరిగిందని, అ ప్రభుత్వం మాకు ఎటువంటి సహాయం చేయలేదు దయచేసి త్వరితగతిన స్థల కేటాయింపు చేయాలని కోరారు.

## సీయోను లూథరన్ చర్చిలో క్రిస్మస్ ప్రార్థనలు



సత్తెనపల్లి, డిసెంబర్ 25, ప్రభాతవార్త: క్రిస్మస్ పండుగ సందర్భంగా గురువారం ఉదయం పల్నాడు జిల్లా సత్తెనపల్లి సీయోను లూథరన్ చర్చి లో ప్రత్యేక ఆరాధన జరిగింది. లోక్ జనశక్తి పార్టీ (రామ్ విలాస్) పల్నాడు జిల్లా అధ్యక్షుడు, న్యాయవాది జొన్నలగడ్డ విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. పాస్టర్లు పి.స్వరూప్ కుమార్, జి.దయానందంలు ప్రత్యేక ప్రార్థన చేశారు.

## శ్రీవారి నిజపాద దర్శనంతో పులకించిన భక్తకోటి

సత్తెనపల్లి, డిసెంబర్ 25, ప్రభాతవార్త: సత్తెనపల్లి పట్టణంలో రైల్వే స్టేషన్ రోడ్డు లో శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవాలయంలో గురువారం ధనుర్మాస పూజల్లో భాగంగా బహ్మ కడిగిన పాదం కార్యక్రమం జరిపారు. గురువారం కావున శ్రీవారిని నిజపాద దర్శనంతో శ్రీవారు దర్శనం ఇచ్చారు . ఈ దర్శనం వలన భక్తులకు భోగభాగ్యాలు మనోధైర్యం మరియు శ్రీ లక్ష్మీదేవి అనుగ్రహం లభిస్తుందని ప్రతీక.



## భక్తులకు కనువిందు చేసిన వేంకటేశ్వరుని నిజరూపం దర్శనం



సత్తెనపల్లి, డిసెంబర్ 25, ప్రభాతవార్త: తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి నిజ రూపం దర్శనంగా వడ్డవల్లి శ్రీవారుసత్తెనపల్లి పట్టణంలో గురువారం ధనుర్మాసం సందర్భంగా శ్రీరామలయం శ్రీ వేంకటేశ్వరస్వామి దేవాలయంలో తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి నిజ రూపంగా అలంకరణ చేశారు. స్వామివారిని దర్శనం చేసుకోవటానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తిలకించారు... ఈ కార్యక్రమంలో ఆలయం కమిటీ మహిళలు ఆదిక సంఖ్యలో పాల్గొన్నారు

## 'కన్నా'ను కలిసిన షేక్ జాన్‌సైదా

సత్తెనపల్లి, డిసెంబర్ 25, ప్రభాతవార్త: గుంటూరులో సత్తెనపల్లి ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణను ఆయన స్వగృహంలో గురువారం నరసరావుపేట పార్లమెంట్ అధ్యక్షులుగా ఎన్నికైన షేక్ జాన్ సైదా



మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా 'కన్నా' జాన్ సైదాను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు .

## 'దరువూరి'కి ఆర్యవైశ్య టిడిపి నేతల సత్కారం

సత్తెనపల్లి, డిసెంబర్ 25, ప్రభాతవార్త: పల్నాడు జిల్లా, సత్తెనపల్లి పట్టణంలోని దరువూరి నాగేశ్వరరావు కార్యాలయంలో దరువూరి పౌండేషన్ వ్యవస్థాపకులు దరువూరి నాగేశ్వరరావును పల్లాడు జిల్లా టిడిపి ఉపాధ్యక్షుని గా నియమించిన సందర్భంగా ఆర్య వైశ్య తెలుగుదేశం పార్టీ నాయకులు కలసి సత్కరించారు.. ఈ సందర్భంగా వక్తలు నాగేశ్వరరావు భవిష్యత్తు లో ఇంకా ఎన్నో ఉన్నత పదవులు పొందాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో పెండ్యాల కాశీ



మల్లేశ్వరరావు, పోతుగంటి రామకోటేశ్వరరావు, నోముల వెంకట రమణ, దివ్వెల శ్రీనివాసరావు, కొల్లిపర నరసింహారావు, కాకరపర్తి సుబ్రమణ్యం మరియు గ్రందే మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## 'దరువూరి'కి పలువురి అభినందన



సత్తెనపల్లి, డిసెంబర్ 25, ప్రభాతవార్త: నరసరావుపేట పార్లమెంటరీ తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షునిగా నియమితులైన దరువూరి నాగేశ్వరావును గురువారం పలువురు అభినందించారు. ఈసందర్భంగా స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు షేక్ చిన్న అబ్దుల్లా తదితరులు 'దరువూరి'ని కలిసి అభినందనలు తెలిపారు.

## క్రీస్తు జన్మదినం పవిత్ర పర్వదినం: మాజీ ఎమ్మెల్యే నంబూరు శంకరరావు


క్రోసూరు, డిసెంబర్ 25, ప్రభాతవార్త: ప్రభువైన యేసు క్రీస్తు జన్మించిన ఈ పవిత్ర దినాన్ని ప్రపంచవ్యాప్తంగా క్రిస్మస్ పర్వదినంగా జరుపుకుంటున్నామని పెదకూరపాడు మాజీ ఎమ్మెల్యే



నంబూరు శంకరరావు అన్నారు. క్రోసూరులోని ఇమ్మానుయేల్ లూథరన్ చర్చిలో నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా శంకరరావు మాట్లాడుతూ కరుణామయుడైన యేసు చూపిన ప్రేమ, శాంతి, సహనం విలువలను అనుసరించి సమాజహితానికి కృషి చేయాలని సూచించారు. సుఖసంతోషాలతో అందరూ ఆనందమయంగా క్రిస్మస్ జరుపుకోవాలని

క్రిస్మస్ సందర్భంగా విద్యుత్ దీపాల వెలుగుల్లో చర్చిలు (సత్తెనపల్లి-ప్రభాతవార్త)







# నేడు విభిన్న ప్రతిభావంతులకు మరియు గిరిజన ప్రజలకు ప్రత్యేక పిజిఆర్ఎస్



**బాపట్ల,డిసెంబర్25,(ప్రభాతవార్త):** జిల్లాలోని విభిన్న ప్రతిభావంతులు, గిరిజన ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక నేడుశుక్రవారం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని విభిన్న ప్రతిభావంతులు, గిరిజనుల సమస్యలను పరిష్కరించుటకు ప్రతినెలా చివరి శుక్రవారం జిల్లా కలెక్టరేట్ లోని పి జి ఆర్ ఎస్ హాల్ నందు ప్రజా సమస్యల పరిష్కార వేది ద్వారా అర్జీలను స్వీకరించడం జరుగుతుందన్నారు. ప్రత్యేక పి జి ఆర్ ఎస్ లో విభిన్న ప్రతిభావంతు లు గిరిజనులు తమ సమస్యల అర్జీలను జిల్లా కలెక్టర్ కు అందజేసి సమస్య లు పరిష్కరించుకోవచ్చునని, ఈ సదవకాశాన్ని ఉపయోగించుకోవాలని కలెక్టర్ తెలిపారు.

బాపట్ల జిల్లా వార్త



## ఫిబ్రవరి 14,15 తేదీలలో
# వాలీబాల్ టోర్నమెంట్

**భట్టి ప్రోలు(రేపల్లె), డిసెంబరు 25, ప్రభాతవార్త:** భట్టి ప్రోలు తమ్మన మల్లికార్జునరావు ఉన్నత పాఠశాల క్రీడా ప్రాంగణంలో ఫిబ్రవరి 14,15 తేదీలలో వాలీబాల్ ఇన్విటేషన్ టోర్నమెంట్స్ నిర్వహిస్తున్నట్లు 1972–73 విద్యాసంవత్సరం నాటి పూర్వ విద్యార్థులు గురువారం తెలియజేశారు. పులికొండ రాధాకృష్ణమూర్తి, కొనన సుబ్బారావు మెమోరియల్ ఆధ్వర్యంలో వాలీబాల్ పోటీలు జరుగుతాయని పోటీలను జయప్రదం చేయాలని వారు కోరారు.

# పర్యాటక కేంద్రంగా బాపట్లను తీర్చిదిద్దుతా : ఎమ్మెల్యే వేగేశన



**బాపట్ల,డిసెంబర్25,(ప్రభాతవార్త):** మాటల్లోనేస్పష్టత.. చేతల్లో కార్యదక్షత.. చెప్పింది చేయడమే ఆయన బాపట్ల శాసన సభ్యుడు నరేంద్రవర్మ ప్రత్యేకత. బాపట్ల నియోజకవర్గ అభివృద్ధి కి ఒక సమగ్రమైన ఆలోచన విధానంతో, నిరంతరం తపనతో ముందడుగు వేస్తూ.. అభివృద్ధిలో స్ఫూర్తి ప్రదాతగా నిలుస్తున్న శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు, సమగ్ర కలిగిన ప్రణాళికలు అమలు చేయటం ద్వారా నియోజకవర్గ ప్రగతికి పెద్దపీట వేశారు.ప్రగతి దిశగా పనిచేసే నేతకు ప్రజల నీరాజనాలు ఎప్పటికీ ఉంటాయనే అక్షర సత్యాన్ని అక్షరాల రుజువు చేస్తున్నారు ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు. అభివృద్ధిలో బాపట్ల నియోజకవర్గాన్ని అగ్రగామిగా నిలపాలన్న ఆయన ఆలోచన విధానం ఒక నిర్మాణాత్మకమైన ప్రగతికి నాంది పలుకుతోంది. సంపూర్ణమైన భవిష్యత్తుకు పునాది వేస్తోంది. ఇప్పటికే వందల కోట్ల రూపాయలతో అభివృద్ధి కార్యక్రమాలు అమలు జరుగుతున్నాయి. మరికొన్ని ప్రతిపాదనలు, ప్రణాళికలు, సిద్ధమవుతున్నాయి. తాజాగా రూ.15 కోట్ల 20 లక్షల రూపాయల వ్యయంతో బాపట్ల నుండి పాండురంగపురం రహదారి ఆవిష్కృతం కాబోతోంది. ఇప్పటికే బాపట్ల పర్యాటక రంగం ప్రగతి దిశగా పరుగులు పెడుతున్న నేపథ్యంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు ఈ రంగంలో అమలు జరగబోతున్నాయి. బాపట్ల జిల్లా కేంద్రం నుండి 8 కిలోమీటర్ల పాండురంగాపురం రహదారి నిర్మాణం కోసం శాసనసభ్యులు నరేంద్ర వర్మ రాజు శతవిధాల ప్రయత్నాలు చేసి సఫలీకృతులు య్యారు. దీని అవసరాన్ని, ప్రాధాన్యతను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి నిధులు మంజూరు చేయించడంలో విశేషంగా కృషి చేశారు. ఈ రహదారిని విస్తరించటంతో పాటు, ఈ ప్రాంతాన్ని పర్యాటక రంగంలో మరింత అభివృద్ధి చేసే అవకాశాలు పుష్కలంగా ఉన్న నేపథ్యంలో దీనికోసం ఎమ్మెల్యే నరేంద్ర వర్మ రాజు పటిష్టమైన ప్రణాళికలను అమలు చేయబోతున్నారు. ఈపురుపాలెం స్ట్రెయిట్ కట్ మీద వంతెన నిర్మాణ పనులు త్వరలోనే రూపుదిద్దుకోబోతున్నాయి. సుమారు 11 కోట్ల రూపాయలు వ్యయంతో ఈ వంతెన ఏర్పాటు కాబోతోంది. ఇప్పటికే సూర్యలంక తీరం అభివృద్ధి కోసం కూటమి ప్రభుత్వం రూ.97 కోట్ల రూపాయలను వెచ్చించడమే కాకుండా, పర్యాటక మణిహారంగా తీర్చిదిద్దే క్రమంలో అనేక కార్యక్రమాలు చేపడుతోంది. అందులో భాగంగానే పాండురంగాపురం రహదారికి ఎమ్మెల్యే నరేంద్ర వర్మ రాజు చేసిన సిఫార్సును ప్రభుత్వం వెంటనే ఆమోదించి నిధులు మంజూరు చేయటంతో ఈ ప్రాంతంలో హర్షం వ్యక్తం అవుతుంది. నూతన సంవత్సరం నుండి ఈ సరికొత్త ప్రణాళికను అమలు చేసేలా కార్యాచరణ సిద్ధం చేస్తున్నారు. బాపట్ల పర్యాటకరంగా అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రత్యేకమైన చొరవ తీసుకుంటున్నారన్నారు. ఇప్పటివరకు ఏ ప్రభుత్వం అమలు చేయని విధంగా బాపట్ల పర్యాటకంగా అభివృద్ధి కోసం ఇంత పెద్ద మొత్తంలో నిధులు మంజూరు చేస్తున్న ఘనత ఒక కూటమి ప్రభుత్వానికే దక్కిందన్నారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రులు నారా లోకేష్, పయ్యావుల కేశవ్, జనార్దన్ రెడ్డి, లకు ఎమ్మెల్యే నరేంద్ర వర్మ రాజు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఇదే విధమైన సహకారంతో బాపట్ల పర్యాటక రంగాన్ని అద్భుతంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని ఆయన తెలిపారు.

# క్రీస్తు సందేశం మానవాళికి మార్గదర్శకం

**రేపల్లె, డిసెంబరు 25, ప్రభాతవార్త:** ఏసు క్రీస్తు సందేశం మానవాళికి మార్గదర్శకమని ప్రముఖ వ్యాపారవేత్త, రేపల్లె నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్ఛార్జి మోపిదేవి శ్రీనివాసరావు అన్నారు.గురువారం తన కార్యాలయంలో నిర్వహించిన క్రిస్మస్ వేడుకల సందర్భంగా కేక్ కట్ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో ప్రేమ,కరుణ ,దయతో అందరినీ ప్రేమభావంతో చూసినప్పుడే ఎదుటి వారి నుంచి ఆదరణ లభిస్తుందన్నారు.క్రైస్తవ సోదరులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.క్రిస్మస్ సందర్భంగా ప్రార్థనలు జరిగాయి.ఈ కార్యక్రమంలో బేతపూడి వెంకటేశ్వరరావు,దామెర్ల రాజారావు, కొంతి శ్రీనివాసరావు,ముత్తిరెడ్డి జయరామయ్య,కంచర్ల నజ్జనరావు ,రాంబాబు,బలరామ్,దాను తదితరులు

తదితర ప్రాంతాలలో క్రిస్మస్ వేడుకలు వైభవంగా జరిగాయి.క్రైస్తవులకు హిందువులు,ముస్లింలు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు.భట్టి ప్రోలు మండలంలోని అద్దేపల్లి,ఐలవరం,భట్టి



పాల్గొన్నారు.ఇసుకపల్లి లూథరన్ క్రీస్తు దేవాలయంలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు జరిగాయి.ఐఆర్ఇఎఫ్ ప్రార్ధనా మందిరంలో ప్రత్యేక ప్రార్ధనలను నిర్వహించారు.రేపల్లె,పెనుమూడి, పేటేరు,కారుమూరు, ఉప్పూడి,నల్లూరుపాలెం,రుద్రవరం,బేతపూడి ప్రోలు,వెల్లటూరు,పెదపులివ ర్రు,పల్లెకోన,రాచూరు ,ఆళ్ళమూడి, ఓలేరు,గొరికపూడి,అక్కివారిపాలెం,పెసర్లంక,చింతమోటు,పెదలంక ,వేమవరం తదితర ప్రాంతాలలో క్రిస్మస్ వేడుకలను నిర్వహించారు.

# క్రీస్తు బోధనలు ప్రతిఒక్కరికి మార్గదర్శకం

**బాపట్ల,డిసెంబర్25,ప్రభాతవార్త:** క్రీస్తు బోధనలు ప్రతిఒక్కరికి మార్గదర్శకమని బాపట్ల శాసన సభ్యులు వేగేశన నరేంద్రవర్మ అన్నారు.



కిస్మస్ పర్వదినం సందర్భంగా బాపట్ల పట్టణంలోని సీబీ జెడ్ చర్చ్ లో జరిగిన ప్రత్యేక ప్రార్ధనలో ఎమ్మెల్యే,ఎంపి తెన్నేటి కృష్ణప్రసాద్‌లు గురువారం ముఖ్య అతిధిలుగా పాల్గొని పాస్టర్లు, ధైవజనులకు,ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నరేంద్ర వర్మ రాజు మాట్లాడుతూ ఎల్లలులేని సంతోషాలను బహూకరించే ఉత్సవం క్రిస్మస్ అని అన్నారు. ఏసుక్రీస్తు పుట్టిన పవిత్రమైన రోజును ఆనందంగా జరుపుకోవాలన్నారు.అందరిపట్ల కృతజ్ఞత, ప్రేమను కలిగి ఉండటం, ప్రజలతో సంతోషాలను పంచుకోవడమే క్రిస్మస్ పర్వదినం లక్ష్యమన్నారు. లోక రక్షకుడు, కరుణామయుడు అయిన క్రీస్తు బోధనలు ప్రతిఒక్కరికి మార్గదర్శకమని అందరూ సుఖ, సంతోషాలతో ఉండాలన్నదే ఏసుక్రీస్తు బోధనల సారాంశమన్నారు. ప్రేమ, శాంతి ద్వారా ఏదైనా సాధించవచ్చని ఆచరించి చూపారన్నారు. ఏసుక్రీస్తు బోధనలను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలి అని ఆయన తెలిపారు.

# శ్రీనివాసరావుకు నీతి అయోగ్ అవార్డు

**భట్టి ప్రోలు(రేపల్లె),డిసెంబరు 25, ప్రభాతవార్త:** భట్టి ప్రోలుకు చెందిన రిటైర్డు ఉపాధ్యాయుడు బొలిశెట్టి శ్రీనివాసరావుకు నీతి అయోగ్ అవార్డు లభించింది. ఈ నెల 27వ తేదీ హైద్రాబాద్‌లో భారత ప్రణాళిక సంఘం మనం ఫౌండేషన్ ద్వారా అవార్డును అందుకోనున్నారు.సామాజిక,విద్యా రంగాలలో చేసిన సేవలకు గుర్తింపుగా ఈ అవార్డును ప్రకటించారు. అద్దేపల్లిలో సంతాన వేణుగోపాలస్వామి దేవస్థానం ధ్వజస్థంభం ఏర్పాటుకు,అద్దేపల్లి గ్రామ దేవత ఆదెమ్మ తల్లి దేవస్థానం వద్ద భక్తుల కోసం కూర్చునే ఏర్పాట్లు,షిరిడీ సాయి అభివృద్ధికి రూ.లక్ష విరాళం,శ్రీరామ నామ స్మరణ క్షేత్రంలో శాశ్వత కళ్యాణ మండపానికి రూ.లక్ష విరాళం,ప్రతిభా వంతులైన విద్యారు ్థలకు నగదు పారితోషికాలు శ్రీనివాసరావు అందజేశారు.వివిధ సేవా కార్యక్రమాలకు ప్రతిఫలంగా నీతి అయోగ్ అవార్డు లభించినట్లు శ్రీనివాసరావు గురువారం తెలిపారు.



# కొల్లిపరలో ఘనంగా క్రిష్టమస్ వేడుకలు

**కొల్లిపర,డిసెంబరు25 ప్రభాతవార్త:** క్రిష్టమస్ పండుగను మండలంలో క్రైస్తవలు భక్తిశ్రద్దలతో



జరుపుకున్నారు.చర్చిలకు వెళ్ళి ప్రత్యేక ప్రార్ధనలు చేసారు.పాస్టర్లు ఏసుప్రభువు మొక్క గొప్పతనాన్ని,మహిమలను గురించి భక్తులకు వివరించారు.ఈ సందర్భంగా కొల్లిపర చర్చిలో పాస్టరు సుమన్‌బాబు మాట్లాడుతూ అందరు పొరుగు వారిని ప్రేమించి,వారిని ఆదరించటమే క్రిష్టమస్ పర్వదిన సందేశమన్నారు.లోక రక్షకులు జన్మదినం సకల పాపాలు తొలగి మోక్షం లభిస్తుందని,క్రీస్తు జననం డిసెంబరు ఒక గొప్ప వేడకగా క్రైస్తవులు ఆరాదిస్తారన్నారు.క్రీస్తు భోధనలు ఆచరనీయ మని,అటువంటి ఉత్తమమైన లక్షణాలను ప్రతి ఒక్కరూ అలవర్చుకోవా లన్నారు.ఇదేవిధంగా అత్తోట, తూములూరు, కొల్లిపర, మున్నంగి, వల్లభాపురం గ్రామాలతో పాటు మిగిలిన గ్రామాలలో క్రిష్టమస్ పండుగను క్రైస్తవులు అత్యంత ఘనంగా జరుపుకున్నారు. ఒకరికి ఒకరు క్రిష్టమస్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

# భక్తి శ్రద్ధలతో క్రిస్మస్ వేడుకలు

**పొన్నూరు, డిసెంబర్ 25,ప్రభాతవార్త:** ఏసుక్రీస్తు అందరికీ ప్రభువని పలువ ప్రార్ధనా మందిరాలలో పాస్టర్లు చెప్పారు. క్రిస్మస్ పర్వదినాన్ని పుర్కరించుకొని మండల, పట్టణ పరిధిలోని ప్రార్ధనా మందిరాలలో గురువారం ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. ఆయా వ్యక్తిని ప్రేమపూర్వకంగా చూడాలన్నారు. లోక రక్షకుడిగా భావించే యేసు క్రీస్తు బెత్లెహేములో పశువుల తొట్టిలో జన్మించాడని, ఆ శుభతరుణాన్ని స్మరించుకొంటూ క్రిస్మస్ జరుపుకుంటామని పెద్దలు చెప్పారు. క్రిస్మస్ సందర్భంగా చర్చిలను, ఇళ్ళను రంగు రంగుల



ప్రార్ధనా మందిరాలలో మత పెద్దలు, పాస్టర్లు ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. ఏసుక్రీస్తు జీవిత చరిత్రను, ఆయన సూచించిన మార్గాలను, ప్రవచించిన సూక్తులను వివరించారు.ఏసుక్రీస్తు జన్మదినోత్సవాన్నే క్రిస్మస్ పర్వదినంగా జరుపుకొంటామని వివరించారు. ప్రతి ఒక్కరూ ఏసుక్రీస్తు సూచించినట్లుగా ప్రేమ, దయ, జాలి, తోటి వారికి సహాయపడే తత్వాన్ని అలవరచుకోవాలని చెప్పారు. మానవ సేవే మాధవ సేవ అన్నట్లుగా ప్రతి లైట్లు, నక్షత్రాలతో అందంగా అలంకరించారు. రంగుల కాగితాలు, చిన్న గోళాలతో క్రిస్మస్ చెట్లను అలంకరించారు. ఇది ఈ పండుగలో ముఖ్యమైన భామని పలువురు పాస్టర్లు చెప్పారు. ఈ పండుగ సందర్భంగా బంధువుమిత్రులకు బహుమతులు ఇచ్చుకోవడం, పేదలకు, అనాథలకు బట్టలు, మిఠాయిలను పంపిణీ చేశారు. భక్తులకు ప్రార్ధనామందిరాలన్ని నిండిపోయాయి. పండుగ వాతావరణం తాండవించింది.

## మాజీ ప్రధాని వాజ్‌పేయి సేవలు
# ప్రశంసనీయం

**రేపల్లె, డిసెంబరు 25, ప్రభాతవార్త:** భారత మాజీ ప్రధాన మంత్రి అటల్ బిహారీ వాజ్‌పేయి సేవలు ప్రశంసనీయమని రేపల్లె పట్టణ భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు వాకా శివరామప్రసాద్ అన్నారు.గురువారం రేపల్లె పట్టణంలో వాజ్‌పేయి 101వ జయంతి



ఉత్సవాలను నిర్వహించారు.అటల్ బిహారీ వాజ్‌పేయి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా శివరామప్రసాద్ మాట్లాడుతూ అటల్ బిహారీ వాజ్‌పేయి పాలనలో భారతదేశం అభివృద్ధిపథంలో నడిచిందన్నారు.భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకుడు గుమ్మడి సాంబశివరావు మాట్లాడుతూ ప్రజాస్వామ్య విలువలను,ప్రజా సంక్షేమాన్ని పరిరక్షించిన రాజనీతిజ్ఞుడుగా వాజ్‌పేయి ప్రజల మనసులో చెరగని ముద్ర వేసుకున్నారని చెప్పారు.మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి జయంతిని సుశాసన దివస్‌గా జరుపుకోవటం విశేషమన్నారు.వాజ్‌పేయి ఆదర్శాలు భవిష్యత్ తరాలకు ఆదర్శంగా నిలుస్తాయని గుమ్మడి సాంబశివరావు వివరించారు.స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు బేతపూడి వెంకటేశ్వరరావు,సింహాద్రి మాణిక్యారావు,అన్నం సాయి,పిన్ని సాంబశివరావు,సిహెచ్. కిషోర్‌బాబు,పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పెదనందిపాడు చర్చిలో ప్రార్థనలు నిర్వహించిన సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ లావు నాగేశ్వరావు

**పెదనందిపాడు డిసెంబర్ 25 (ప్రభాతవార్త) :** సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ లావు నాగేశ్వరావు స్వగ్రామమైన గుంటూరు జిల్లా మండల కేంద్రమైన పెదనందిపాడు లోని ఆంధ్ర ఇవాంజెలికల్ లూథరన్ దేవాలయంలో గురువారం క్రిస్టమస్ పండుగ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలో కుటుంబ సభ్యులతో పాల్గొని ప్రార్థనలు నిర్వహించారు, ఈ



సందర్భంగా జెస్టిస్ లావు నాగేశ్వరావు సంఘ పెద్దలకు అభినందనలు తెలియజేశారు. క్రిస్టమస్ పండుగ సందర్భంగా ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలి అని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నిమ్మగడ్డ గోపి, కె రవి శంకర్, పారిశ్రామిక వేత్తలు అరవపల్లి కృష్ణ మూర్తి, ముద్దన రాఘవయ్య, సంఘ పెద్దలు మేడిద సుధాకర్, గేరా మోహనరావు, కట్టారవి, తెలగతోటిరాజబాబు ,తమలపాకుల సుబ్బారావు,పిల్లి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# యాప్ తయారు చేసిన బృందానికి అభినందనలు

**పొన్నూరు, డిసెంబర్ 25,ప్రభాతవార్త:** సైబర్ క్రైమ్ నేరాలను అరికట్టేందుకు పట్టణానికి చెందిన ఎంఎం యూత్ సభ్యుడు అర్షత్ పర్వేజ్ షేక్ బృందం సరికొత్త యాప్‌ను తయారు చేశారని, ఇది పొన్నూరు పట్టణానికి ఎంతో గర్వకారణమని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు షేక్ మహమ్మద (మాము), ఎంఏ మహమ్మద్‌లు



చెప్పారు. తమిళనాడు రాష్ట్రంలో ఈ సరికొత్త యాప్‌ను తయారు చేశారన్నారు. ఈ సందర్భంగా కొత్తయాప్ తయారు చేసిన బృందాన్ని తమిళనాడు పోలీసు ఉన్నతాధికారులు అభినందించినట్లు చెప్పారు. ఎంఎం యూత్ ఆధ్వర్యంలో అర్షత్ పర్వేజ్ షేక్‌ను, ఆయన తండ్రిని ఘనంగా సత్కరించారు. వారి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో అంజుమన్ కమిటి డైరెక్టర్ ఎండి ఖాశిం, పఠాన్ మునీర్, ఎంఎంయూత్ సభ్యులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో శ్రీ గోదాదేవి అమ్మవారికి ప్రత్యేక పూజలు

**పొన్నూరు, డిసెంబర్ 25,ప్రభాతవార్త:** టెంపుల్ సిటీగా ప్రసిద్ధిగాంచిన స్వర్ణపురి పట్టణంలో వేంచేసియున్న శ్రీ సుందరవల్లీ రాజ్యలక్ష్మి సమేత సాక్షి శ్రీ భావనారాయణస్వామివారి దేవాలయంలో ధనుర్మాసోత్సవాలు అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుగుతున్నాయి. భక్తులు వేకుజామున 4గంటల నుంచే దేవాలయానికి వచ్చి పూజా కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. ప్రతి నిత్యం వేకువజామున అమ్మవారికి అష్టోత్తర, సహస్రనా మార్చనలు, విశేషార్చనలు జరుగుతున్నాయి. యాజ్ఞీకస్వామి వేదాంతం అనంత శ్రీనివాస భట్టాచార్యులు ముందుగా పేర్లు నమోదు చేసుకొన్న ఉభయదాతల గోత్రనామాలతో గోత్రనా మార్చన నిర్వహిస్తున్నారు. దేవాలయం అర్చకస్వామి గోవర్ధనం రామకృష్ణ వేకువజామున నిర్వహించే ప్రాత:కాల పూజాధి కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. తిరుప్పావై ప్రవచకులు తిరువాయిపాటి గోవర్ధనాచార్యులు తిరుప్పావై పఠించారు. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. భక్తులందరికీ తీర్థప్రసాద గోష్ఠి జరిగింది. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా అసిస్టెంట్



కమిషనర్ నేతృత్వంలో సిబ్బంది ఏర్పాట్లు చేశారు. అనంతరం శ్రీ గోదాదేవి అమ్మవారిని ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పల్లకీలపైకి వేంచేపుచేసి గ్రామోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్తల మండలి సభ్యులు శిఖాకొల్లి గుర్నాధరావు, గుడివాడ పవన్, ధరణికోట సాయికిరణ్, కోఆప్షన్ సభ్యుడు పొన్నూరు బాలగంగాధర తిలక్, భక్తులు అన్నవరపు నాగ వెంకట కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

# 27నుండి వాలీబాల్ టోర్నమెంట్

**పొన్నూరు, డిసెంబర్ 25,ప్రభాతవార్త:** పాతపొన్నూరు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని ఈ నెల 27వ తేదీ నుండి 29వ తేదీ వరకు నాల్గవ వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు అత్యాల ప్రదీప్ రాజ్ తెలిపారు. ప్రథమ బహుమతి రూ.40వేలు, ద్వితీయబహుమతి రూ.30వేలు, తృతీయ బహుమతి రూ.20వేలు, నాల్గవ బహుమతి రూ.20వేలు అందజేయనున్నట్లు చెప్పారు. ఇవి కాకుండా కన్సోలేషన్ బహుమతులు తదితర బహుమతులు కూడా ఇవ్వనున్నట్లు చెప్పారు. కన్సోలేషన్ బహుమతులు మొదటి రోజు ఆడే టీములకు మాత్రమే ఇవ్వనున్నట్లు చెప్పారు. ఎంట్రీఫీజు రూ.500చెల్లించాలన్నారు. పూర్తి వివరాలకు సెల్ నెంబర్లు: 9494676758, 9949496421, 7396858508 సంప్రదించాలని తెలిపారు.

# జనవరి 7న అద్భుత ప్రవచనం

**పొన్నూరు, డిసెంబర్ 25,ప్రభాతవార్త:** ధనుర్మాసాన్ని పురస్కరించుకొని శ్రీ సుందరవల్లీ, రాజ్యలక్ష్మి సమేత సాక్షి శ్రీ భావనారాయణస్వామివారి దేవాలయ ప్రాంగణంలో జనవరి 7వ తేదీ సాయంత్రం 6.30గంటలకు భగవత్ వైశిష్ట్యం అనే అంశంపై ప్రవచనం నిర్వహించనున్నట్లు అర్చకస్వామి గోవర్ధనం రామకృష్ణ తెలిపారు. ప్రముఖ రంగస్థల నటులు, గాయకులు రచయిత అయిన అక్కిరాజు సుందర రామకృష్ణచే ఈ ప్రవచన కార్యక్రమం జరుగుతుందనా న్నరు. ఈ కార్యక్రమంలో పొన్నూరు పరిసర ప్రాంతాల నుంచి భక్తులు, ఆధ్యాత్మిక వేత్తలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ప్రతి ఒక్కరూ సమయపాలన పాటించే విధంగా ఆలోచన చేయాలని రామకృష్ణ కోరారు.



## ఇస్రో శాస్త్రవేత్తలకు అవగాహన సంస్థ అభినందనలు

**గుంటూరు కల్చరల్,డిసెంబరు 25,ప్రభాతవార్త :** మొదటిసారి అతి భారీ ఉపగ్రహాన్ని నిర్ధేశిత కక్ష్యలో ప్రవేశపెట్టి ఇస్రో తన సత్తా చాటుకోవడం పై అవగాహన సంస్థ హర్షం ప్రకటిస్తుంది. గగనవీధుల్లో మరో అపురూపమైన రికార్డు నమోదుచేసి దేశఖ్యాతిని ప్రపంచవ్యాప్తంగా చాటి చెబుతున్న మన అంతరిక్ష శాస్త్రవేత్తలను అవగాహన సంస్థ అభినందిస్తుంది.5దశాబ్దాల క్రితం సొంత శాటిలైట్ సాంకేతికతలేని ఇండియా దార్శనిక శాస్త్రవేత్తల కృషితో అంతరిక్ష రంగంలో ఒడివడిగా అడుగులు వేసిందని అనతికాలంలోనే 104ప్రయోగాలు చేపట్టిందని అవగాహన సంస్థ ప్రశంసిస్తుంది.

# భక్తి భావాన్ని పెంపొందిస్తున్న నమూనా అయోధ్య రామ మందిరం

**గుంటూరు విద్య డిసెంబరు 25 ప్రభాతవార్త :** గుంటూరు మంగళదాస్ నగర్ గోల్డెన్ టుబాకో కంపెనీ గ్రౌండ్స్ లో "జీవన్ సాగర్ ట్రేడ్ ఫెయిర్ ఎగ్జిబిషన్" నిర్వాహకులు నిర్మించిన అయోధ్య రామ మందిరం నమునా నిర్మాణం చూపరులను ఎంతగానో ఆకట్టుకుంటుంది. నమూనా అయోధ్య రామ మందిరంలో నెలకొల్పిన బాల కోదండరాముని ప్రతిమను దర్శించుకుని భక్తులు ఆనంద పరవశలవుతున్నారు. తూర్పు నియోజకవర్గ శాసనసభ్యులు మొహ్మద్ నసీర్ అహ్మద్ ముఖ్యఅతిథిగా హాజరై ఎగ్జిబిషన్ ని ప్రారంభించారు. ఈ సందర్భంగా నసీర్ మాట్లాడుతూ రామ మందిరం నమూనా అందర్నీ ఆకట్టుకుంటుందని పేర్కొన్నారు. డిప్యూటీ మేయర్ సజీలా ఎగ్జిబిషన్ నిర్వాహకులు అచ్చయ్య , గురుగోపీనాథ్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు

# నల్లపాడు ఎస్సీ కాలనీ యువత సేవా నిరతి

**గుంటూరు విద్య డిసెంబర్ 25 ప్రభాతవార్త :** గుంటూరు నల్లపాడు లోని ఎస్సీ కాలనీ యువత ఏసుక్రీస్తు జన్మదిన క్రిస్మస్ రోజున పలు సేవా కార్యక్రమాలు నిర్వహించి సేవా భావాన్ని చాటుకున్నారు. పక్షవాతం ఇతర రోగగ్రస్తమైన రోగాలతో మంచాన పడిన రోగులకు వ్యక్తులకు వారి ఇంటి వద్దకే వెళ్లి పరామర్శించి వారికి పండ్లు ఆహార పదార్థాలను ఇచ్చి క్రిస్టమస్ రోజున ఏసుక్రీస్తు దీవెనలు వారికి మెండుగా ఉండాలని ఆశీర్వచనాలు కల్పించారు. ద్విచక్ర వాహనాలను వేసుకొని వివిధ ప్రాంతాల్లో సంచరిస్తూ అనాధలకు పేదలకు



నిరాశ్రయులకు కూడా పండ్లు ఆహార పదార్థాల ప్యాకెట్లను వారికి అందిస్తూ సేవాభావంతో సేవా స్ఫూర్తితో క్రిస్మస్ రోజున పదిమందికి ఆదర్శంగా నిలిచారు. ఈ సందర్భంగా సమాజ చైతన్య సంఘం రాష్ట్ర అధ్యక్షులు గుంటూరు పరిశుద్ధ రావు మాట్లాడుతూ ప్రపంచానికి ఏసుక్రీస్తు ప్రభువు అని, పరిశుద్ధ ఆత్మతో క్రీస్తు శరీరధారియై మానవుల కొరకు జన్మించారని, యేసే మార్గం సత్యం జీవమని ఉద్బవించారు. ఏసుక్రీస్తు చూపిన ప్రేమ శాంతి సమాధానం అందరికీ మార్గదర్శకమని పరిశుద్ధ రావు పేర్కొన్నారు. సేవ కార్యక్రమంలో పాలి భాగస్తులుగా నిలిచిన వారిలో మాల మహానాడు నాయకులు వెంకటరమణ, నల్లపాడు మాజీ సర్పంచి ఎన్. వీరయ్య, అంబేద్కర్ యువజన సంఘం నాయకులు దాసరి రవి, యనమల కోటేశ్వరరావు పలువురు మహిళలు తదితరులు ఉన్నారు.

# తోటి వారికి సాయం అందించడమే మానవత్వం

**తాడేపల్లి.,డిసెంబరు 25,ప్రభాతవార్త :** సమాజంలో తోటి వారికి సహాయం అందించడమే మానవత్వమని జనసేన పార్టీ మంగళగిరి నియోజకవర్గ సీనియర్ నాయకులు తిరుమలశెట్టి కొండలరావు అన్నారు.మంగళగిరి నియోజకవర్గం దుగ్గిరాల మండలం చింతలపూడి గ్రామంలో గురువారం జరిగిన క్రిస్మస్ వేడుకల్లో తిరుమలశెట్టి అతిథిగా పాల్గొని కేక్ కట్ చేశారు.ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఏసుక్రీస్తు శాంతి,కరుణ మార్గాలను ఈ సమాజానికి చూపార న్నారు.ఆయన జన్మించిన ఈరోజును ప్రపంచమంతా క్రిస్మస్ పండుగ జరుపు కుంటుం దన్నారు.ఈ రోజుల్లో మానవ సంబంధాలు క్రమంగా తగ్గిపోతున్నాయని ఆందోళన వ్యక్తంచేశారు.



మొదట మన ఇంటి సభ్యులు అందరూ కలసిమెలసి ప్రేమగా ఉండాలని సూచించారు.ఆ తర్వాత పొరుగువారితో కలసిమెలిసి ఉండాలన్నారు.వెలివెల కృష్ణారావు మాస్టారు అందించిన నూతన వస్త్రాలను పేద మహిళలకు పంపిణీ చేశారు.కార్యక్రమంలో టిడిపి దుగ్గిరాల మండలం అధ్యక్షురాలు కేశంనేని అనిత,రంగిశెట్టి ఫౌండేషన్ అధినేత రంగిశెట్టి రమేష్,చెన్నంశెట్టి నాగరాజు,చందు సూర్య,పాస్టర్ ప్రకాష్,భవాని తదితరులు పాల్గొన్నారు.

# స్వదేశానికి తిరిగి వచ్చిన బంగ్లాదేశ్ ఆశాకిరణం

## కుటుంబం సహా ఢాకాలో దిగిన బిఎన్‌పి అధినేత తారిక్‌రెహమాన్



**ఢాకా, డిసెంబర్ 25:** బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ (బీఎన్‌పీ) యాక్టింగ్ ఛైర్మన్ తారిఖ్ రెహమాన్ స్వదేశానికి తిరిగి వచ్చారు. సుమారు 17 ఏళ్ల పాటు లండన్ నుంచి పార్టీ వ్యవహారాలు పర్యవేక్షించిన ఆయన, కుటుంబంతో కలిసి ఢాకాలో అడుగు పెట్టారు. ఆయన రాక నేపథ్యంలో ఢాకా విమానాశ్రయం వద్ద కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేశారు. తారిఖ్ రాకను ఆ పార్టీ కార్యకర్తలు సెకండ్ ఇన్నింగ్స్ గా అభివర్ణిస్తున్నారు. వచ్చే ఏడాది బంగ్లాదేశ్‌లో ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో, తారిఖ్ రెహమాన్ నేతృత్వంలోని బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ అధికారంలోకి వస్తే భారత్‌తో సంబంధాలు ఎలా ఉంటాయనే చర్చ జరుగుతోంది. షేక్ హసీనా నాయకత్వంలోని బంగ్లాదేశ్‌తో భారత్‌కు సత్సంబంధాలు ఉండేవి. ఆమె రాజీనామా చేశాక ఢిల్లీలోనే తలదాచుకున్నారు. కానీ తాత్కాలిక యూనస్ ప్రభుత్వంతో సంబంధాలు పూర్తిగా దెబ్బతిన్నాయి. బంగ్లాదేశ్ క్రమంగా పాకిస్థాన్‌కు దగ్గరవుతోంది. త్వరలో జరగబోయే ఎన్నికల్లో బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ ప్రభావం చూపుతుందని భావిస్తున్నారు. ఆ పార్టీతో భారత్‌కు చెప్పుకోదగిన సంబంధాలు లేకపోయినప్పటికీ, దానిని భారత్ ఒక ప్రజాస్వామ్య పార్టీగా పరిగణిస్తోంది.

ఆ పార్టీతో భారత్ సత్సంబంధాలు పునరుద్ధరించుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి. తారిఖ్ రెహమాన్ తల్లి ఖలీదా జియా తీవ్ర అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఆమె ఆరోగ్యం పట్ల ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆందోళన వ్యక్తం చేయగా, దీనిని నేషనలిస్ట్ పార్టీ సానుకూలంగా స్వీకరించింది. అంతేకాదు, ప్రస్తుత యూనస్ ప్రభుత్వం విధానాలను రెహమాన్ వ్యతిరేకిస్తున్నారు. జమాత్‌ఇస్లామీతో పొత్తుకు కూడా రెహమాన్ సుముఖంగా లేరు. జమాత్‌ఇస్లామీ పాకిస్థాన్ ఐఎస్ఐకి అనుకూలంగా వ్యవహరిస్తోందనే వాదనలు ఉన్నాయి.

అందుకే షేక్ హసీనా హయంలో ఈ సంస్థపై నిషేధం విధించారు. యూనస్ ప్రభుత్వం వచ్చాక తిరిగి క్రియాశీలకంగా మారింది. భారత్, పాకిస్థాన్‌లకు రెహమాన్ సమదూరం పాటించే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఢిల్లీ కాదు, రావల్పిండి కాదు, బంగ్లాదేశ్ తర్వాతే ఎవరైనా అని తారిఖ్ రెహమాన్ అంటున్నారు. అయితే యూనస్ మాత్రం పాక్‌కు దగ్గరగా ఉంటూ, భారత్‌కు వ్యతిరేకంగా వ్యవహరిస్తున్నారు.



# బస్సు బుగ్గి.. ఆరుగురు సజీవదహనం

- కర్ణాటక చిత్రదుర్గలో ఘోర ప్రమాదం!
- మహారాష్ట్ర, యుపిలో మరో 2 దుర్ఘటనలు, 9 మంది మృతి

**బెంగళూరు, డిసెంబరు 25:** కర్ణాటకలో జాతీయ రహదారి 48పై గురువారం తెల్లవారుజామున పెనువిషాదం చోటుచేసుకుంది. చిత్రదుర్గ జిల్లా హిరియూర్ సమీపంలో ఓ ప్రైవేట్ బస్సు అగ్నిప్రమాదానికి గురైంది. ఈ దుర్ఘటనలో ఆరుగురు ప్రయాణికులు మంటల్లో చిక్కుకుని సజీవ దహనమయ్యారు. మృతుల్లో ఓ మహిళ తన నలుగురు పిల్లలు ప్రాణాలు కోల్పోయారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... బెంగళూరు నుండి శివమొగ్గకు బయలుదేరిన ఈ ప్రైవేట్ బస్సు, తెల్లవారుజామున 2 గంటల ప్రాంతంలో హిరియూర్ సమీపానికి చేరుకుంది. ఆ సమయంలో ప్రయాణికులందరూ గాఢ నిద్రలో ఉన్నారు. ఎదురుగా అతివేగంగా వస్తున్న ఒక ట్రక్కు ఒక్కసారిగా డివైడర్‌ను దాటుకుంటూ వచ్చి బస్సును బలంగా ఢీకొట్టింది. ట్రక్కు నేరుగా బస్సు ఇంధన ట్యాంక్‌ను ఢీకొట్టడంతో ఒక్కసారిగా డీజెల్ లీకై మంటలు చెలరేగాయి. క్షణాల్లోనే మంటలు బస్సు అంతటా వ్యాపించడంతో ప్రయాణికులు బయటకు రావడానికి కూడా అవకాశం లేకుండా పోయింది. ప్రమాదం జరిగిన సమయంలో బస్సు డోర్ ఇరుక్కుపోవడంతో ప్రయాణికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. చుట్టూ మంటలు, ప్రజల ఆర్తనాదాలతో ఆ ప్రాంతమంతా భయానకంగా మారింది. కిటికీ అద్దాలు పగలగొట్టి కొందరు ప్రాణాలతో బయటపడగలిగారు అని ఆదిత్య అనే ప్రయాణికుడు కన్నీటి పర్యంతమయ్యాడు. బస్సు క్లీనర్ మహ్మద్ సాదిక్ బస్సు ముందు భాగంలో నిద్రిస్తుండగా, ఢీకొన్న వేగానికి బయట పడిపోవడంతో ప్రాణా లతో బయటపడ్డాడు. బస్సు డ్రైవర్‌గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. మొత్తం 33 మంది ప్రయాణికులుండగా, ఆరుగురు ప్రాణాలు కోల్పోగా,

27 మంది గాయాలతో బయటపడ్డారు. ఈ ఘటనపై కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఇది అత్యంత హృదయ విదారకమైన ఘటన అని అభివర్ణిస్తూ..

సమగ్ర దర్యాప్తునకు ఆదేశించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మృతుల కుటుంబాలకు రూ.2 లక్షలు, గాయపడిన వారికి రూ.50వేలు ఎక్స్‌గ్రేషియా ప్రకటించారు. బాధితులకు మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. అతివేగమే ఈ ప్రమాదానికి ప్రధాన కారణమని ప్రాథమికంగా భావిస్తున్నారు.

### మహారాష్ట్రలో కారు బోల్తా, నలుగురు మృతి

**- మృతులు తెలంగాణలోని కాగజ్‌నగర్ వాసులు**

మహారాష్ట్రలో కారు అదుపుతప్పి బ్రిడ్జి పైనుంచి పడిన ఘటనలో నలుగురు ప్రాణాలు కోల్పోయారు. మృతులు తెలంగాణలోని కుమురం జిల్లా కాగజ్‌నగర్ వాసులుగా గుర్తించారు. ఘటనకు సంబంధించిన వివరాలిలా ఉన్నాయి. కాగజ్‌నగర్‌కు చెందిన జాకీర్ కుటుంబం నాగ్‌పూర్‌లోని ఓ ఆస్పత్రికి వైద్యం కోసం వెళ్లి తిరిగి కాగజ్‌నగర్‌కు వస్తుండగా ఈ ఘటన చోటుచేసుకుంది. అతివేగంతో వస్తున్న కారు చంద్రాపూర్ జిల్లా దేవాడ- సోండో సమీపంలో అదుపు తప్పి బ్రిడ్జిపై నుంచి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో జాకీర్ భార్య సల్మా బేగం, కుమార్తె శబ్రీమ్తో పాటు బంధువులు ఆఫ్జా బేగం, సహారా మృతిచెందారు. మరో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉంది. క్షతగాత్రులను చంద్రపూర్లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించి చికిత్స చేయిస్తున్నారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

### యుపి ఘటనలో మరో అయిదుగురు దుర్మరణం

ఉత్తర్‌ప్రదేశ్‌లో ఓ రైల్వే క్రాసింగ్ వద్ద ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. ద్విచక్రవాహనంపై భార్యభర్తలతోపాటు తమ పిల్లలతో సాయంత్రం 6.30గం.ల సమయంలో వెళ్తుండగా షాజహాన్‌పూర్ జిల్లాలోని రహుజా రైల్వే స్టేషన్ వద్ద క్రాసింగ్ దాటుతుండగా, మోటార్ సైకిల్ ఆగిపోయింది. అదే సమయంలో లక్నో నుంచి వస్తున్న ప్యాసింజర్ రైలు వీరిని ఢీకొంది. దీంతో ఐదుగురు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. మోటార్ సైకిల్ తుక్కుతుక్కయిపోయింది. విషయం తెలిసిన వెంటనే జిల్లా ఎస్పీ రాజేష్ ద్వివేది ఘటనా స్థలానికి చేరుకుని, మృతదేహాలను ఆస్పత్రికి తరలించి, కేసు నమోదుచేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# సైనికులు ఇక ఇన్‌స్టాగ్రామ్‌ను ఉపయోగించొచ్చు

## నిబంధనలు సడలించిన రక్షణశాఖ



**న్యూఢిల్లీ, డిసెంబర్ 25:** సైనికులు సామాజిక మాధ్యమాలను వినియోగించడంపై కఠిన వైఖరి అవలంబిస్తూ వచ్చిన భారత రక్షణశాఖ తాజాగా ఈ నిబంధనలను కాస్త సడలించింది. జవాన్లు, సైనికాధికారులు ఇన్‌స్టాగ్రామ్‌ను వీక్షించేందుకు అనుమతి కల్పించినట్లు తెలుస్తోంది. ఈ మేరకు రక్షణశాఖ వర్గాలను ఉటంకిస్తూ మీడియా కథనాలు వెల్లడయ్యాయి. అయితే ఇందుకు కొన్ని షరతులు కూడా విధించినట్లు తెలుస్తోంది. తాజా సవరణలకు సంబంధించి అన్ని సైనిక యూనిట్లకు ఆర్మీ హెడ్‌క్వార్టర్స్ మార్గదర్శకాలు పంపించినట్లు మీడియా కథనాలు పేర్కొన్నాయి. కేవలం సమాచారం తెలుసుకునేందుకు మాత్రమే సైనికులు ఇన్‌స్టాగ్రామ్‌ను ఉపయోగించాలని అందులో స్పష్టంగా వెల్లడించారు. పోస్టులు చేయడం, కామెంట్లు, పెట్టడం, షేరింగ్, మెసేజ్‌లకు రియాక్ట్ అవడం వంటివి చేయకుండా కఠిన ఆంక్షలు అమల్లో ఉంటాయని ఆ మార్గదర్శకాల్లో పేర్కొన్నారు. అంటే సైనికులు కేవలం ఇన్‌స్టాగ్రామ్‌ను వీక్షించవచ్చు కానీ అందులో ప్రతిస్పందించేందుకు అనుమతి ఉండదన్నమాట. ఇవే నిబంధనలు ఫేస్‌బుక్, యూట్యూబ్, ఎక్స్ వంటి ఇతర మాధ్యమాలకు కూడా ప్రస్తుతం కొనసాగుతున్నాయి. ఇక, తమ ఖాతాల్లో తప్పుదోవ పట్టించే పోస్టులు, నకిలీ సమాచారం ఉన్నట్లయితే వాటిని తక్షణమే సీనియర్ అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని ఆ మార్గదర్శకాల్లో పేర్కొన్నారు. విపిఎన్‌లు, నకిలీ వెబ్‌సైట్లు, వెబ్ ప్రాక్సీలు వంటి వాటిని ఎట్టి పరిస్థితుల్లోను ఉపయోగించవద్దని సైనికులను మరోసారి హెచ్చరించారు. డిజిటల్ అవగాహన, దేశ భద్రత మధ్య సైనికులు సమతూకంగా ఉండాలని ఈ మార్గదర్శకాలతో గుర్తుచేశారు. అయితే సైనికులు వీటిని వినియోగించడంపై ఎప్పటికప్పుడు సమీక్ష చేస్తుంటామన్నారు. హనీట్రాప్, డబ్బు ఆశ చూపి సున్నితమైన సమాచారాన్ని దొంగలించడం వంటి ఘటనల నేపథ్యంలో సామాజిక మాధ్యమాల వినియోగంపై ఆర్మీ కఠిన నిబంధనలు అమలు చేస్తోంది.



# పెళ్లిచేసుకుంటా.. కానీ కట్నం కింద పాకిస్థాన్ కావాలి

## పాక్‌లో జరిగిన ఓ సభలో వాజ్‌పేయి వాక్చాతుర్యం

**న్యూఢిల్లీ, డిసెంబరు 25:** మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజ్‌పేయి 101వ జయంతి సందర్భంగా కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ వాజ్‌పేయికి సంబంధించిన ఒక సంఘటనను గుర్తు చేసుకున్నారు. పాకిస్థాన్ మహిళ నుంచి ఊహించని ప్రతిపాదన ఎదురుకాగా, ఆయన చెప్పిన సమాధానం ఆమె నోరు మూయించిందని తెలిపారు. వాజ్‌పేయి జయంతి సందర్భంగా ఢిల్లీలో ఏర్పాటు చేసిన ఒక కార్యక్రమంలో రాజ్‌నాథ్ సింగ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఒకసారి వాజ్‌పేయి పాకిస్థాన్ పర్యటనకు వెళ్లారని, ఆయన ప్రసంగాలకు ఒక మహిళ ఆకర్షితురాలైందని తెలిపారు. వెంటనే వాజ్‌పేయి వద్దకు వచ్చి నన్ను పెళ్లి చేసుకుంటారా? అందుకు బదులుగా కశ్మీర్‌ను ఇస్తారా? అని అడిగిందని, దానికి వాజ్‌పేయి ఇచ్చిన సమాధానం ఆమెను షాక్‌కు గురి చేసిందని అన్నారు.

నేను నిన్ను పెళ్లి చేసుకోవడానికి సిద్ధమే, కానీ కట్నం కింద పాకిస్థాన్ కావాలని వాజ్‌పేయి సమాధానం చెప్పారని, ఆయన వాక్చాతుర్యానికి ఆశ్చర్యపోవడం ఆమె వంతయిందని గుర్తు చేసుకున్నారు. వాజ్‌పేయి చాలా అద్భుతంగా


ప్రసంగించేవారని, రాజకీయ ప్రత్యర్థులపై విమర్శలు చేసేటప్పుడు ఎన్నడూ గీత దాటకుండా వ్యవహరించేవారని అన్నారు. బీజేపీ విస్తరణను చూసి ఆయన ఎంతగానో మురిసిపోయారని తెలిపారు. బీజేపీ ఎదుగుతున్న కొద్దీ, తన కుటుంబం పెద్దవుతోందని ఆనందం వ్యక్తం చేసేవారని అన్నారు.

## హెచ్1బి వీసా ఫీజులు పెంచేందుకు ఫెడరల్‌కోర్టు అనుమతి!

**వాషింగ్టన్, డిసెంబరు 25:** అమెరికాలో స్థిరపడాలని కలలు కనే విదేశీ నిపుణులకు ట్రంప్ ప్రభుత్వం మరోసారి షాక్ ఇచ్చింది. కొత్త హెచ్1బి వీసా దరఖాస్తులపై ఏకంగా 1,00,000 డాలర్ల (సుమారు రూ. 85 లక్షలు) భారీ రుసుమును విధించేందుకు ఫెడరల్ కోర్టు అనుమతినిచ్చింది. ఈ పెంపును సవాల్ చేస్తూ యూఎస్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ దాఖలు చేసిన పిటిషన్‌ను న్యాయమూర్తి బెరిల్ హోవెల్ తిరస్కరించారు. ఆర్థిక, జాతీయ భద్రత దృష్ట్యా నిర్ణయాలు తీసుకునే అధికారం అధ్యక్షుడికి ఉంటుందని కోర్టు స్పష్టం చేసింది. ప్రస్తుతం హెచ్1బి వీసా ఫీజులు 2,000 నుంచి 5,000 డాలర్ల మధ్య ఉన్నాయి. దీన్ని ఒక్కసారిగా లక్ష డాలర్లకు పెంచడం వల్ల అమెరికాలోని చిన్న, మధ్యతరహా ఐటీ కంపెనీలు విదేశీ నిపుణులను నియమించుకోవడం భారంగా మారనుంది. అమెరికా కంపెనీలు గ్లోబల్ టాలెంట్‌ను వాడుకోకుండా ఈ నిర్ణయం అడ్డుపడుతుందని వాణిజ్య మండలి ఆందోళన వ్యక్తం చేస్తోంది. అయితే, అమెరికా పౌరులకే ఉద్యోగాల్లో ప్రాధాన్యం దక్కాలన్న ట్రంప్ విధానాలకు ఈ తీర్పు ఊతమిచ్చినట్లయింది. ఫీజుల పెంపుతో పాటు వీసా ఎంపిక ప్రక్రియలోనూ ట్రంప్ ప్రభుత్వం కీలక మార్పులు చేస్తోంది. ఇప్పటివరకు అమలులో ఉన్న లాటరీ విధానాన్ని రద్దు చేసి, దాని స్థానంలో కొత్త వెయిటెడ్ మోడల్‌ను తీసుకురానుంది. అత్యధిక నైపుణ్యం ఉండి, ఎక్కువ వేతనం పొందే అభ్యర్థులకే ఇకపై వీసాలు దక్కనున్నాయి. ఈ కొత్త నిబంధన 2026, ఫిబ్రవరి 26 నుంచి అమల్లోకి రానుంది. కోర్టు తీర్పుపై ఐటీ కంపెనీలు అసంతృప్తిగా ఉన్నాయి. ఈ నిర్ణయం వల్ల అమెరికా టెక్ రంగం వెనుకబడిపోతుందని అవి హెచ్చరిస్తున్నాయి. ఫెడరల్ కోర్టు తీర్పును సవాల్ చేస్తూ పైకోర్టుకు వెళ్లేందుకు సిద్ధమవుతున్నాయి.

# సంక్షిప్తంగా..

## కువైట్‌లో ఎంట్రీ, విజిట్ వీసాలపై సరికొత్త ఫీజులు



**కువైట్ సిటీ, డిసెంబరు 25:** కువైట్‌లోకి ఎంట్రీ, విజిట్ వీసాలపై సరికొత్త ఫీజులు విధించారు. కొత్త ఎగ్జిక్యూటివ్ నిబంధనల కింద ఈ వీసాలపై నెలకు 10 కువైటీ దినార్ల ఫీజు చెల్లించాల్సి ఉంటుంది. డిసెంబరు 23 నుంచి ఇవి అమల్లోకి వచ్చాయి. ఈ కొత్త నిబంధనలు విజిటర్లు, ఇన్వెస్టర్లు, ఉద్యోగులు, రెసిడెంట్స్‌కు వర్తిస్తాయని కువైట్ హోంమంత్రిత్వ శాఖ వెల్లడించింది. వీసా కేటగిరీల్లో నివాస ప్రక్రియను క్రమబద్ధీకరించే లక్ష్యంతో వీటిని తీసుకువచ్చారు. మరోవైపు విదేశీయులు తమ జననాల్ని నమోదు చేసుకోవడానికి 4 నెలల సమయం ఇచ్చారు. అది దాటితే జరిమానాలు విధించనున్నారు. మొదటి నెలలో రోజుకు 2 కువైటీ దినార్లు.. మొదటి నెల అనంతరం రోజుకు 4 కువైటీ దినార్లు చెల్లించాల్సి ఉంటుందని నిబంధనల్లో పేర్కొన్నారు. డొమెస్టిక్ వర్కర్స్‌కు సంబంధించిన నిబంధనలను అక్కడి ప్రభుత్వం రెగ్యులేట్ చేసింది. వారి 21-60 మధ్యలో ఉండాలి.

## క్రిస్మస్ రోజున చర్చి ఎదుట హనుమాన్ చాలీసా పఠనం!

**రాయ్‌బరేలి, డిసెంబరు 25:** ఉత్తరప్రదేశ్‌లోని బరేలీ జిల్లాలో క్రిస్మస్ పర్వదినం వేళ ఉద్రిక్తత చోటుచేసుకుంది. కంటోన్మెంట్ ప్రాంతంలోని ప్రముఖ బిషప్ కాన్రాడ్ స్కూల్ ప్రాంగణంలో ఉన్న చర్చి వెలుపల బజరంగ్ దళ్, విశ్వహిందూ పరిషత్ కి చెందిన సభ్యులు నిరసనకు దిగారు. పోలీసుల సమక్షంలోనే చర్చి ఎదుట బైఠాయించి హనుమాన్ చాలీసా పఠించడం స్థానికంగా సంచలనం రేపింది. బరేలీలోని బిషప్ కాన్రాడ్ పాఠశాల ఆవరణలో ఉన్న చర్చి వద్దకు పెద్ద సంఖ్యలో చేరుకున్న విశ్వహిందూ పరిషత్ కార్యకర్తలు చర్చి ప్రధాన ద్వారం వద్ద బైఠాయించి హనుమాన్ చాలీసా చదివారు. ఈ సందర్భంగా జై శ్రీరామ్ అంటూ నినాదాలు చేయడంతో ఆ ప్రాంతమంతా హోరెత్తిపోయింది. చర్చిలో ప్రార్థనల సాకుతో అక్రమంగా మత మార్పిడులు చేస్తున్నారని, దీనిపై తాము నిరసన తెలుపుతున్నామని బజరంగ్ దళ్ ప్రతినిధులు పేర్కొన్నారు.

## అలీగఢ్ క్యాంపస్‌లో టీచర్ కాల్చివేత



**అలిఘడ్, డిసెంబరు 25:** ఉత్తరప్రదేశ్‌లోని ప్రఖ్యాత అలీఘర్ ముస్లిం విశ్వ విద్యాలయం (ఏఎంయూ) క్యాంపస్‌లో ఓ పాఠశాల ఉపాధ్యాయుడిని గుర్తుతెలియని దుండగులు తుపాకీతో కాల్చి చంపారు. ఈ ఘటనతో యూనివర్సిటీ విద్యార్థులు, సిబ్బంది తీవ్ర భయాందోళనలకు గురయ్యారు. మృతుడిని ఏఎంయూ మాజీ విద్యార్థి, క్యాంపస్‌లోని ఏబీకే హైస్కూల్‌లో గత 11 ఏళ్లుగా ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న రావ్ డానిశ్ (43)గా గుర్తించారు. పోలీసుల కథనం ప్రకారం రాత్రి 8:50 గంటల సమయంలో డానిశ్ తన ఇద్దరు సహోద్యోగులతో కలిసి క్యాంపస్‌లో సాయంత్రం వాకింగ్‌కు వెళ్లారు. మోలానా ఆజాద్ లైబ్రరీ సమీపంలోని క్యాంటీన్ వద్దకు చేరుకోగానే, స్కూటర్‌పై వచ్చిన ఇద్దరు దుండగులు వారిని అడ్డగించారు.

## అరుణాచల్ భారత్‌దే అన్నందుకు యూట్యూబర్ నిర్బంధం!



**బీజింగ్, డిసెంబరు 25:** చైనా పర్యటనకు వెళ్లిన ఒక భారతీయ ట్రావెల్ వ్లాగర్‌కు అక్కడ ఊహించని పరిణామం ఎదురైంది. అరుణాచల్ ప్రదేశ్ భారత్‌లో అంతర్భాగం అంటూ గతంలో చేసిన వ్యాఖ్యల కారణంగా చైనా ఇమ్మిగ్రేషన్ అధికారులు అతడిని 15 గంటల పాటు నిర్బంధించారు. ఆన్ రోడ్ ఇండియన్ పేరుతో యూట్యూబ్ ఛానల్ నడుపుతున్న ఈ యువకుడు తనకు ఎదురైన అనుభవాన్ని ఒక వీడియో ద్వారా పంచుకున్నాడు. ఇమ్మిగ్రేషన్ కౌంటర్ వద్ద అధికారులు మొదట ప్రొఫెషనల్‌గానే వ్యవహరించారు. పాస్‌పోర్ట్‌పై స్టిక్కర్ కూడా వేశారు. కానీ, స్టాంప్ వేసే సమయంలో ఒక్కసారిగా ఉన్నతాధికారులను పిలిపించి, అతడిని నిర్బంధ ప్రాంతానికి తరలించారు. సుమారు రెండు గంటల తర్వాత గదిలోకి తీసుకెళ్లి గంటల తరబడి విచారించారు.

## కిలిమంజారో పర్వతంపై కుప్పకూలిన హెలికాప్టర్, ఐదుగురు మృతి

**డొడొమా, డిసెంబరు 25:** టాంజానియాలోని కిలిమంజారో పర్వతంపై ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. ఓ హెలికాప్టర్ కుప్పకలిపోవడంతో ఐదుగురు ప్రాణాలు కోల్పోయారు. కిలిమంజారో పర్వతంపై ఉన్న బరాపు క్యాంపు సమీపంలో బుధవారం ఈ ఘటన చోటుచేసుకుందని టాంజానియా పౌర విమానాయాన శాఖ ఓ ప్రకటనలో తెలిపింది. పర్వతంపై ఉన్న వారిని వైద్య చికిత్స కోసం తరలించే క్రమంలో ఈ ప్రమాదం జరిగినట్లు పేర్కొంది. మృతుల్లో ఇద్దరు విదేశీ పర్యాటకులతోపాటు డాక్టర్, టూరిస్టు గైడ్, పైలట్ ఉన్నట్లు వెల్లడించింది. అయితే ఆ పర్యాటకులు ఏ దేశానికి చెందిన వారనే వివరాలను మాత్రం తెలపలేదు. ప్రమాదానికి కారణం తెలుసుకునేందుకు దర్యాప్తు ప్రారంభించినట్లు స్థానిక పోలీసులు అధికారి తెలిపారు.

# ఓటర్లకు కార్లు, బైక్‌లు, ఆభరణాలు!

## పుణే ఎన్నికలకు పార్టీల తాయిలాలు!



**ముంబయి, డిసెంబర్ 25:** పుణె మున్సిపల్ ఎన్నికలకు మరో మూడు వారాల గడువుండగా అభ్యర్థులు ముమ్మర ప్రచారం నిర్వహిస్తున్నారు. ఓటర్లను ఆకర్షించేందుకు ఖరీదైన కానుకలు, ఉచితాలను ఎరగా వేస్తున్నారు. పట్టుచీరలు మొదలు, బైక్‌లు, లగ్జరీ కార్లు, బంగారు ఆభర ణాలు, విదేశీ ట్రిప్పుల వంటివి ఆశ చూపిస్తు న్నారనే ఆరోపణలు ఉన్నాయి. ఇందుకోసం లక్కీ డ్రాలను నిర్వహిస్తున్నారనే వార్తలు వినిపిస్తు న్నాయి. పుణె మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలు జనవరి 15న జరగనున్నాయి. ఈ క్రమంలో పలు వార్డుల్లో ఓటర్లను ప్రలోభాలకు గురిచేసేందుకు అభ్యర్థులు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలుస్తోంది. ఓ వార్డులో స్థానిక సీనియర్ నేత కొంత మంది మహిళా ఓటర్లను లక్ష్యంగా చేసుకుని వారికి కొన్ని గజాల భూమిని ఇచ్చేందుకు సిద్ధమైనట్లు సమాచారం. ఇందు కోసం లక్కీ డ్రా నిర్వహిస్తున్నారని, ఇప్పటికే వీటికి రిజిస్ట్రేషన్లు మొదలుపెట్టి నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. అన్ని వర్గాల ఓటర్లను ఆకట్టుకునేందుకు అభ్య ర్థులు అనేక వ్యూహాలు అమలు చేస్తు న్నారు. మరో డివిజన్‌లో ఓ అభ్యర్థి దంపతుల కోసం అ యిదు రోజుల పాటు థాయ్‌లాండ్ ట్రిప్ ఆఫర్ చేస్తున్నాడు. ఇతర వార్డుల్లోనూ లక్కీ డ్రా పేరుతో ఓటర్లకు బైక్‌లు, ఎస్‌యువిలు, బంగా రు ఆభరణాలు ఇచ్చేందుకు ప్రయత్నాలు జరుగుతున్నట్లు తెలుస్తోంది. మరో వార్డులో మహిళలను ఆకట్టు కునేందుకు పట్టుచీరలను పంచడం మొదలుపెట్టినట్లు సమాచారం. ఇప్ప టికే ఓ వార్డులో 500 మందికి సైకిళ్లు, కుట్టు మిషన్లు పంపిణీ చేశారని సమాచారం. పుణెలో క్రికెట్ అభి మానుల కోసం లీగ్ మ్యాచ్‌లు ఏర్పాటుచేసి యువ ఓటర్లకు నగదు బహు మతులు అందచేస్తున్నట్లు వార్తలు వినిపిస్తు న్నాయి. మరో చోట మెగా లక్కీ డ్రా ఏర్పాటు చేసిన ఓ అభ్యర్థి లగ్జరీ ఎస్‌యువిని బహు మతిగా పెడుతున్నారని తెలిసింది. కార్యక్ర మంలో అయిదువేల మంది పాల్గొన్నారు.

# ఇస్మాయిల్ హనియే హత్యరోజు టెహ్రాన్‌లోనే ఉన్నా!

**నాటి సంఘటనను గుర్తుచేసుకున్న కేంద్ర మంత్రి గడ్కరీ**

**న్యూఢిల్లీ, డిసెంబరు 25:** ఇజ్రాయెల్‌హమాస్ యుద్ధం సమయంలో ఇరాన్‌లో హమాస్ అధినేత ఇస్మాయిల్ హనియా హత్యకు గురైన రోజు తాను టెహ్రాన్‌లోనే ఉన్నట్లు కేంద్ర మంత్రి గడ్కరీ వెల్లడించారు. ఇస్మాయిల్ హనియే హత్య వార్త ప్రపంచాన్ని ఒక్కసారిగా ఉలిక్కిపాటుకు గురి చేసింది. నాటి సంఘటనను కేంద్ర రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ తాజాగా గుర్తు చేసుకున్నారు. హత్యకు కొన్ని గంటల ముందు హనియాను తాను కలిసినట్లు వెల్లడించారు. ఓ పుస్తకావిష్కరణలో పాల్గొన్న గడ్కరీ మాట్లాడుతూ గతేడాది జులైలో తాను ఇరాన్ పర్యటనకు వెళ్లినట్లు చెప్పారు. ప్రధాని మోదీ అభ్యర్థన మేరకు ఇరాన్ అధ్యక్షుడు మసౌద్ పెజెష్కియాన్ ప్రమాణ స్వీకారోత్సవానికి భారత్ తరఫున హాజరైనట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా టెహ్రాన్‌లో ఫైవ్‌స్టార్ హోటల్‌లో తమకు బస ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ప్రపంచ నాయకులు, ప్రముఖులు కూడా ఈ సమావేశానికి హాజరైనట్లు తెలిపారు. అయితే, ఎలాంటి పదవి లేకపోయినా హమాస్ చీఫ్ హనియా కూడా ఈ కార్యక్రమానికి వచ్చినట్లు వివరించారు. వివిధ దేశాధిపతులు, ఉన్నతాధికారులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.


# నా వీర్యకణాలతో గర్భందాలిస్తే! ఐవిఎఫ్ ఖర్చులు నేనేభరిస్తా!

## టెలిగ్రాం వ్యవస్థాపకుడు పావెల్ దురోవ్ సంచలన ఆఫర్



ప్రముఖ మెసేజింగ్ యాప్ టెలిగ్రామ్ వ్యవస్థాపకుడు, రష్యన్ బిలియనీర్ పావెల్ డ్యూరోవ్ (41) ఒక సంచలన ఆఫర్‌తో ప్రకటించారు. తన వీర్య కణాలను ఉపయోగించి గర్భం దాల్చాలనుకునే మహిళలకు ఐవీఎఫ్ ఖర్చులను పూర్తిగా తానే భరిస్తానని ప్రకటించారు. అలా పుట్టిన పిల్లలందరికీ తన 17 బిలియన్ డాలర్ల (సుమారు రూ. 1.4 లక్షల కోట్లు) ఆస్తిలో సమాన వాటా ఇస్తానని వాగ్దానం చేశారు. 37 ఏళ్లలోపు వయసున్న అవివాహిత మహిళలు ఈ ఆఫర్‌కు అర్హులు. మాస్కోలోని వీర్యకణాలు నిల్వ ఉన్నాయి. అక్కడికి వచ్చే మహిళలకు అయ్యే ఐవీఎఫ్ ఖర్చులను డ్యూరోవ్ పూర్తిగా భరించనున్నారు. ఇప్పటికే ఆయనకు స్పెర్మ్ డొనేషన్ ద్వారా 12 దేశాల్లో 100 మందికి పైగా పిల్లలు, ముగ్గురు భాగస్వాముల ద్వారా మరో ఆరుగురు సంతానం ఉన్నారు. గత జులైలో తన టెలిగ్రామ్ పోస్టులో దురోవ్ ఈ విషయాన్ని ప్రస్తావిస్తూ, నా స్పెర్మ్ దానం వందలాది జంటలకు తల్లిదండ్రులయ్యేందుకు సహాయపడింది. ప్రపంచవ్యాప్తంగా ఆరోగ్యకరమైన స్పెర్మ్ కొరత తీవ్ర సమస్యగా మారింది. ఈ సమస్యను తగ్గించడంలో నేను నా వంతు పాత్ర పోషించినందుకు గర్వపడుతున్నానని రాశారు. అలెక్స్ ఫ్రిడ్‌మ్యాన్ పోడ్‌కాస్ట్‌లో నిరూపించుకోగలిగితే, 30 ఏళ్ల తర్వాత నా ఆస్తిలో వారికి వాటా లభిస్తుందని దురోవ్ స్పష్టం చేశారు. ఫ్రాన్స్‌కు చెందిన లీ పాయింట్ మ్యాగజైన్‌తో మాట్లాడుతూ, నా పిల్లల మధ్య నేను ఎలాంటి వ్యత్యాసం చూపనని పేర్కొన్నారు. భవిష్యత్తులో తన పిల్లలందరూ ఒకరినొకరు కలుసుకుని, సంబంధాలు ఏర్పరచుకునేందుకు వీలుగా తన డీఎన్ఏను ఓపెన్ సోర్స్ చేయాలనే ప్రణాళికలో ఉన్నట్లుతెలిపారు. దురోవ్ ఆఫర్‌తో మాస్కోలోని ఆల్ట్రావిటా క్లినిక్‌కు మహిళల నుంచి భారీ స్పందన వస్తోంది. ముఖ్యంగా 37 ఏళ్లలోపు వయసున్న, పెళ్లికాని మహిళలకు ఈ అవకాశాన్ని కల్పిస్తున్నారు.

| S.No | IC Location | Highway |
|---|---|---|
| 1 | Kethankonda | NH-65 |
| 2 | Vaddamanu | E-3 of Amaravati |
| 3 | Vadhamanu | E-5 of Amaravati |
| 4 | Karlapudi | E-7 of Amaravati |
| 5 | Karlapudi | E-9 of Amaravati |
| 6 | Peddaparimi | E-11 of Amaravati |
| 7 | Peddaparimi & Tadikonda | E-13 of Amaravati |
| 8 | Tadikonda | N-13 of Amaravati |
| 9 | Chinakakani | NH-16 |
| 10 | Penamaluru | NH-65 |
| 11 | Nidamanuru | NH-16 |
| 12 | Vedurupavuluru | Vijayawada West Bypass |
| 13 | Kondapalli | NH-30 |




# ఓఆర్ఆర్ భూసేకరణకు గెజిట్ నోటిఫికేషన్

## - 4 జిల్లాల్లో రైతుల నుంచి అభిప్రాయ సేకరణ

## - పల్నాడు, ఏలూరు కృష్ణా, గుంటూరు జిల్లాల్లోనూ

### బాహ్యవలయ రహదారి నిర్మాణంపై అభ్యంతరాల స్వీకరణ

విజయవాడ, డిసెంబరు 25 ప్రభాతవార్తప్రతినిధి: అమరావతి ఔటర్ రింగ్ రోడ్ (ఓఆర్ఆర్) ప్రాజెక్టు కోసం భూసేకరణ ప్రక్రియ వేగవంతమైంది. ఇప్పటికే నాలుగు జిల్లాలకు కేంద్రం గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ ఓఆర్ఆర్ ప్రాజెక్టు కోసం భూసేకరణకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. గుంటూరు, పల్నాడు, కృష్ణా, ఏలూరు జిల్లాలకు సంబంధించిన గెజిట్ నోటిఫికేషన్లను కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే ప్రచురించింది. ఎన్టీఆర్ జిల్లాకు సంబంధించిన సమాచారాన్ని అధికారులు వచ్చే వారం కేంద్రానికి పంపనున్నారు. ఆ తర్వాత ఎన్టీఆర్ జిల్లాకు కూడా గెజిట్ నోటిఫికేషన్ జారీ అవుతుంది. ఇప్పటికే గెజిట్ నోటిఫికేషన్ విడుదలైన జిల్లాల్లోని జాయింట్ కలెక్టర్లు రైతుల నుంచి అభ్యంతరాలను స్వీకరించే పనిని ప్రారంభించారు. రైతులు తమ అభిప్రాయాలను, అభ్యంతరాలను తెలియజేయడానికి ఇది ఒక అవకాశం. రాష్ట్ర ప్రభుత్వం ఈ ప్రాజెక్టును వేగంగా పూర్తి చేయాలని చూస్తోంది. ఓఆర్ఆర్ ప్రాజెక్టుకు సంబంధించిన డీపీఆర్‌ను (వివరాల ప్రాజెక్టు నివేదిక) కేంద్ర మంత్రివర్గం ఆమోదించేలోపు భూసేకరణ ప్రక్రియను ముగించాలని లక్ష్యంగా పెట్టుకుంది. సంబంధించి కేంద్రం ఏలూరు, కృష్ణా, గుంటూరు జిల్లాల్లో భూసేకరణకు గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది. ఎన్టీఆర్ జిల్లాలో భూసేకరణ ప్రక్రియ వేగవంతం కానుంది. ఇక్కడి రెవెన్యూ అధికారులు భూముల వివరాలను విబీతి।కి అందజేశారు. ఈ వివరాలను విబీతి। ఉన్నతాధికారులు పరిశీలించిన తర్వాత, ఎన్టీఆర్ జిల్లాలో కూడా భూసేకరణకు గెజిట్ నోటిఫికేషన్ విడుదలవుతుంది. ఇప్పటికే కేంద్రం గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసిన పల్నాడు జిల్లాలో, జాయింట్ కలెక్టర్ భూ యజమానుల నుంచి అభ్యంతరాలను స్వీకరించారు. ఏలూరు జిల్లాలో కూడా ఈ ప్రక్రియ కొనసాగుతోంది. కృష్ణా, గుంటూరు జిల్లాల జాయింట్ కలెక్టర్లు వచ్చే వారం నోటిఫికేషన్ జారీ చేసి, 21 రోజుల పాటు అభ్యంతరాలను స్వీకరిస్తారు. కొన్ని ప్రాంతాల్లో 140 మీటర్ల కంటే ఎక్కువ వెడల్పుతో భూసేకరణకు గెజిట్ నోటిఫికేషన్ జారీ చేశారు. రోడ్డు మార్గం (ఎలైన్‌మెంట్) ప్రకారం, కొన్ని సర్వే నంబర్లలో మొత్తం భూమిని, మరికొన్నింటిలో కొంత భాగాన్ని సేకరించాల్సి ఉంటుంది. అయితే, ఆ సర్వే నంబర్లన్నింటినీ గెజిట్‌లో పేర్కొంటున్నారు. ఈ భూసేకరణ ప్రక్రియలో భూ యజమానులు తమ అభ్యంతరాలను సకాలంలో తెలియజేయాలని అధికారులు సూచిస్తున్నారు. జాయింట్ కలెక్టర్లు రైతులు, ప్రజల నుంచి అభ్యంతరాలు స్వీకరించి, లిఖితపూర్వకంగా వివరణ ఇచ్చిన పెగ్ మార్కింగ్ చేయిస్తారు. ఈ ప్రక్రియలో జాయింట్ కలెక్టర్లు ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను చాలా జాగ్రత్తగా పరిశీలిస్తారు. వారికి రాతపూర్వకంగా సమాధానం చెప్పిన తర్వాతే భూమిని కొలవడానికి రంగం సిద్ధం చేస్తారు. భూమిని కొలిచేటప్పుడు, కేంద్ర ప్రభుత్వం సూచించిన మార్గం (ఎలైన్‌మెంట్) ప్రకారమే చేస్తారు. జీపీఎస్ అనే ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి, భూమి యొక్క ఖచ్చితమైన స్థానాలను గుర్తిస్తారు. రోడ్డు కోసం 140 మీటర్ల వెడల్పులో, దాని మధ్య భాగం నుంచి ఇరువైపులా 70 మీటర్ల చొప్పున గుర్తులు (పెగ్స్) పెడతారు. ఈ గుర్తులు పెట్టడం వల్ల ఏ సర్వే నంబరులో ఎంత భూమి తీసుకోవాలి, ఆ భూమి వ్యవసాయానికి పనికొచ్చేదా లేక ఎండిన భూమా, అందులో ఏవైనా చెట్లు ఉన్నాయా, ఇళ్లు కట్టుకున్నారా వంటి విషయాలు స్పష్టంగా తెలుస్తాయి. ఈ వివరాలన్నీ రెవెన్యూ అధికారులు, సర్వే అధికారులు కలిసి ఒక ప్లాన్‌గా తయారుచేస్తారు. ఈ ప్లాన్‌ను సంయుక్త కలెక్టర్‌కు ఇస్తారు. సంయుక్త కలెక్టర్లు ఈ ప్లాన్‌ను భూమిరాశి అనే ఆన్‌లైన్ పోర్టల్‌లో నమోదు చేస్తారు. అన్ని వివరాలను పరిశీలించిన తర్వాత, కేంద్రం తుది నోటిఫికేషన్ (3డి నోటిఫికేషన్) జారీ చేస్తుంది. కేంద్ర మంత్రివర్గం ఓఆర్ఆర్ ప్రాజెక్టుకు ఆమోదం తెలిపినప్పుడు ఈ నోటిఫికేషన్ వస్తుంది. ఆ తర్వాత, భూమి యజమానులు తమ భూమికి సంబంధించిన పత్రాలు, ఆధారాలు చూపించి, ఆ భూమి తమదేనని నిరూపించుకోవాలి. చివరగా, ఏ సర్వే నంబరులో ఎంత భూమి తీసుకుంటున్నారో, దానికి ఎంత డబ్బు చెల్లిస్తారో నిర్ణయించి, అధికారికంగా అవార్డు (పాస్) చేస్తారు.



## రాయలసీమ రైతు బతుకు 'నాగేటి తడి'

తిరుపతి విద్య, డిసెంబరు 25 ప్రభాతవార్త: యస్వీయూ విశ్రాంత ఆచార్యుడు నాగోలు కృష్ణారెడ్డి రాసిన దీర్ఘకవితా సంపుటి నాగేటి తడి" దీర్ఘకవిత పుస్తకాన్ని యూనివర్సిటీ రెక్టార్ ఆచార్య అప్పారావు, రిజిస్ట్రార్ ఆచార్య భూపతి నాయుడు ఆవిష్కరించారు. ఉపన్యాసకులుగా ఆచార్య కిరణ్ క్రాంత్ చౌదరి, భూమన్ పాల్గొన్నారు. పుస్తక సమీక్షను తెలుగు విభాగం విశ్రాంత ఆచార్యులు మేడిపల్లి రవికుమార్ చేశారు. ఈ కార్యక్రమాన్ని యస్వీయూ ప్రాచ్య పరిశోధన సంస్థ సంచాలకులు ఆచార్య పి.సి. వెంకటేశ్వర్లు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆచార్య అప్పారావు మాట్లాడుతూ, సాహిత్యంతో సంబంధం లేకపోయినా ఒక్కసారి ఈ కవిత్వం చదివితే రైతు రూపం, కష్టాలు పూర్తిగా తెలుస్తాయని, తాను పుట్టి పెరిగిన ఉత్తరాంధ్ర రైతుల జీవితం లాగానే రాయలసీమ రైతుల దయనీయంగా కనిపిస్తోందని అన్నారు. రైతులు వర్షం కోసం, గిట్టుబాటు ధర కోసం పడుతున్న బాధలను రచయిత చక్కగా వివరించారు తెలిపారు. రిజిస్ట్రార్ ఆచార్య భూపతి నాయుడు మాట్లాడుతూ తాను కూడా రైతు బిడ్డగా జీవించానని, ఇప్పటికీ చిత్తూరు దగ్గర తమ ఊరికి వెళితే కొంత సమయమైనా పొలంలో వుంటానని అన్నారు. సూర్యుడి కంటే ముందు లేసే రైతు జీవితం తాను గ్రామంలో చూసిన విధంగా కృష్ణారెడ్డి కవిత్వం ఉందని అన్నారు. ఆచార్య కిరణ్ క్రాంత్ చౌదరి మాట్లాడుతూ రైతు గురించి చెప్పాలంటే రైతు జీవితం అనుభవించి ఉండాలని, పుస్తక కర్త తన తండ్రి రైతుగా పడిన బాధలను అక్షరబద్ధం చేసినా, అది అందరికీ చెందిందని అన్నారు. ఆ సభలో ఆహ్వానం డా రాజశేఖర్, వందన సమర్పణ సంతోష్ కుమార్ చేశారు. రచయితలు రాసాని, కొత్వాలు అమరేంద్ర, కృష్ణస్వామి రాజు, మల్లీశ్వర రావు, మన్నవ గంగాధర ప్రసాద్, పూర్వ రిజిస్ట్రార్లు సత్యవేలు రెడ్డి, శ్రీధర్ రెడ్డి, ఆచార్య గోవిందరాజు, నూనె అంకమ నాయుడు పలువురు సాహితీ ప్రముఖులు, సాహితీవేత్తలు పాల్గొన్నారు.



## వ్యవసాయ పనుల్లో మంత్రి నిమ్మల

పాలకొల్లు, డిసెంబరు 25 ప్రభాతవార్త: రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు రైతుగా మారారు. నిత్యం ప్రజలతో మమేకమవుతూ, శాఖాపరమైన పనులు, పార్టీ బాధ్యతలతో రోజుకు 18 గంటల పాటు అహర్నిశలు కష్టపడే మంత్రి రామానాయుడు.. కొద్దిపాటి తీరిక లభించినప్పుడల్లా తనకు అత్యంత ఇష్టమైన వ్యవసాయ పనుల్లో నిమగ్నం అవుతున్నారు. క్రిస్మస్ సందర్భంగా లభించిన స్వల్ప సెలవును సద్వినియోగం చేసుకుని ఆయన తన సొంతూరు ఆగర్తిపాలెంలో ఉన్న పొలానికి వెళ్లారు. ట్రాక్టర్‌తో దుక్కు దున్ని, గట్టు లంకలు వేస్తూ స్వయంగా వ్యవసాయ పనులు చేశారు. ఈ అనుభవం తనకు ఎంతో తృప్తిని, ఆనందాన్ని కలిగించిందని మంత్రి తెలిపారు. ఎమ్మెల్యే అయినా, మంత్రి అయినా.. తీరిక దొరికినప్పుడు ఒక గంటైనా, ఒక పూటైనా వ్యవసాయ పనులు చేస్తే రైతు కష్టం, వ్యవసాయ విలువ నిజంగా అర్థమవుతుంది" అని మంత్రి అభిప్రాయపడ్డారు. చిన్నప్పటి నుంచీ తండ్రి వద్ద నేర్చుకున్న వ్యవసాయ పనులను, అవకాశం దొరికిన ప్రతిసారి చేస్తూ.. అన్నం పెట్టే అన్నదాత కృషిలో తానూ భాగస్వామిగా ఉండడం వ్యక్తిగతంగా ఎంతో సంతృప్తినిస్తుందని డాక్టర్ నిమ్మల రామానాయుడు పేర్కొన్నారు.

## ఐదేళ్లు దాటిన పిల్లలకు ఆధార్ కార్డ్ అప్డేట్ తప్పనిసరి

విజయవాడ, డిసెంబరు 25 ప్రభాతవార్త ప్రతినిధి: ఆంధ్రప్రదేశ్‌లో ప్రభుత్వ పథకాలు, ధ్రువపత్రాలు, స్కాలర్‌షిప్‌లు వంటి వాటికి ఆధార్ కార్డు చాలా ముఖ్యం. చిన్నతనంలో ఆధార్ కార్డు తీసుకున్నా, ఐదేళ్లు దాటిన పిల్లలు, అలాగే 15 ఏళ్లలోపు ఒకసారి తప్పనిసరిగా అప్‌డేట్ చేయించుకోవాలి. ఈ విషయంలో నిర్లక్ష్యం చేస్తే ప్రభుత్వ సేవలు పొందడంలో ఇబ్బందులు ఎదురవుతాయి. ముఖ్యంగా, ఐదేళ్లు దాటిన చిన్నారులకు తప్పనిసరిగా బయోమెట్రిక్ అప్‌డేట్ చేయించుకోవాలి. అలాగే 15 సంవత్సరాలలోపు పిల్లలు, ఎప్పటి నుంచో అప్‌డేట్ చేయని ఆధార్‌లను ఈకేవైసీ ద్వారా అప్డేట్ చేసుకోవాలని యుఐడిఎఐ సూచించింది. పుట్టిన శిశువుల నుంచి ఐదేళ్లలోపు చిన్నారులకు ఇచ్చే బాల ఆధార్‌లో వేలిముద్రలు, ఐరిస్ వంటివి ఉండవు. కేవలం పేరు, ఫొటో, పుట్టిన తేదీ మాత్రమే ఉంటాయి. తల్లిదండ్రుల వివరాలతో ఈ బాల ఆధార్ జారీ చేస్తారు. అయితే, పిల్లలకు ఐదేళ్లు నిండిన తర్వాత, వారి వేలిముద్రలు, ఐరిస్‌తో బయోమెట్రిక్ అప్‌డేట్ తప్పనిసరిగా చేయించుకోవాలి. ఇది ఆధార్‌ను ఎప్పటికప్పుడు సరిగ్గా ఉంచుకోవడానికి




సహాయపడుతుంది. పుట్టిన శిశువుల నుంచి ఐదేళ్లలోపు చిన్నారులకు ఇచ్చే బాల ఆధార్‌లో వేలిముద్రలు, ఐరిస్ వంటివి ఉండవు. కేవలం పేరు, ఫొటో, పుట్టిన తేదీ మాత్రమే ఉంటాయి. తల్లిదండ్రుల వివరాలతో ఈ బాల ఆధార్ జారీ చేస్తారు. పిల్లలకు ఐదేళ్లు నిండిన తర్వాత, వారి వేలిముద్రలు, ఐరిస్‌తో బయోమెట్రిక్ అప్‌డేట్ తప్పనిసరిగా చేయించుకోవాలి. ఇది ఆధార్‌ను ఎప్పటికప్పుడు సరిగ్గా ఉంచుకోవడానికి సహాయపడుతుంది. ఐదేళ్ల లోపు పిల్లలకు ఆధార్ నమోదు చేయించినట్లయితే, వారు ఐదేళ్లు దాటిన తర్వాత తప్పనిసరిగా బయోమెట్రిక్ వివరాలను అప్‌డేట్ చేసుకోవాలి. దీనిని మాండేటరీ బయోమెట్రిక్ అప్‌డేట్ (ఎంబీయూ) అని పిలుస్తారు. ఇది పిల్లలకు సంబంధించిన మొదటి బయోమెట్రిక్ అప్‌డేట్. ఈ ప్రక్రియలో, పిల్లల పూర్తి డేటాను మళ్లీ సమర్పించాల్సి ఉంటుంది. అయితే, ఈ అప్‌డేట్ వల్ల పిల్లల ఆధార్ నంబర్‌లో ఎలాంటి మార్పు ఉండదు. ఒకవేళ పిల్లల ఆధార్‌ను అప్‌డేట్ చేయించకపోతే, వారి ఆధార్ నంబర్ పనిచేయడం ఆగిపోతుంది (డీయాక్టివేట్ అవుతుంది). ఐదేళ్లు దాటిన పిల్లల ఆధార్ అప్‌డేట్‌ను, వారి ఏడేళ్లు నిండేలోపు, అంటే రెండేళ్ల వ్యవధిలోపు తప్పనిసరిగా పూర్తి చేయాలి. యూనిక్ ఐడెంటిఫికేషన్ అథారిటీ ఆఫ్ ఇండియా తప్పనిసరి బయోమెట్రిక్ అప్‌డేట్ చేయించుకోని చిన్నారుల సమాచారాన్ని సేకరించింది. ఈ సమాచారాన్ని గ్రామ, వార్డు సచివాలయాల వారీగా పంపించారు. తల్లిదండ్రులు తమ పిల్లల ఆధార్ బయోమెట్రిక్ వివరాలను అప్‌డేట్ చేయించుకోవడానికి సచివాలయ ఉద్యోగులను నేరుగా కలవాలి. ఈ అప్‌డేట్ ప్రక్రియను సులభతరం చేయడానికి ప్రత్యేక ఆధార్ శిబిరాలను కూడా ఏర్పాటు చేస్తున్నారు. ఈ శిబిరాల ద్వారా కూడా పిల్లల బయోమెట్రిక్ వివరాలను అప్‌డేట్ చేసుకోవచ్చు.



లూథరన్ చర్చిలో ప్రార్థనల్లో శాసనసభ్యుడు సుధీర్‌రెడ్డి

## శ్రీకాళహస్తిలో క్రిస్‌మస్ వేడుకలు

శ్రీకాళహస్తి, డిసెంబరు 25 ప్రభాతవార్త: ఏసు ప్రభు ప్రేమా నురాగాలు, అందరికి పంచారని, ఆయన ఆచరించిన మార్గాన్ని ఆచరిస్తూ అందరి అభివృద్ధికి పాటుపడదామని శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి అన్నారు. శ్రీకాళహస్తి పట్టణంలోని లూథరన్ చర్చిలో ప్రార్థనల్లో పాల్గొన్నారు. అంతేకాక ఫాదర్ ఆశీర్వచనాలను అందుకున్నారు. పలువురు చిన్నారులు ఆయనతో సెల్ఫీలు దిగటానికి ఉత్సాహం చూపారు. ఏసుక్రీస్తు జన్మదినం సందర్భంగా క్రిస్‌మస్ పండుగను పురస్కరించుకుని గురువారం పట్టణంలోని పలుచర్చిల్లో ప్రార్థనలు నిర్వహించారు. లూథరన్‌చర్చి, కేథలిక్ చర్చిల్లో క్రైస్తవ సోదరులు విశేషసంఖ్యలో హాజరయ్యారు. పలువురు చిన్నారులు ఏసుక్రీస్తు జన్మదినం, పలుఅంశాలతో నాటకాలను ప్రదర్శించారు.



## ప్రధాని మోడీతోనే బిసిలకు న్యాయం

### - బిజెపి ఎంపి ఆర్ కృష్ణయ్య

విజయవాడ, డిసెంబరు 25 ప్రభాతవార్త: చట్టసభలలో బిసిల రిజర్వేషన్ల సాధనకు ప్రతి ఒక్క బిసి తమ ఆత్మ గౌరవ పోరాటంగా బిసి బిల్లు సాధనకు కృషి చేయాలని దేశవ్యాప్తంగా ఉధృతంగా ఉద్యమించాలని బిజెపి ఎంపి ఆర్ కృష్ణయ్య పిలుపునిచ్చారు. ఆంధ్రప్రదేశ్ బిసి సంఘం ఆధ్వర్యంలో విజయవాడలో బిసి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ఎన్ మారేష్ సభ అధ్యక్షతన నిర్వహించిన బిసి కుల సంఘాల సమావేశంలో ముఖ్య అతిథిగా ఆర్ కృష్ణయ్య పాల్గొని ప్రసంగించారు. బిసిల పక్షపాతి అయిన దేశ ప్రధాని నరేంద్ర మోడీతోనే బిసిలకు న్యాయం జరుగుతుందని నమ్ముతున్నామని, ఉక్కు సంకల్పంతో బిసిలందరూ బిసి బిల్లు కోసం పోరాడాలన్నారు. త్వరలో మారేష్ అధ్యక్షతన విశాఖపట్నం, తిరుపతి విజయవాడల్లో బిసి కుల సంఘాల సమావేశం ఏర్పాటు చేస్తామని, తదుపరి అన్ని బిసి కుల సంఘాలను కలుపుకొని జాయింట్ యాక్షన్ కమిటీ ప్రకటిస్తామన్నారు. సిఎం చంద్రబాబు నాయుడుపై బిసి కుల సంఘాలకు సంపూర్ణ విశ్వాసం ఉందని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో బిసిలకు 34 శాతం రిజర్వేషన్లు ఇస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో కులగణన ప్రారంభించి బిసిల జనాభా ఆధారంగా బడ్జెట్ కేటాయించాలని, పూర్తిస్థాయిలో బిసి కార్పొరేషన్లు ప్రకటించడంతో పాటు జనాభా ప్రకారం బడ్జెట్ కేటాయించాలన్నారు. మారేష్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో ఉన్న బిసి ప్రజాప్రతినిధులందరూ బిసిల రిజర్వేషన్ల సాధనకు ముఖ్యమంత్రితో చర్చలు జరపాలన్నారు. నియోజకవర్గాల పునర్విభజనలో బిసిలకు న్యాయం జరగాలంటే కులగనున్న ప్రక్రియ సక్రమంగా జరగాలి కాబట్టి ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న 139 పైగా కుల సంఘాలు కులగరన కోసం ఎదురుచూస్తున్నాయని. కుల గణన తేదీని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేశారు.. కార్యక్రమంలో జక్క శ్రీనివాస్ యాదవ్, యార్లగడ్డ సందీప్, ఎల్ల బాబు, తోకల రవి, ఆకునూరు సుబ్బారావు, నాగేంద్ర, వీరన్న, 50పైగా బిసి కుల సంఘాలు, కుల సంఘాల ముఖ్య నాయకులు, కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## నెల్లూరు జిల్లాలోనే రాపూరును ఉంచాలి

రాపూరు (నెల్లూరు), డిసెంబరు 25 ప్రభాతవార్త: రాపూరు మండలాన్ని ఇప్పుడు వున్న విధంగానే నెల్లూరు జిల్లాలోనే కొనసాగించాలంటూ రాపూరు జాయింట్ యాక్షన్ కమిటీ గత వారం రోజులుగా చేస్తున్న దీక్షలు గురువారం నాడు తీవ్రతరం దాల్చాయి. రాపూరు మండలాన్ని నెల్లూరు జిల్లాలోనే కొనసాగించాలంటూ చేస్తున్న దీక్షలకు ఇప్పటికే తెలుగుదేశం పార్టీ నాయకులు మాజీ పెంచలకోన దేవస్థానం ఛైర్మన్ చెన్ను తిరిపాల్ రెడ్డి, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు చెన్ను అశోక్ రెడ్డిలు మద్దతు ప్రకటించారు. గురువారం రాపూరును నెలూరు జిల్లాలోనే కొనసాగించాలంటూ చేస్తున్న దీక్షలకు రాపూరులోని వర్తక, వ్యాపారులు, పలువురు ప్రవేటు వైద్యులు, ఆర్‌యంపీ వైద్యులు, భవన నిర్మాణ కార్మిక సంఘాలు, ఏలక్ట్రిషియన్ వర్కర్స్ అసోషియేషన్, మోటర్ యూనియన్ అషోసియేషన్ ప్రతినిధులు, ఉపాధ్యాయ సంఘాలైన యూటిఎఫ్, ఎపిటిఎఫ్ సంఘాలు, హామాలి వర్కర్స్, ఆటో డ్రైవర్‌ల యూనియన్ సభ్యులు, రిటైర్డ్ ఏంప్లాయిస్ యూనియన్‌లు వారి పూర్తి మద్దతు తెలుపుతూ తిరుపతి జిల్లా వద్దు నెల్లూరు జిల్లా ముద్దు అంటూ నినాదాలు చేశారు.




## కలువాయిని మండలాన్ని నెల్లూరు జిల్లాలోనే కొనసాగించాలి

కలువాయి (నెల్లూరు), డిసెంబరు 25 ప్రభాతవార్త: ఆత్మకూరు డివిజన్ పరిధిలో ఉన్న కలువాయి మండలాన్ని తిరుపతి జిల్లా గూడూరు డివిజన్ పరిధిలోకి మార్చేందుకు ప్రభుత్వం నుండి విడుదలైన గెజెట్‌ను తెలుసుకొని వ్యతిరేకిస్తూ కలువాయి మండలాన్ని నెల్లూరు జిల్లాలోనే,ఆత్మకూరు డివిజన్ పరిధిలోనే కొనసాగేలా ప్రభుత్వం నుండి సానుకూల మైన స్పందన రావాలని అన్ని వర్గాల ప్రజలు కలువాయి మండలంలో గత 25 రోజుల నుండి చేస్తున్న నిరసనలు, నిరాహారదీక్షలు రోజురోజుకి ఉధృతమౌతున్నాయి. స్థానిక బస్టాండ్ సెంటర్ నందు ఏర్పాటు చేసిన రిలే నిరాహారదీక్ష, గురువారానికి 17 వ రోజుకు చేరింది. అదే విధంగ గ్రామంలోని యువకులు పెద్దఎత్తున ర్యాలీలు నిర్వహించి సేవ్ కలువాయి అంటు నినాదాలతో తిరుపతి మాకొద్దు నెల్లూరు జిల్లానే ముద్దు అంటు గ్రామంలో హోరెత్తించారు. ప్రభుత్వం సానుకూలంగా స్పందించి మాప్రాంత వాసులకు న్యాయం చేయాలని నిరసన కారులు ఆవేదన వ్యక్త చేస్తున్నారు.



## అప్పిరెడ్డి హరినాథరెడ్డికి ఆటా లిటరరీ ఎక్స్‌లెన్స్ అవార్డు

అనంతపురం, డిసెంబరు 25 ప్రభాతవార్తబ్యూరో: సాహితీ సాంస్కృతిక రంగాలలో రెండు దశాబ్దాలుగా డా. అప్పిరెడ్డి హరినాథరెడ్డి చేస్తున్న విశేష కృషిని గుర్తించి అమెరికన్ తెలుగు అసోసియేషన్ (ఆటా) వారు ఆటా ఎక్స్‌లెన్స్ అవార్డును ప్రకటించారు. హైదరాబాదులో జరుగుతున్న ఆటా వేడుకలు సందర్భంగా డిసెంబరు 27న రవీంద్ర భారతిలో జరగనున్న ముగింపు ఉత్సవసభలో అవార్డును హరినాథరెడ్డి అందుకోనున్నారు. డా అప్పిరెడ్డి హరినాథరెడ్డి రాయలసీమ ప్రాంతంలో వెలుగులోకి రాని అనేక సాహితీ సాంస్కృతిక అంశాలను, పత్రికలను వెలుగులోకి తెచ్చారు. సాధన పత్రికపై వీరు వెలువరించన పుస్తకానికి కేంద్ర సాహిత్య అకాడమీ యువపురస్కారం కూడా 2014లో అందుకున్నారు. సాహిత్య పరిశోధనతో పాటు నిరంతరం రాయల సామాజిక సమకాలిన విషయాలపై వందలాది వ్యాసాలు రాసారు. కేవలం సాహిత్య పరిశోధనలకే పరిమితం కాకుండా వేమన అధ్యయన అభివృద్ధి కేంద్రం, రాయలసీమ సాంస్కృతిక వేదిక, వేమన ఫౌండేషన్ తదితర సంస్థలు స్థాపించి విస్తృతంగా సాహితీ కార్యక్రమాలు, రాయలసీమ సాంస్కృతికోద్యమ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. గత దశాబ్దాకాలంగా రాయలసీమ మహాకవిసమ్మేళనాలు, సీమ సాహితీ పోటీలు, తెలుగు భాషా సాహిత్య కార్యక్రమాలు, ఉపన్యాసాలు, సదస్సులు, ప్రదర్శనలు నిర్వహిస్తూ కొత్తతరం సాహిత్యరంగంలోకి రావడానికి కృషి చేసారు. వేమన భావాజాలం విద్యార్థులలోకి తీసుకెళ్ళడానికి ప్రతి ఏడాది వంద విద్యాసంస్థలలో పద్యపోటీలు నిర్వహిస్తున్నారు. ఆటా ఆహ్వానంపై చికాగో, నాటా ఆహ్వానంపై డల్లాస్ వెళ్లి సాహితీసభలలో పాల్గొన్నారు. అక్కడ అనేక సంస్థల నుండి ఇదివరకే పురస్కారాలు కూడా అందుకున్నారు.

# నెల్లూరులో నడిరోడ్డుపై ఒకరి ఆత్మహత్యాయత్నం



నెల్లూరు క్రైమ్, డిసెంబరు 25 ప్రభాతవార్త: నెల్లూరు నగరంలోని కనకమహల్ సెంటర్ వద్ద గల ఓ షాపింగ్ మాల్ ఎదుట పట్టపగలు అందరూ చూస్తుండగా ఓ వ్యక్తి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఘటన గురువారం ఉదయం చోటుచేసుకుంది. గుంటూరు జిల్లా, మంగళగిరి మండలం వడ్డేశ్వరం గ్రామానికి చెందిన అమీర్‌వలి వృత్తిరీత్యా బేల్దారి మేస్త్రి. ఆయన బేల్దారి పనుల నిమిత్తం నెల్లూరుకు వచ్చారు. ఇక్కడ పని దొరకకపోవడంతో మానసిక ఆందోళనలో ఉదయం 10.30 గంటల సమయంలో నగరంలోని సిఎంఆర్ షాపింగ్ మాల్ ముందు మెయిన్ రోడ్ ఒక చిన్న కత్తితో తన మెడ, కడుపు భాగాల్లో తానే కోసుకుని ఆత్మహత్యకు ప్రయత్నించాడు. ఈ ఘటనపై 112 కాల్ అందగానే సంతపేట పోలీస్ స్టేషన్ సిఐ వైవి సోమయ్య తన సిబ్బందితో కలిసి వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని, అమీర్ వలిని చికిత్స నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం అతని ఆరోగ్య పరిస్థితి ప్రమాదకరంగా లేదని వైద్యులు తెలిపారు. సంఘటన విషయం బాధితుని కుటుంబ సభ్యులకు పోలీసులు సమాచారం అందించారు. నడిరోడ్డుపై పట్టపగలు జనసమ్మర్థం ఉన్న ప్రాంతంలో వ్యక్తి కత్తితో తనకు తానే ఆత్మహత్యకు పాల్పడుతూ ఉండడాన్ని పాదచారులు, బైక్‌లపై వెళ్లేవారు గమనిస్తున్నప్పటికీ ఎవరు అతన్ని అడ్డుకునే ప్రయత్నం చేయకపోవడం విచారకరం.



# రాజంపేటలో గంజాయి ముఠా అరెస్ట్

రాజంపేట, డిసెంబరు 25 ప్రభాతవార్త: ఓ డాబా కేంద్రంగా గంజాయి విక్రయించే ముఠాను మల్లూరు పోలీసులు గుట్టురట్టు చేశారు. ఇతర రాష్ట్రాల నుంచి గంజాయి తెచ్చి స్థానికంగానూ, లారీల డ్రైవర్ల ద్వారాను సరఫరా చేసేవారు. మన్నూరు సిఐ జే.ప్రసాద్ బాబు వివరాల మేరకు సమాచారం ఇలాఉంది. అన్నమయ్య జిల్లా వ్యాప్తంగా గంజాయి పై జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి ఉక్కుపాదం మోపాలని ఆదేశించారు. అందులో భాగంగా మన్నూరు పోలీసులు అప్రమత్తమయ్యారు. గంజాయి తాగే వారిపై, విక్రయించే వారిపై నిఘా పెట్టారు.
రాజంపేట, పుల్లంపేట మండలాల్లో గంజాయి సరఫరా అవుతుందని తెలిసింది. బోయినపల్లిలో ఓచోట గుంపులు గుంపులుగా యువకులు ఉన్నారని సీఐకి సమాచారం అందింది. సిబ్బందితో కలిసి దాడి చేశారు. అక్కడ గంజాయి విక్రయించే వారు దొరికారు. 10 కేజీల గంజాయి దొరికింది. తిరుపతి జిల్లా వడమాల పేట కు సమీపంలో డాబాలో గంజాయి కేంద్రంగా సరఫరా అవుతుందని బయటపడింది. బీహార్ కు చెందిన రంజిత్ కుమార్ మహదేవ చౌదరి డాబాలో పనిచేస్తూ గంజాయి ఇతర రాష్ట్రాల నుంచి తెప్పించి సరఫరా చేసేవారు. స్థానికంగానూ, డాబాకు వచ్చే డ్రైవర్లకు విక్రయించేవారు.
పోలీసుల దాడిలో వీరిద్దరితో పాటు వడమాల పేట మండలం లక్ష్మీ మ్మపురం కు చెందిన రావెళ్ల కృష్ణమోహన్ ,రైల్వే కోడూరు మండలం సమతా నగర్ కు చెందిన మాదగడపాల దియా, పుల్లంపేట చెందిన దాసరి అరుణ్, దలవాయిపల్లి చెందిన కట్టే ప్రవీణ్ కుమార్ రెడ్డి, రాజంపేట మండలం ఇసుకపల్లి రోడ్‌లో లక్ష్మీ మ్మపురంలో నివాసం ఉంటున్న పిడుగు అజయ్ లను అరెస్ట్ చేశారు. నిందితుల నుంచి ఆరు సెల్‌ఫోన్‌లు, మూడువేల నగదు స్వాధీనం చేసుకున్నట్లు సీఐ తెలిపారు. నిందితులను కోర్టులో హాజరు పరిచినట్లు వివరించారు.

# పట్టణంలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

**తెనాలి టౌన్ డిసెంబర్25(ప్రభాతవార్త):** క్రిస్మస్ పండుగ సందర్భంగా, పట్టణంలోని ప్రధాన ప్రార్థనా మందిరాలన్ని ప్రత్యేక ప్రార్థనలతో ఆనందోత్సాహాలతో ఘనంగా నిర్వహించారు. రంగురంగుల విద్యుత్ దీపాల అలంకరణతో,



ప్రార్థన మందిరాల వద్ద ఆధ్యాత్మిక శోభ వెల్లివిరిసింది.ప్రధానంగా యేసు జన్మ వృత్తాంతాన్ని తెలియజేసే విధంగా, వేదికలు ఏర్పాటు చేసి,వాటితో పాటు సాంప్రదాయ పద్ధతిలో పశువుల పాక,క్రిస్మస్ ట్రీ శాంటా క్లాస్,రంగురంగుల బెలూన్లతో ప్రార్థన మందిరాల వద్ద చిన్నారుల సందడితో ఘనంగా నిర్వహించారు. గురువారం ఉదయం ప్రత్యేక క్రిస్మస్ ఆరాధనలో భాగంగా ఆంధ్ర క్రైస్తవ కీర్తనలు శ్రీమతి గోళ్ళ రాజ్యలక్ష్మి దేవిడ్ చే ప్రార్థన అనంతరం ప్రత్యేక వాక్య పఠనము తదుపరి విజయవాడకు చెందిన ఇవాంజెలిస్ట్ బ్రదర్ శామ్యూల్ జైరస్ చే క్రిస్మస్ సందేశము, తదుపరి స్త్రీల సమాజం వారిచే ప్రత్యేక గీతములు నిర్వహించుకొని,ఒకరికొకరు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.ప్రధానంగా పట్టణంలోని శతవసంతాల చరిత్ర గలిగిన బోస్ రోడ్ లోని ఆంధ్ర ఇవాంజెలికల్ లూథరన్ దేవాలయం టౌన్ చర్చి మరియు చినరావూరులోని లోని క్రీస్తు దేవాలయం అలాగే అయితా నగర్లోని (ఏఈఎల్సి) క్రీస్తు ఉపాలయం నందు ప్రత్యేక విద్యుత్ కాంతులతో ప్రార్థన మందిరాలు క్రిస్మస్ శోభను సంతరించుకున్నాయి. ఈ ప్రత్యేక క్రిస్మస్ ఆరాధనలో సంఘ పెద్దలు, సంఘస్తులు, స్త్రీల సమాజం,యూత్ మరియు సండే స్కూలు పిల్లలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## హోలీ లార్డ్ పెంతి కోస్త్ చర్చి నందు ఘనంగా క్రిస్మస్ పర్వదిన వేడుకలు



**మంగళగిరి, డిసెంబర్ 25, ప్రభాతవార్త :** నిత్య రక్షణకు కారకుడైన క్రీస్తును హృదయంలోకి ఆహ్వానించాలని పాస్టర్ పలగాని తిమోతి అన్నారు. యేసు క్రీస్తు పుట్టిన రోజైన క్రిస్మస్ పర్వ దినాన్ని పురస్కరించుకొని, గురువారం మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధిలోని చర్చిలలో ప్రత్యేక ప్రార్థనలను నిర్వహించారు. ఈ సందర్భంగా పార్క్ రోడ్డు 5 వ లైన్లో గల హోలీ లార్డ్ పెంతి కోస్త్ చర్చి నందు పాస్టర్ తిమోతి మాట్లాడుతూ, క్రీస్తు జననం సర్వ మానవాళి జీవితాల్లో వెలుగులు నింపిందని అన్నారు.నిత్య రక్షణకు కారకుడైన క్రీస్తును హృదయంలోకి ఆహ్వానించటమే నిజమైన క్రిస్మస్ అని అన్నారు. దైవ భక్తి విషయంలో ఆశక్తి చూపాలన్నారు.క్రిస్మస్ సందర్భంగా ప్రత్యేక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

# క్రీస్తు ఆచరణలు అందరికీ ఆదర్శనీయం

**చెరుకుపల్లి, డిసెంబర్ 25, ప్రభాతవార్త :** క్రీస్తు ఆచరణలు అందరికీ ఆదర్శనీయమని పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సొంటి



వెంకటసుబ్బయ్య అన్నారు. రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రివర్యులు అనగాని సత్యప్రసాద్, సోదరుడు అనగాని శివప్రసాద్ లు సహకారంతో గురువారం మండలంలోని అన్ని గ్రామాల్లోని చర్చీలలో ,మండల కేంద్రమైన చెరుకుపల్లి లోని హరిజనవాడ ,కస్తూరి వారి పేట ,ఎస్టీ కాలనీ, లోదర్ పేట ప్రాంతాల్లోని చర్చీల్లో ఆయా స్థానిక టిడిపి నాయకులు కార్యకర్తలతో కలిసి మిఠాయిలు పంచి క్రిస్టియన్ సోదరులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. మతాలు వేరైనా భారతదేశం లోని ప్రతి ఒక్కరు కూడా సోదరు భావంతో చేసుకునే పండగ క్రిస్మస్ పండుగ అని పలువురు వ్యాఖ్యా నించారు. కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు ఎం ఆర్ కే మూర్తి ,మల్లాది రామకృష్ణ, కందుల వెంకటేశ్వరరావు, దివి శ్రీనివాసరావు ,రామకృష్ణ, లీలా కృష్ణ ,రాజేష్ పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానికులు పాల్గొన్నారు.

# దివ్యాంగ విద్యార్థులకు చేయూతనివ్వాలి

### ఆర్ వి ఆర్ జె సి ఇంజనీరింగ్ కళాశాల అధ్యక్షులు డాక్టర్ రాయపాటి శ్రీనివాస్

**గుంటూరు విద్య డిసెంబర్ ప్రభాతవార్త :** దివ్యాంగ విద్యార్థుల సామాజిక ఆర్థిక విద్యాభివృద్ధికి ప్రతి ఒక్కరూ తగిన చేయూత



నివ్వాలని చేసి ఇంజనీరింగ్ కళాశాల అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ డా. రాయపాటి శ్రీనివాస్ పిలుపునిచ్చారు. తన 78 వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని మాజీ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ రాజకీయ సత్యం సింగ్ ఆధ్వర్యంలో బ్రాడీపేటలోని షిర్డీ సాయి దీన జన సేవా సమితి అంధుల పాఠశాలలో విద్యార్థులకు పండ్లు ఆహార పదార్థాలను పంపిణీ చేశారు. అంధ విద్యార్థుల మధ్య డాక్టర్ రాయపాటి శ్రీనివాస్ పుట్టినరోజు బర్త్ కేకును కట్ చేసి విద్యార్థులకు పంచిపెట్టారు. ఈ సందర్భంగా సత్యం సింగ్ రాయపాటి సేవా గుణాన్ని ఆయన చేసిన మంచి కార్యక్రమాలను గురించి వివరించారు. అనంతరం రాయపాటి శ్రీనివాస్ స్వగృహంలో జరిగిన జన్మదిన వేడుకలలో వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు, ఆయన అభిమానులు పాల్గొన్నారు.

## ట్రినిటీ గురు మండలంలో ఘనంగా క్రిస్మస్ పండుగ వేడుకలు

**గుంటూరు విద్య డిసెంబరు 25 ప్రభాతవార్త :** కుగ్గర్ హాస్పిటల్ లో ఉన్న ట్రినిటీ గురు మండలంలో క్రిస్మస్ వేడుకలు అత్యంత ఘనంగా జరిగాయి. వందలాది మంది క్రైస్తవ విశ్వాసులు దేవాలయానికి వచ్చి క్రీస్తును ఆరాధించారు. రెవరెండ్ ప్రొఫెసర్ బి. రమేష్ ఈ సందర్భంగా దైవ వర్తమానాన్ని అందిస్తూ యేసుక్రీస్తు ప్రభువు పరమ నుండి వీడి భువికి



ఏతెంచిన సకల ప్రజలకు దేవుని ప్రేమను పంచి పడిపోయిన జీవితంలో తిరిగి తనలో కట్టుకున్న రనీ ఈ సందర్భంగా ఉద్బోధించారు. ఏ ఈ ఎల్ సి సెక్రెటరీ నేలటూరి జేసురత్నకుమార్ ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు అందించారు. స్థానిక సంఘ కాపరులు రెవరెండ్ జొన్నలగడ్డ దైవాశీర్వాదం ప్రజల కొరకు ప్రార్థనలు చేశారు. బత్తుల లెనిన్ , బి .గ్రేస్ సుదర్శన, భీమరాజు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొవ్వొత్తులు వెలిగించి క్రిస్మస్ కేక్ ను క్రైస్తవ విశ్వాసుల మధ్య భక్తి శ్రద్ధలతో కట్ చేసి ఆనందోత్సాల మధ్య క్రిస్మస్ వర్ధదినాన్ని జరుపుకున్నారు.

## ప్రతి ఒక్కరు సేవాభావాన్ని అలవరుచుకోవాలి గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్

**గుంటూరు వెస్ట్, డిసెంబర్ 25,(ప్రభాతవార్త):** ప్రభువైన క్రీస్తు జీవితం మానవజాతికి గొప్ప మార్గమని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే అసెంబ్లీ మైనారిటీస్ అన్నారు. గురువారం క్రిస్మస్ పర్వదినం సందర్భంగా వసంతరాయపురంలో



ఏర్పాటు చేసిన వేడుకలకు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ క్రీస్తు మానవజాతికి గొప్ప సందేశాన్ని అందించారని, తాను నిస్వార్థమైన సేవా మార్గంలో పయనించారని చెప్పారు. సమానత్వం, ప్రేమ, కరుణ వంటి సద్గుణాలు మానవజాతికి అందించారన్నారు. శత్రువులను సైతం ప్రేమతో చూడాలని క్రీస్తు ఆదరించాలని పేర్కొన్నారు. యేసుక్రీస్తు బోధనలు సర్వమానవాళికి దిక్సూచి అని కొనియాడారు. . నేటి సమాజంలో ఆ విలువలు ఎంతో అవసరమని పేర్కొన్నారు. నిరుపేదలకు అండగా ఉంటూ, సమాజ సేవలో తమ వంతు పాత్ర పోషించాలన్నారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరికి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.

## కేఫ్‌సీతో క్రిస్పీ సంవత్సరాంతపు వేడుకలు

**విజయవాడ, డిశంబర్ 25, ప్రభాతవార్త :** సంవత్సరాంతపు వేడుకల కోసం మరింత అద్భుతంగా, క్రిస్పీగా, ఫింగర్ లికింగ్ రుచికరంగా కేఎఫ్‌సీ ఒక ఎపిక్ ఫీస్ట్‌ను చికెన్ ప్రియులు తమకు ఇష్టమైన సిగ్నేచర్ హాట్, క్రిస్పీ చికెన్, జ్యుసి బోన్‌లెస్ చికెన్ స్ట్రిప్స్, ఫ్రైస్, చల్లని పెప్సీ వివిధ రకాల రుచికరమైన డిప్‌లను ఆంధ్రప్రదేశ్ తెలంగాణ, పశ్చిమ బెంగాల్, రాజస్థాన్, కర్ణాటకలో సహా భారతదేశంలోని ఎంపిక చేసిన మార్కెట్లలో, డైనిన్, టేకేవే కోసం ఈ ఆఫర్ కేవలం 4 జనవరి 2026 వరకు అభిమానులకు అందుబాటులో కేఎఫ్‌సీ యాప్‌లో ప్రీఆర్డర్ కూడా చేయవచ్చు.

## శక్తివంతమైన కన్వీనియన్స్‌షాపింగ్ నగరం విజయవాడ

విజయవాడ, డిశంబర్ 25, ప్రభాతవార్త : ఆంధ్రప్రదేశ్ వ్యాపార రాజధాని గొప్ప సాంస్కృతిక వారసత్వం, సందడిగా వాణిజ్యానికి ప్రసిద్ధి చెందిన విజయవాడ ఇప్పుడు నిశ్శబ్దంగా అత్యంత శక్తివంతమైన కన్వీనియన్స్ షాపింగ్ నగరాల్లో ఒకటిగా భారతదేశంలో అగ్రగామి క్విక్ కామర్స్ ప్లాట్‌ఫామ్ అయిన ఇన్‌స్టామార్ట్, దాని వార్షిక సంవత్సరాంతపు వినియోగదారు ట్రెండ్స్ నివేదిక యొక్క ఐదవ ఎడిషన్ హౌ ఇండియా ఇన్‌స్టామార్ట్ 2025లో బ్యాగులు అండ్ ఉపకరణాల ఆర్డర్లు గత సంవత్సరంతో పోలిస్తే ఫ్లస్ 53.8 శాతం పెరిగాయి.

# ముక్కోటి ఏకాదశి ఉత్సవాల్లో పరశురామావతారంలో శ్రీవారు

**తెనాలి మున్సిపాలిటీ డిసెంబర్25(ప్రభాతవార్త):** పట్టణంలోని వైకుంఠపురంలో వేంచేసిన శ్రీ లక్ష్మీ పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానం నందు గత ఐదు రోజులుగా జరుగుతున్న ముక్కోటి ఏకాదశి ఉత్సవాల్లో భాగంగా గురువారం 6వ రోజు శ్రీ వరశురామావతారంలో భక్తులకు దర్శనమిచ్చినట్లు ఆలయ కార్య నిర్వాహణాధి కారి వి. అనుపమ ఒక ప్రకటనలో తెలిపారు.



ముక్కోటి ఏకాదశి ఉత్సవ ల్లో భాగంగా స్వామి అమ్మ వార్ల ఉత్సవ విగ్రహాలను గురువారం ఉదయం పట్టణంలోని పురవీధుల గుండా గ్రామోత్సవం నిర్వహించారు. అనంతరం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా పట్టణానికి చెందిన లాస్య కూచిపూడి నాట్యాలయం బృందం వారిచే భరతనాట్యం నిర్వహించారు అనంతరం భక్తులు ఈ ముక్కోటి ఏకాదశి ఉత్సవాల్లో శ్రీవారు అమ్మవార్లను దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

# క్రిస్మస్ సందర్భంగా పేదలకు అన్నదానం

**తెనాలి టౌన్ డిసెంబర్25(ప్రభాతవార్త):** రూరల్ మండలం కొలకలూరు గ్రామంలో,కొమ్మమూరి కాలువ కట్టవద్ద నివసించే సంచార జాతులకు క్రిస్మస్ పండుగను పురస్కరించుకుని బూదాలపాటి ఆనంద్ కిరణ్ సహకారంతో గురువారం అన్నదానం



నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పండుగ సందర్భంగా అందరి గృహాల్లో సంతోషాలు ఉంటాయని కానీ వీరు కూడా ఆనందంగా వుండాలని ఉద్దేశ్యంతోనే అన్నదానం చేయడం జరిగిందన్నారు.ఈయన వెంట కోట మనోజ్,కోట ప్రవీణ్,వేజండ్ల వెంకటేశ్వర్లు,విక్టర్,రావూరి భరద్వాజ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ కోదండరామాలయంలో తిరుప్పావై పారాయణ

**తెనాలి మున్సిపాలిటీ డిసెంబర్25(ప్రభాతవార్త):** పట్టణంలోని మారీస్ పేటలో వేంచేసి ఉన్న శ్రీ కోదండ రామస్వామి వారి దేవస్థానంలో (అప్పలస్వామి గుడి) ధనుర్మాసం సందర్భంగా ప్రతిరోజు ప్రాతక్కాల సమయంలో శ్రీ దుర్గాపూర్ణ కుమారి భజన



మండలి సభ్యులచే తిరుప్పావై పారాయణం నిర్వహించారు. గురువారం విశేషంగా శ్రీ గోదాదేవి అమ్మవారికి భక్తులచే ఊరేగింపుగా,సాకినేని విజయలక్ష్మి శ్రీరామభక్త హనుమాన్ కోలాట బృందంచే కోలాటం ఆడుకుంటూ అమ్మవారికి సారే సమర్పించారు.అలాగే ఈ నెల 30 తారీకు ముక్కోటి ఏకాదశి సందర్భంగా ఉత్తర ద్వార దర్శనం ఏర్పాటు చేస్తున్నామని ,భక్తులందరూ వచ్చి స్వామివారిని దర్శించి తీర్థప్రసాదాలు స్వీకరించాల్సిందిగా ధర్మకర్త శ్రీలంక శివానంద్ కుమార్ తెలియజేశారు,ఈ కార్యక్రమంలో ధర్మకర్తలు కునపల్లి నారాయణస్వామి, లంక శివానంద్ కుమార్, లంక శివ ఆంజనేయ ప్రసాద్ ఆధ్వర్యంలో శ్రీ విష్ణుభట్ల ఆంజనేయ శాస్త్రీ పర్యవేక్షణలో ఆలయ ప్రధాన అర్చకులు దినమని ధనుష్సుబ్రహ్మణ్యశర్మ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రాసాదాలు అందజేశారు.

## నిందితులను నడిరోడ్డుపై నడిపించిన పోలీసులు

**గుంటూరు క్రైమ్ ప్రభాతవార్త డిసెంబర్25 :** పాతకక్షల నేపథ్యంలో ఓ వ్యక్తి ని అతి దారుణంగా హతమార్చిన కేసులో తాడేపల్లి పోలీసులు ఇరువురుని అదుపులోకి తీసుకుని అరెస్టు చేసి



నగరంలో నడిరోడ్డుపై నడిపించారు.పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం తాడేపల్లి పోలీసు స్టేషన్ పరిధిలోని బ్రహ్మానందపురనికి చెందిన ఆటో డ్రైవర్ ఇల్లాచెరువు వెంకట్రావు(32)అనే వ్యక్తిని జన్మదిన వేడుకలు సందర్భంలో చిన్న వివాదం నేపథ్యంలో మల్లినేని సాయిభవాని అలియాస్ సాయి,వేమూరి మహేష్ బాబు అలియాస్ మహి వెంకట్రావు పై సిమెంట్ రాళ్ళతో దాడి చేసి హతమార్చారు. కేసు నమోదు చేసుకున్న నార్త్ డిఎస్పీ మురళీకృష్ణ ఆధ్వర్యంలో సిఐ వీరేంద్ర బాబు పరియవేక్షణలో ఎస్సై ఖాజావాలి నేతృత్వంలో వారిరువురు నిండుతులని అదుపులోకి తీసుకుని అరెస్టు చేసి వారిని నడిరోడ్డుపై నడిపించారు. చట్టం ఎవ్వరికీ చుట్టం కాదు అని మరలా ఇటువంటి నేర ప్రవృత్తి కలిగిన వారిని పోలీసులు విడిచిపెట్టారని ఎస్పీ వకుల్ జిందాల్ హెచ్చరించారు.నిండుతులను కోర్టులో హాజరుపరుస్తున్నట్టు ఎస్పీ తెలిపారు.

## గోద్రేజ్ జెర్సీ హై ప్రోటీన్ పనీర్ ఆఫర్

**విజయవాడ, డిసెంబర్ 25, ప్రభాతవార్త :** గోద్రేజ్ జెర్సీ తమ హై ప్రోటీన్ పనీర్‌ను కేవలం 99కే 30 గ్రాముల ప్యాక్ ప్రోటీన్‌ను అందిస్తోంది, నిజమైన పాలతో తయారు చేయబడి అధిక పోషక విలువలతో మృదువైన ఆకృతిని అందించడానికి, భారతదేశం ఎదుర్కొంటున్న గణనీయమైన ప్రోటీన్ లోపం సవాలులో ప్రోటీన్ లభ్యతను ప్రతి ఒక్కరికీ చేరువ చేయటానికి విశ్వసనీయ పోషకాహారం పట్ల నిరంతర నిబద్ధతను సూచిస్తూ ప్రీమియం పాల ప్రోటీన్‌ను సొంతం చేసుకుందో పునర్నిర్వచిస్తుంది.

# గుంటూరు జిల్లా తెదేపా అధికార ప్రతినిధిగా వీరిశెట్టి నియామకం



వట్టిచెరుకూరు రూరల్, డిసెంబర్ 25, ప్రభాతవార్త: గుంటూరు జిల్లా, ప్రత్తిపాడు నియోజకవర్గం, వట్టి చెరుకూరు మండలంలోని మేజర్ పంచాయతీ గ్రామం ముట్లూరుకు చెందిన వీరిశెట్టి జగన్మోహన్రావు జిల్లా టిడిపి అధికార ప్రతినిధిగా నియమితులయ్యారు.1983 నుంచి పార్టీలో క్రియాశీలకంగా ఉన్న వీరిశెట్టి ప్రత్తిపాడు శాసన సభ్యులు, జిల్లా మాజీ కలెక్టర్, పబ్లిక్ అకౌంట్ సభ్యులు డాక్టర్ బూర్ల రామాంజనేయులుకి విధేయుడిగా ఉన్నారు. ఈ సందర్భంగా జగన్మోహనరావు మాట్లాడుతూ పార్టీ వాణిని జిల్లా అంతటా వినిపిస్తానని, జిల్లా అధ్యక్షులు పిల్లి మాణిక్యరావుకి అందుబాటులో ఉండి అప్పజెప్పిన పనిని నూరు శాతం పూర్తిచేస్తానన్నారు. పార్టీ అభివృద్ధి ప్రభుత్వ విధానాల ప్రచారంలో చురుకుగా పనిచేస్తానని తెలియజేశారు. గత ప్రభుత్వ అవినీతిపై పోరాడుతూ అనేక ఇబ్బందులు ఎదుర్కొంటూనే తెలుగుదేశం పార్టీ గళాన్ని పూర్తి స్థాయిలో వినిపించా మన్నారు. పార్టీకి విధేయంగా ఉండి, గత శాసనసభ ఎన్నికల్లో విజయానికి కృషి చేసిన వారికి, వైకాపా ప్రభుత్వ హయాంలో అరాచకాలను ధీటుగా ఎదుర్కొని పోరాడిన వారికి అధిష్టానం గుర్తించి తగిన ప్రాధాన్యత ఇచ్చిందని వివరించారు. తనమీద నమ్మకం ఉంచి జిల్లా అధికార ప్రతినిధిగా నియమించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ నియామకానికి సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు. జిల్లాలో పార్టీని బలోపేతం బలోపేతానికి కృషి చేస్తూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీని గెలిపించేందుకు తన వంతు కృషి చేస్తానని వెల్లడించారు. గతంలో ప్రత్తిపాటి పుల్లారావు జీవి ఆంజనేయులు తెనాలి శ్రావణ కుమారుల అధ్యక్ష సమయంలో జిల్లా కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహించినట్లు చెప్పారు. 1995లో పిఎసిఎస్ ప్రెసిడెంట్ గా, ముట్లూరు గ్రామానికి 2001 నుండి 2006 వరకు సర్పంచ్ గా పనిచేసినట్లు తెలిపారు. 1985 నుండి తెలుగుదేశం పార్టీలో వివిధ హోదాల్లో క్రియాశీలక పాత్ర పోషించి, అధిష్టానం ఏ పదవి అప్పగించిన ఆ పదవికి వన్నె తీసుకువచ్చి అందరి మన్నలను పొందినట్లు పేర్కొన్నారు. తనకు ఈ పదవి రావడానికి సహకరించిన ప్రత్తిపాడు నాయకులకు, ఎమ్మెల్యే, ఎంపీలకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఏపీ ఎస్ఆర్ఎంలో వేడుకగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

**మంగళగిరి, డిసెంబరు 25, ప్రభాతవార్త :** ఏపీ ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో గురువారం పూర్వ విద్యార్థుల సమ్మేళనం అంగరంగ వైభవంగా జరిగింది. సుమారు 300 మందికి పైగా





పూర్వ విద్యార్థులు సమావేశానికి హాజరు కావడంతో వర్సిటీ ప్రాంగణం కోలాహలంగా మారింది. ఉత్సాహభరిత వాతావరణంలో వైస్ ఛాన్సలర్ ఆచార్య సీహెచ్ సతీష్ కుమార్ సమ్మేళనాన్ని ప్రారంభించారు. జాతి ప్రయోజనాలను కాంక్షిస్తూ దేశ, రాష్ట్ర పురోభివృద్ధికి దోహదపడాలని వైస్ ఛాన్సలర్ డాక్టర్ సతీష్ విద్యార్థులకు సూచించారు. జ్ఞాపకాల దొంతరలను నెమరు వేసుకుని ఉజ్వల భవిష్యత్తుకు శ్రీకారం చుట్టే కార్యక్రమంగా సమ్మేళనాన్ని అభివర్ణించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు ప్రదర్శించిన పలు సాంస్కృతిక ప్రదర్శనలు ఎంతగానో అలరించాయి. కళలు, క్రీడలు, సాంస్కృతిక ప్రదర్శనల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు ఆవార్డులు. బహుమతులను అందజేశారు. నూతన అంకుర సంస్థలను స్థాపించి పారిశ్రామిక రంగలో కృషి చేస్తున్న పేయలి ఇంద్ర కిరణ్ కుమార్, కొమ్మినేని గీతికలకు ప్రథమ, ద్వితీయ బహుమతులు లభించాయి. రవితేజరెడ్డి. వి ప్రణవిలకు అంకుర సంస్థల పురస్కారాలు లభించాయి. ఉత్తమ ఫ్యాకల్టీలుగా ఎంపికైన డాక్టర్ గంగిరెడ్డి, డాక్టర్ బనిచందన్స్, డాక్టర్ మణికందన్, డాక్టర్ ప్రధాని బసులకు ఆవార్డులను ప్రకటించి జ్ఞాపికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ డాక్టర్ ఆర్ ప్రేమ్ కుమార్, డీన్ డాక్టర్ విష్ణుపథ్, స్టూడెంట్స్ అఫైర్స్ డైరెక్టర్ మేజర్ గురు ప్రీత్ సింగ్ నారంగ్, పూర్వవిద్యార్థుల సంఘం ప్రెసిడెంట్ ఇంద్రకరణ్ పాల్గొన్నారు.

## ఆర్.వి.ఆర్ జె.సి. ఇంజనీరింగ్ కళాశాలలో 26,27న కొలరిడో-2025 నేషనల్ ఫెస్ట్

**గుంటూరు విద్య డిసెంబర్ 25 ప్రభాతవార్త :** తమ కళాశాలలో ఈ నెల అనగా డిసెంబర్ 26 27 న రెండు రోజుల పాటూ కొలరిడో 2025" పేరుతో సాంకేతిక, సాంస్కృతిక, క్రీడల విభాగాలలో జాతీయ స్థాయిలో విద్యార్థులకు పోటీలు నిర్వహిస్తున్నట్లు, ఇందులో దేశంలోని వివిధ కళాశాలల నుండి 5,000 మందికి పైగా విద్యార్థులు హాజరు కానున్నట్లు, విజేతలుగా నిలిచిన విద్యార్థులకు 5 లక్షల రూపాయల వరకు నగదు బహుమతులను అందించనున్నట్లు 24122025 న బుధవారం నాడు ఆర్.వి.ఆర్జె.సి. ఇంజనీరింగ్ కళాశాల అధ్యక్షులు డా. రాయపాటి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు శ్రీ జాగర్లమూడి మురళీమోహన్, డా. జగదీష్ కె. మద్దినేని పేర్కొన్నారు. 26 వ తేదీ, తొలి రోజున జరిగే "కొలరిడో2025 ఫెస్ట్ " ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ వి.పి శ్రీ శి. రవి శంకర్, గౌరవ అతిధిగా తి.శి. స్టేట్ కౌన్సిల్ అఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ ఛైర్మన్ డా. రీ. మధు మూర్తి , విశిష్ట అతిధులుగా తెలుగు సినీ చలనచిత్ర యువ నటీ నటులు నందు, యామిని భాస్కర్ మరియు ఇతర సినీ తారలు హాజరు కానున్నట్లు కళాశాల సెక్రటరీ కరెస్పాండెంట్ శ్రీ రాయపాటి గోపాల కృష్ణ, ట్రెజరర్ డా.కొండబోలు కృష్ణ ప్రసాద్ తెలిపారు. జాతీయ స్థాయిలో నిర్వహించనున్న ఈ పోటీల్లో పాల్గొనేందుకు దేశంలోని వివిధ ప్రాంతాల నుండి హాజరు కానున్న విద్యార్థులకు అవసరమైన అన్ని రకాల వసతి సౌకర్యాలను ఏర్పాటు చేసినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా.కొల్లా శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల అకడమిక్ అండ్ ఆర్ డి డైరెక్టర్ డా. కె.రవీంద్ర, కళాశాల డైరెక్టర్ ఫైనాన్స్ అడ్మినిస్ట్రేషన్ డా.ఎన్.వి. శ్రీనివాస రావు, కల్చరల్ కమిటీ కన్వీనర్ రంగరాయ చౌదరి, మరియు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఏసుక్రీస్తు జీవితం మానవాళికి ఆదర్శనీయం: ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్

**మైలవరం, డిశంబర్ 25, ప్రభాతవార్త :** ప్రపంచ మానవాళికి యేసుక్రీస్తు జీవితం ఆదర్శమని, యేసుక్రీస్తు బోధనల సారాంశాన్ని జనులంతా గ్రహించాలని మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు పేర్కొన్నారు. మైలవరం పట్టణంలోని ఆర్.సి.ఎం చర్చి క్రిస్మస్ పండగ సంబరాలతో కొత్త వెలుగులు సంతరించుకుంది. పట్టణంలోని ప్రధాన చర్చిలన్నీ రంగురంగుల విద్యుత్ దీపాలు, నక్షత్రాల అలంకరణలతో కడు రమ్యంగా ముస్తాబయ్యాయి. యేసు జననాన్ని స్మరిస్తూ నిర్వహిస్తున్న క్రిస్మస్ పండుగ ప్రారంభోత్సవ వేడుకలలో ఎమ్మెల్యే కృష్ణప్రసాదు బుధవారం రాత్రి పాల్గొన్నారు. ముందుగా క్రైస్తవ సోదర సోదరీమణులకు, దైవజనులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. క్రైస్తవ సోదర సోదరీమణులతో కలిసి ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొని క్రిస్మస్ కేకును కట్ చేసి, అందరితో పంచుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కృష్ణప్రసాదు మాట్లాడుతూ సర్వ మానవాళి శ్రేయస్సు కోసం యేసుక్రీస్తు తనను



తాను తగ్గించుకొని పశువుల పాకలో జన్మించారని తెలిపారు. ప్రేమ, క్షమ, త్యాగం వంటి విలువలు నేటి సమాజానికి ఎంతో అవసరమని అన్నారు. తనను తాను తగ్గించుకున్న వారే హెచ్చించబడతారని యేసు క్రీస్తు వివరించిన బోధనలు ప్రతి ఒక్కరికీ స్ఫూర్తినిస్తాయని పేర్కొన్నారు. లోక రక్షకుని జన్మదినాన్ని యావత్తు ప్రపంచం భక్తిశ్రద్ధలతో, ఆనందంగా జరుపుకుంటుందని తెలిపారు. స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## తాళ్ళూరి రామారావు ప్రేమ రాజులను సన్మానించిన టిడిపి నేతలు

తిరువూరు, డిశంబర్ 25, ప్రభాతవార్త : ఎన్టీఆర్ జిల్లా తిరువూరు టౌన్ పట్టణ మండల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో



తాళ్ళూరి రామారావును మరియు బొద్దుకోళ్ళ ప్రేమ రాజును సన్మానించిన తెదేపా నేతలు విజయవాడ పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ కమిటీలో ఉపాధ్యక్షుడు మరియు ఆర్గనైజింగ్ సెక్రటరీగా తాళ్ళూరి రామారావు, ప్రేమ రాజులను అధిష్టానం పదవిలో నియమించింది. ఈ సందర్భంగా శాలువాలు పుష్పగుచ్ఛాలతో తెదేపా నేతలు ఘనంగా సన్మానించారు. తెలుగుదేశం పార్టీలో సీనియర్ నాయకులకు సముచిత స్థానం కల్పించిందని ఈ సందర్భంగా పలువురు నేతలు కొనియాడారు. పలువురు నేతలు వారికి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కౌన్సిలర్లు మహిళలు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత సైబర్ నేరాలు జూద క్రీడలపై గ్రామ సభలో అవగాహన సదస్సు

**ఎ కొండూరు, డిశంబర్ 25, ప్రభాతవార్త :** ఎన్టిఆర్ జిల్లా పోలీస్ కమీషనర్ ఎస్వీ రాజశేఖర్ బాబు ఆదేశాల మేరకు ఎ కొండూరు పోలీస్‌స్టేషన్ పరిధిలోని కోడూరు గ్రామంలో జిల్లా రూరల్ జోన్ డిసిపి లక్ష్మీ నారాయణ, మైలవరం సబ్ డివిజన్ ఎసిపి ప్రసాదరావు, తిరువూరు సిఐ గిరి బాబుల ఆధ్వర్యంలో రోడ్డు భద్రతలో పాటించే నియమాలపై ప్రస్తుతం జరుగుతున్న సైబర్ నేరాలు ఫోక్సో కేసులు నిషేధిత మత్తు పదార్థాలు లాంటి అంశాలపై గ్రామ ప్రజలకు అవగాహన సదస్సు నిర్వహించినట్లు ఎస్సై గంధం మహాలక్ష్ముడు బుధవారం రాత్రి మీడియాకు తెలిపారు. వాహన చోదకులు హెల్మెట్ తప్పక ధరించాలని మైనర్ పిల్లలు డ్రైవింగ్ చేయరాదని మద్యం సేవించి వాహనాలు నడపవద్దని తగు జాగ్రత్తలను సూచించారు. సైబర్ నేరాలు, ఆన్‌లైన్ పెట్టుబడులు



నేరాల పట్ల అవగాహన కల్పించారు. మద్యం సేవించి కుటుంబ కలహాలు పడవద్దని కోడిపందాలు పేకాట క్రికెట్ బెట్టింగ్‌లు లాంటి అసాంఘీక కార్యకలాపాల్లో పాల్గొనవద్దని పోలీస్ ఉన్నతాధికారులు హెచ్చరించారు. ఈ గ్రామ సభలో సీనియర్ సిటీజన్లు గ్రామ పెద్దలు పార్టీల కతీతంగా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఏసుక్రీస్తు బోధనలు అనుసరణీయం పాస్టర్ క్రీస్తుభూషణం వెల్లడి

ఎ కొండూరు, డిశంబర్ 25, ప్రభాతవార్త : ఎ కొండూరు మండలం చీమలపాడు సిఎస్ఐ చర్చిలో క్రైస్తవ సోదరులు సంఘ పెద్దల ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలను గురువారం ఆత్యంత భక్తిశ్రద్దలతో ఆనందోత్సాహాలతో ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా సిఎస్ఐ చర్చిలో పాస్టర్ క్రీస్తుభూషణం ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ క్రిస్మస్ సందర్భంగా గురువారం తెల్లవారు జామున క్రైస్తవ సోదరుల కుటుంబాలు గ్రామంలో కొవ్వొత్తులు ప్రదర్శన, క్రీస్తు పాటలు పాడుతూ భక్తి పారవశ్యాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా పాస్టర్ క్రీస్తు భూషణం ఏసుక్రీస్తు పుట్టుక వారి ప్రేమ శాంతి కరుణానురాగాలను ప్రతి ఒకరూ ఆదరించి ఏసుక్రీస్తు బోధనలు ఆచరిస్తు పాటించాలని ఇరుగుపొరుగు వారిని ఆదరించడం వారికి అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తూ పేదల జీవితాల్లో వెలుగు నింపాలని పాస్టర్ క్రీస్తు భూషణం కోరారు. ఈ కార్యక్రమంలో మేకల రామారావు (జాన్) సంఘ పెద్దలు జంగా నరేంద్ర, సోమా ఆనందరావు, జల్లి ఏలియా సంఘ పెద్దలు పాల్గొని ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.

## ఐజిపిఎల్ టూర్..
# మిల్కా సింగ్‌కు టైటిల్



**న్యూఢిల్లీ:** భారత గోల్ఫ్ లెజెండ్ జీవ్ మిల్కా సింగ్ ఇండియన్ గోల్ఫ్ ప్రీమియర్ లీగ్ ప్రారంభ సీజన్‌ను కలల ముగింపుగా టైటిల్‌ను అందించాడు. గురువారం జరిగిన ఈ టోర్నీలో జీవ్ యువ, అనుభవజ్ఞులైన స్టార్‌లను ఓడించి సీజన్ యొక్క చివరి ఈవెంట్ అయిన ఐజీపీఎల్ ఇన్విటేషనల్ శ్రీలంకను గెలుచుకున్నాడు. 2012 నుండి ఒక్క ప్రో ఈవెంట్ కూడా గెలవని జీవ్, ప్రారంభ సీజన్ చివరి ఈవెంట్‌లో తన యువ ప్రత్యర్థులకు రాయల్ కొలంబో గోల్ఫ్ కోర్స్ గ్రీన్స్ గురించి సరైన పాఠం నేర్పించాడు. రెండవ రోజు జీవ్ అద్భుతమైన ఆటకు 5-10 అడుగుల లోపలికి తన అప్రోచ్‌లను కొట్టే అవకాశం లభించింది. ఒక దశలో, అతను వరుసగా ఐదు బర్డీలు, ఆరవ, 14వ మధ్య తొమ్మిది హోల్స్ వ్యవధిలో ఏడు బర్డీలు చేశాడు. ఆర్యన్ రూప ఆనంద్ కంటే రెండు షాట్లు వెనుకబడిన జీవ్, ముగింపు 6అండర్ 65తో మొత్తం 15అండర్‌కు తిప్పికొట్టాడు. అతను ఆర్యన్‌ను ఒక షాట్‌తో ఓడించాడు. ప్లేఆఫ్‌కు అర్హత సాధించడానికి పార్-4 18వ స్థానంలో ఈగిల్ అవసరమైన ఆర్యన్ (68), కేవలం ఒక బర్డీని మాత్రమే చేయగలిగాడు మరియు 14అండర్‌లో రెండవ స్థానంలో నిలిచాడు. జీవ్ చివరిసారిగా 2012 స్కాటిష్ ఓపెన్‌లో ప్రో విజయం సాధించాడు.

# నేడు శ్రీలంకతో మహిళల టి20
## ఐదు మ్యాచ్‌ల సిరీస్ కైవసం దిశగా టీమిండియా



**న్యూఢిల్లీ:** మహిళల టీ20లో భాగంగా శ్రీలంకపై సిరీస్ విజయం సాధించాలని టీమిండియా పట్టుదలతో ఉంది. ఈ నెల 26న తిరువనంతపురం వేదికగా మూడో టీ20 మ్యాచ్ జరగనున్న దృష్ట్యా ఇప్పటికే టీమిండియా ప్లేయర్లు అక్కడకు చేరుకున్నారు. విశాఖపట్నంలో జరిగిన మొదటి, రెండవ టీ20 లలో భారత్ బ్యాటింగ్, బౌలింగ్ రెండింటిలోనూ అద్భుతంగా ఉంది. వరుసగా ఎనిమిది వికెట్ల మరియు ఏడు వికెట్ల తేడాతో సమగ్ర విజయాలను నమోదు చేయడంతో శ్రీలంకపై ఆధిపత్యాన్ని సంపాదించింది. రెండు మ్యాచ్‌లలో వేర్వేరు ఆటగాళ్లు రాణించడంతో భారత్ అద్భుతమైన బ్యాటింగ్ లైనప్‌ను కలిగి ఉంది. కొత్తగా నియమితులైన ఢిల్లీ క్యాపిటల్స్ కెప్టెన్ జెమీమా రోడ్రిగ్స్ తొలి టీ20లో రాణించగా, ఓపెనర్ షఫాలీ వర్మ రెండో టీ20లో ఆ పనిని పూర్తి చేసింది. బౌలింగ్ విభాగం కూడా అంతే పదునుగా ఉంది. స్పిన్నర్లు శ్రీలంకను రెండు మ్యాచ్‌ల్లో 6 వికెట్లకు 121 మరియు 9 వికెట్లకు 128 పరుగులకే పరిమితం చేయడం ద్వారా షాట్‌లు ఇచ్చారు. యువ ఆటగాళ్లు ఎన్ శ్రీ చరణి, వైష్ణవి శర్మ, క్రాంతి గౌడ్ నియంత్రణతో బౌలింగ్ చేస్తూ, పనిభారాన్ని సమర్థవంతంగా పంచుకున్నారు. అనుభవజ్ఞురాలైన ఆల్ రౌండర్ దీప్తి శర్మ స్వల్ప జ్వరంతో రెండో టీ20కి దూరమవగా, స్నేహ్ రాణా నాలుగు ఓవర్లలో 11 పరుగులకు 1 వికెట్ మాత్రమే ఇచ్చి పొదుపుగా బౌలింగ్ చేయడంతో భారత బౌలింగ్ లోతు బయటపడింది. తొలి మ్యాచ్‌లో భారత్ ఐదు క్యాచ్‌లు కోల్పోయినా, రెండో మ్యాచ్‌లో మూడు రనౌట్‌లతో గణనీయమైన మెరుగుదలను చూపించింది. మరోవైపు వరుసగా భారీ పరాజయాలతో సతమతమవుతున్న శ్రీలంక వేదిక మార్పుతో తమ అదృష్టంలో మార్పు వస్తుందని ఆశిస్తోంది. బ్యాటింగ్ వైఫల్యాలు శ్రీలంకను ప్రత్యేకంగా నిరాశపరుస్తాయి. రెండు మ్యాచ్‌ల్లోనూ ముందుగా బ్యాటింగ్ చేయమని అడిగినా, శ్రీలంక స్కోరును నమోదు చేయడంలో విఫలమైంది. ప్రారంభంలో కొంత ఆశాజనకంగా కనిపించినా ఇన్నింగ్స్ చివరి భాగంలో వికెట్లు పడిపోవడంతో వేగం కోల్పోయింది.

# టీమిండియాకు చేదు జ్ఞాపకాలు



**రోహిత్, కోహ్లీ గుడ్ బై**

**పాక్ చేతిలో ఘోర ఓటమి**

**ఐపిఎల్ విజయోత్సవంలో విషాదం**

**న్యూఢిల్లీ:** ఈ ఏడాది భారత క్రికెట్‌కు బాగా కలిసొచ్చింది. ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ 2025 విజయంతో మొదలైన భారత క్రికెట్ విజయాల జోరు సౌతాఫ్రికాతో టీ20 సిరీస్ వరకు కొనసాగింది. భారత మహిళా క్రికెటర్లు కూడా ఎన్నో ఏళ్ల నిరీక్షణకు తెరదించుతూ తొలి వన్డే ప్రపంచకప్‌ను ముద్దాడారు. ఈ మరుపురాని విజయాల మధ్య నో బాల్స్ వంటి చేదు జ్ఞాపకాలు కూడా ఉన్నాయి. వీటిలో టీమిండియా స్టార్ క్రికెటర్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ అనూహ్యంగా టెస్ట్ క్రికెట్‌కు వీడ్కోలు పలకడంతో అభిమానులు షాక్‌కు గురయ్యారు. సరిగ్గా ఇంగ్లండ్ పర్యటనకు ముందే వారం రోజుల వ్యవధిలోనే ఈ ఇద్దరు దిగ్గజాలు సుదీర్ఘ ఫార్మాట్‌కు గుడ్‌బై చెప్పారు. రోహిత్ శర్మ రిటైర్మెంట్ తీసుకున్నా తనకు ఎంతో ఇష్టమైన టెస్ట్ ఫార్మాట్‌లో కోహ్లీ కొనసాగుతాడని అంతా అనుకున్నారు. కానీ ఏమైందో ఏమో తెలియదు కానీ రోహిత్ శర్మను అనుసరిస్తూనే కోహ్లీ రెడ్ బాల్ క్రికెట్‌కు అల్విదా ప్రకటించాడు. ఇక వైట్‌బాల్ ఫార్మాట్‌లో దుమ్మురేపుతున్న టీమిండియా టెస్ట్ క్రికెట్‌లో మాత్రం తడబడుతుంది, గతేడాది న్యూజిలాండ్ చేతిలో సొంతగడ్డపై 3 టెస్టుల సిరీస్‌లో క్లీన్ స్వీప్ అయిన భారత్, ఈ ఏడాది ఆ పేలవ ప్రదర్శనను పునరావృతం చేసింది. సొంతగడ్డపై సౌతాఫ్రికా చేతిలో రెండు టెస్టుల సిరీస్‌లో వైట్‌వాష్ అయ్యింది. కోల్‌కతా వేదికగా జరిగిన తొలి టెస్ట్‌లో 30 పరుగులతో ఓడిన భారత్ గౌహతి వేదికగా జరిగిన రెండో టెస్ట్‌లో 408 పరుగుల భారీ తేడాతో ఘోర పరాజయాన్ని మూటగట్టుకుంది. ఈ పరాజయం భారత డబ్ల్యూటీసీ ఫైనల్ అవకాశాలపై ప్రభావం చూపనుంది. అలాగే అండర్ 19 ఆసియా కప్ ఫైనల్లో భారత్‌కు ఘోర పరాజయం ఎదురైంది. ఈ నెల 21 పాకిస్థాన్‌తో జరిగిన ఫైనల్లో భారత్ 191 పరుగుల భారీ తేడాతో ఓటమిపాలైంది. ఈ టోర్నీ ఆసాంతం అద్భుత ప్రదర్శన కనబర్చిన ఆయుష్ మాత్రే సారథ్యంలోని భారత అండర్ 19 జట్టు ఓటమెరుగని జట్టుగా ఫైనల్ చేరింది.

కానీ తుదిపోరులో చేతులెత్తేసింది. కాగా 18 ఏళ్ల సుదీర్ఘ నిరీక్షణకు తెర దిం చుతూ ఐపీఎల్ 2025 సీజన్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు విజేతగా నిలిచింది.దాంతో ఈ విజయాన్ని అభిమానులు ఘనంగా సెలెబ్రేట్ చేసుకున్నారు. కానీఆర్‌సీబీ ఫ్రాంచైజీ నిర్వహించిన విజయోత్స వేడుక విషాదంగా ముగిసింది. బెంగళూరు చిన్నస్వామి స్టేడియం బయట జరిగిన తొక్కిసలాటలో 11 మంది అభిమానులు మృతి చెందారు. భారత క్రికెట్ చరిత్రలోనే ఈ ఘటన విషాదంగా ముగిసింది.



**ఆట**

## ఫుట్‌బాల్ ఛాంపియన్స్ లీగ్‌లో ..
# ఓటమితో ముగిసిన గోవా

**న్యూఢిల్లీ:** ఇస్టిక్లో చేతిలో ఓటమితో నీది గోవా ఫుట్‌బాల్ క్లబ్ ఛాంపియన్స్ లీగ్ ప్రచారాన్ని ముగించింది. తజికిస్తాన్‌కు చెందిన ఎఫ్‌సి ఇస్టిక్‌లోల్‌తో జరిగిన మ్యాచ్‌లో వరుసగా ఆరో ఓటమితో ఛాంపియన్స్ లీగ్ 2లో 16వ రౌండ్‌కు ఇప్పటికే పోటీలో లేనప్పటికీ, గోవా ఎఫ్‌సి తమ ప్రచారాన్ని ముగించింది. ఫుట్‌బాల్‌లో ఎఫ్‌సి గోవా 2025-26 ఎఎఫ్‌సి ఛాంపియన్స్ లీగ్ టూలో తన ప్రచారాన్ని గ్రూప్ డి మ్యాచ్‌లో 2-1 తేడాతో ఇస్టిక్‌లోల్‌తో జరిగిన టోర్నమెంట్‌లో ఘోర పరాజయం చెందింది. ఆట తొలి అర్ధభాగంలో డెజాన్ డ్రాజిక్ గోల్ చేయడంతో నీది గోవా తమ చివరి లీగ్ ఆటకు మంచి ఆరంభాన్ని ఇచ్చింది, కానీ 53వ నిమిషంలో పాల్ కొమోలాఫ్ ఈక్వలైజర్‌తో 2వ అర్ధభాగంలో ఇస్టిక్‌లోల్ గోల్ చేశాడు, ఆ తర్వాత అమిర్‌బెక్ జురాబోవ్ పెనాల్టీ ద్వారా మరో గోల్ చేశాడు. సోడిక్‌జోన్ కుర్బోనోవ్‌కు రెడ్ కార్డ్ ఇచ్చినప్పటికీ రెండవ భాగంలో నాటకీయ మలుపు తిరిగి, ఒక గోల్ ఆధిక్యంతో మ్యాచ్‌ను గెలుచుకోగలిగారు. ఫలితంగా లీగ్‌లో తొలిసారిగా ఆడిన ఎఫ్‌సి గోవా ఆరు మ్యాచ్‌లలో సున్నా పాయింట్లతో గ్రూప్‌లో అట్టడుగున నిలిచింది. ఇంకా పాయింట్ నమోదు చేయని హోమ్ జట్టు ఎనిమిదో నిమిషంలో ఆధిక్యంలోకి వెళ్లింది. డెజాన్ డ్రాజిక్ బాక్స్ లోపల స్థలం కనుగొని, కుడి ఎగువ మూలలో కర్లింగ్ ప్రయత్నంతో అద్భుతంగా ముగించాడు. తజికిస్తాన్ జట్టు తరువాత ఆధిక్యంలోకి వెళ్లి మ్యాచ్‌ను అనుకూలంగా ముగించింది.

## బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్‌లో..
# భారత్ ప్లేయర్ల అద్భుత విజయాలు

**న్యూఢిల్లీ:** సీనియర్ నేషనల్ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్‌లో అనుభవజ్ఞులైన శ్రుతి ముందాడ, పరుల్ చౌదరి మరియు రైజింగ్ స్టార్ తన్వి పాత్రి ఉన్నత ర్యాంక్‌లో ఉన్న ప్రత్యర్థులను ఓడించి మహిళల సింగిల్స్ ప్రీక్వార్టర్ ఫైనల్స్‌కు చేరుకు న్నారు. శ్రుతి 21-14, 21-9 తేడాతో ఏడో సీడ్ జియా రావత్‌ను ఓడించగా, పారుల్ 18-21, 21-18, 21-12 తేడాతో 9వ సీడ్‌ను ఓడించి తదుపరి రౌండ్‌కు చేరుకుంది. తన్వి పాత్రి కూడా ఎనిమిదో సీడ్ ఇషారాణి బారువా ప్రచా రాన్ని 22-20, 21-19 తేడాతో ముగించింది. టాప్ సీడ్ ఉన్నతి హుడా, రెం డవ సీడ్ అనుపమ ఉపాధ్యాయ, మూడవ సీడ్ అన్మోల్ ఖర్బ్ మరియు ప్రపంచ జూనియర్ రజత పతక విజేత తన్వి శర్మ కూడా తదుపరి రౌండ్‌కు చేరుకున్నారు. మహిళల టాప్ సీడ్ ఉన్నతి హుడా, ప్రపంచ జూనియర్ ఛాంపియన్‌షిప్‌లలో రజత పతక విజేతలు తన్వి శర్మ, అనుభవజ్ఞురాలు ఆకర్షి కశ్యప్, జూనియర్ రౌనక్ చౌహాన్ అద్భుతమైన విజయాలు నమోదు చేశారు. తొలి రౌండ్‌లో బై పొందిన ఉన్నతి, వైల్డ్‌కార్డ్ ఎంట్రెంట్ ఆకాంక్ష



మట్టేను 21-8, 21-18 తేడాతో ఓడించగా, తన్వి తన ప్రచారాన్ని ఆసియా అండర్ 15 బాలికల సింగిల్స్ స్వర్ణ పతక విజేత షైనా మణిముత్తుపై 21-10, 21-14 తేడాతో ఓడించింది. ఆసియా అండర్ 17 ఛాంపియన్‌షిప్ రజత పతక విజేత లక్ష్య రాజేష్‌ను 21-7, 21-9 తేడాతో ఓడించిన సీనియర్ కాశ్యప్ కూడా తదుపరి రౌండ్‌కు చేరుకున్నాడు. ఇక అష్మిత చలిహా 21-7, 21-11 తేడాతో కావ్య మార్వానియాపై విజయం సాధించింది. అలాగే 16వ సీడ్ పూర్వా బార్వే రౌండ్ ఆఫ్ 64లో ఎం మేఘనా రెడ్డి చేతిలో 21-19, 17-21, 18-21 తేడాతో ఓడిపోయింది.

# రూ.80వేల కోట్ల డీల్స్ పూర్తిచేసిన 'అదానీ'



**వాణిజ్యం**

**న్యూఢిల్లీ, డిసెంబరు 25:** అమెరికా షార్ట్‌సెల్లింగ్ కంపెనీ నివేదికలతో భారీస్థాయిలో ఒడిదొడుకులు చవిచూసినప్పటికీ అదాని గ్రూప్ మొత్తం రూ.80వేల కోట్ల విలువైన కొనుగోళ్లు చేసింది. మొత్తం 33 సంస్థల్లో వాటాలు తీసుకోవడం లేదా మొత్తం స్వాధీనంచేసుకోవడం వంటివి నిర్వహించడం కంపెనీ విశ్వసనీయతకు నిదర్శనమని అదాని చెపుతోంది. కంపెనీ కీలక రంగాలపై దృష్టిసారించింది. పోర్టులపరంగా రూ28,145 కోట్లవిలువైన కొనుగోళ్లు జరిపింది. అలాగే సిమెంట్ రంగంలో రూ.24,710 కోట్లు, విద్యుత్‌రంగంలో రూ.12,251 కోట్లు కొనుగోళ్లు లేదా విలీనాలు, సేకరణలు వంటివిచేసింది. కొత్త వాణిజ్య సంస్థల్లోనూ రూ.3927 కోట్ల విలువైన కొనుగోళ్లుజరిపింది. ఇక విద్యుత్‌పరంగా ట్రాన్స్‌మిషన్, డిస్ట్రిబ్యూషన్ పరంగా రూ.2544 కోట్లు మేర డీల్స్ పూర్తిచేసినట్లు వెల్లడించింది. జేపీ గ్రూప్ దివాలా ప్రక్రియలో కొనుగోలుచేసిన సంస్థగా ఈ రూ.13,500 కోట్లను వీటిలోచూపలేదు. ఈ లావాదేవీ ఇంకా పూర్తి కావాల్సి ఉన్నందున ఈ రూ.80వేల కోట్లలో కలపలేదు. ఈకొనుగోళ్లతో అదానిగ్రూప్ ఇన్వెస్టర్లలో మరింత నమ్మకాన్ని పెంచుకోగలిగింది. అమెరికా కేంద్రంగా ఉన్న షార్ట్‌సెల్లర్ హిండెన్‌బర్గ్ రీసెర్చి చేసిన ఆరోపణలతో కంపెనీలో అవకతవకలు భారీగా కొనసాగాయని, స్టాక్ విలువల్లో అవకతవకలకు పాల్పడిందని, 2023లో ఆరోపణలు చేసింది. దీనితో ఆదాని షేర్లు ఒక్కసారిగా కుదుపునకు లోనయ్యాయి. ఆ తర్వాతనుంచి కూడా అదాని వ్యూహాత్మకంగా వ్యవహరించి తన గ్రూప్‌సంస్థలపై ఇన్వెస్టర్లలో నమ్మకాన్ని పెంచే కార్యాచరణను పెంచింది. ఇందులో భాగంగానే మెర్జర్స్, అక్విజిషన్స్‌పై దృష్టిపెట్టింది.

# మార్కెట్లకు క్రిస్మస్ హాలిడే
## కొత్త యేడాది సెలవులు ప్రకటించిన ఎక్ఛ్సేంజిలు




**ముంబయి, డిసెంబరు 25:** క్రిస్మస్‌సందర్భంగా దేశీయ బిఎస్‌ఇ, ఎన్‌ఎస్‌ఇలకే కాకుండా పలు అంతర్జాతీయ మార్కెట్లు కూడా గురువారం మూతపడ్డాయి. అలాగే అనేక సంస్థాగత ఇన్వెస్టర్ల సంస్థలు కూడా తమ వార్షిక ముగింపుకోసం లెక్కలు సరిచూసుకుంటున్నాయి. ఎఫ్‌ఐఐలుకూడా సంవత్సరాంతపు సెలవులను పంచుకుంటున్నాయి. దేశీయంగా బాంబే స్టాక్ ఎక్ఛ్సేంజి, నేషనల్ స్టాక్‌ఎక్ఛ్సేంజిలు క్రిస్మస్ సందర్భంగా మూతపడ్డాయి. అయితే జపాన్ నిక్కీ, చైనా షాంఘై కాంపోజిట్‌లు మాత్రం గురువారం ట్రేడింగ్ నిర్వహించాయి.నిక్కీ సూచీ 0.19శాతం పెరిగింది. షాంఘై కాంపోజిట్ 0.095శాతం పెరిగిందని తేలింది. దక్షిణ కొరియా కోస్పి, ఆస్ట్రేలియా ఎఎస్‌ఎక్స్200, హాంకాంగ్ హ్యాంగ్‌సెంగ్‌లు ట్రేడింగ్ నిర్వహించలేదు. క్రిస్మస్ సెలవులు ప్రకటించాయి. ఇక డౌజోన్స్, నాస్‌డాక్, వాల్ స్ట్రీట్ ఇతర మార్కెట్లు, న్యూయార్క్ ఎస్టాక్ ఎక్ఛ్సేంజిలు క్రిస్మస్ సందర్భంగా ముందురోజే మూతప డ్డాయి. ఇక వచ్చేయేడాది తొలి సెలవు రిపబ్లిక్‌డేకు ఉంటుంది. అంటే జనవరి 26వ తేదీ సెలవుతో ప్రారంభం అవుతుంది. జనవరి ఒకటో తేదీ మాత్రం మార్కెట్లు యధావిధిగా పనిచేస్తాయి. మార్చి3వ తేదీ హోలి, అదేనెల 26వ తేదీ శ్రీరామనవమి, మార్చి 31వ తేదీ శ్రీమహావీర్ జయంతి, ఏప్రిల్3న గుడ్‌ఫ్రైడే, అదేనెల 14న డా.బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి, మే ఒకటో తేదీ మేడే, మహారాష్ట్రడే, మే 28వ తేదీ బక్రీద్, జూన్ 26వ తేదీ మొహర్రం, సెప్టెంబరు 4వ తేదీ గణేశ్ చతుర్థి, అక్టోబరు 2న గాంధీ జయంతి, నవంబరు 10వ తేదీ దీవాలి బలిప్రతిపాద, నవంబరు 24 ప్రకాష్ గురుపూ రబ్, డిసెంబరు 25న క్రిస్మస్‌ల సందర్భంగా వచ్చే ఏడాది సెలవులుంటాయి.




## నవీముంబయి ఎయిర్‌పోర్టునుంచి
# ఎయిరిండియా సర్వీసులు

**నవీముంబయి, డిసెంబరు 25:** నవీ ముంబైలో కొత్తగా నిర్మించిన అంతర్జాతీయ విమానాశ్రయం క్రిస్మస్ పర్వదినం రోజున ప్రారంభమైంది. ఈ విమానాశ్రయం నుంచి కార్యకలాపాలు ప్రారంభించిన తొలి సంస్థల్లో ఒకటిగా నిలిచిన ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ బెంగళూరు, ఢిల్లీ నగరాలకు నేరుగా విమాన సర్వీసులను మొదలుపెట్టింది. నవీ ముంబై విమానాశ్రయం నుంచి ఎగిరిన తొలి ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ విమానం బెంగళూరుకు చేరుకుంది. ఢిల్లీకి వెళ్లే విమానం మధ్యాహ్నం 2:05 గంటలకు నవీ ముంబై నుంచి బయలుదేరి, సాయంత్రం 4:20 గంటలకు దేశ రాజధానికి చేరుకుంటుందని సంస్థ ఒక తెలిపింది. ఈ సందర్భంగా ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ మేనేజింగ్ డైరెక్టర్ ఆలోక్ సింగ్ మాట్లాడుతూ నవీ ముంబై నుంచి విమానసేవలు ప్రారంభించడం ఒకమైలురాయి. ముంబై మెట్రోపాలిటన్ రీజియన్‌కు కనెక్టివిటీని పెంచడంలో మేం భాగస్వాములం కావడం సంతోషంగా ఉంది. భవిష్యత్తులో తమ కార్యకలాపా లను మరింత విస్తరిస్తామని ఆయనతెలిపారు.తొలి నెలలో ఈ విమానాశ్రయం ఉదయం 8 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు (12 గంటలు) మాత్రమే పనిచేస్తుంది. ఈ సమయంలో రోజుకు 23 విమానాలు రాకపోకలు సాగిస్తాయి.ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని, 2026 ఫిబ్రవరి నుంచి విమానాశ్రయాన్ని 24 గంటల పాటు పూర్తిస్థాయిలో అందుబాటులోకి తీసుకురానున్నారు. అదానీ ఎయిర్‌పోర్ట్స్ హోల్డింగ్స్ లిమిటెడ్‌కు చెందిన ముంబై ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ లిమిటెడ్ (74 శాతం వాటా), మహారాష్ట్ర ప్రభుత్వ సిడ్కో (26 శాతం వాటా) పబ్లిక్‌ప్రైవేట్ భాగస్వామ్యంతో ఈ విమానాశ్రయాన్ని నిర్మించారు.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No. 64861/96 , Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14